FI FLASH INDIA NEWS

www.flashindianews.com

# ఫ్లాష్ ఇండియా

FLASH INDIA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

RNI NO. APTEL/2010/33229

TELANGANA RISING 2047

సంపుటి : 16 | సంచిక :261 | ఆదివారం 30.11.2025 | ఎడిటర్ :కొమరాజు శ్రీనివాసులు | పేజీలు :08 | వెల : రూ 2/-

## రాజీవ్ గాంధీపై చేయి వేస్తే
# నీ తాట తీస్తాం..

**1200 మంది అమరవీరుల త్యాగాల కంటే కేసీఆర్ దీక్ష ఎక్కువనా.?**




- అమరవీరుల త్యాగాల కంటే కేసీఆర్ దీక్ష గొప్పదా.?
- కేటీఆర్ కు అసహనం ఎందుకు.?
- బీఆర్ఎస్‌లో '420' నాయకులు మాత్రమే మిగిలారు
- రాజీవ్ గాంధీ పేరు తీస్తే తాట తీస్తాం : అద్దంకి దయాకర్ 05

కేసీఆర్ దీక్ష వల్లే తెలంగాణ వచ్చిందని బీఆర్ఎస్ చెప్పుకుంటుందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మండిపడ్డారు. ఇవాళ సీఎల్పీ మీడియా సెంటర్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. 'కేసీఆర్ దీక్ష ఎలా చేశాడో, ఎలాంటి ఫ్లూయిడ్స్ తీసుకున్నాడో అందరికీ తెలుసు. 1200 మంది అమరవీరుల త్యాగాల కంటే కేసీఆర్ దీక్ష పెద్దదా?' అని ప్రశ్నించారు. శ్రీకాంతాచారి, యాదయ్య, ఇషాన్ రెడ్డి, కిష్టయ్య వంటి ఉద్యమ వీరుల త్యాగాలను బీఆర్ఎస్ ఎందుకు గుర్తు చేసుకోదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ కోసం చేసిన సేవలను గుర్తుచేస్తూ, 'మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడితే కేటీఆర్ ఎగిరి పడుతున్నాడు'

# ఈడీ అదుపులో ర్యాపిడో డ్రైవర్!

## ర్యాపిడో డ్రైవర్ ఖాతాలో రూ.331 కోట్లు!!

**ఈడీ రెయిడ్స్‌లో నమ్మలేని నిజాలు ఆస్తులు ఆయన రెండు గదుల గుడిసె, బైక్**



- ఉదయ్‌పూర్ వెడ్డింగ్‌పై ఈడీ ఫోకస్
- వెలుగులోకి కళ్లు బైర్లు కమ్మే విషయాలు
- గతేడాది ఆగస్టు నుంచి ఏప్రిల్ 16 వరకు డిపాజిట్
- ఢిల్లీలో గుర్తించిన ఈడీ అధికారులు
- ఉదయపూర్లో జరిగిన పెళ్లికి రూ. కోటి బదిలీ
- మ్యూల్ అకౌంట్గా వాడినట్టు ప్రాథమిక నిర్ధారణ

02



# ఎనర్జీ స్టోరేజ్ ప్లాన్ గతంలో లేదు..

## విద్యుత్ రంగంలో పెట్టుబడులు పెట్టండి

**భవిష్యత్తులో గ్లోబల్ హబ్ హైదరాబాద్**
**టార్గెట్ 3 ట్రిలియన్ల ఎకానమీ**

- పారిశ్రామిక వేత్తలకు భట్టి పిలుపు
- 2047 వరకు లక్ష మెగావాట్లకుపైగా
- విద్యుత్ అవసరం కరెంట్ వాడకంలో 50 శాతం
- గ్రీన్ఎనర్జీ ఉండాలన్నదే మా లక్ష్యం
- ప్రజాభవన్లో డిప్యూటీ సీఎం పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- అందుకే కొత్త విద్యుత్ ప్లాంట్లు
- త్రీ ట్రిలియన్ ఎకానమీకి చేరాలంటే..
- లక్షా 39 వేల మెగావాట్ల విద్యుత్ అవసరం
- ఇది రేవంత్ రెడ్డి కేబినేట్ సమిష్టి నిర్ణయం
- 2047 నాటికి కనీసం లక్షా మెగావాట్ల విద్యుత్ అవసరం
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే పెరిగిన 10 శాతం వినియోగం
- విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు సిద్ధం చేశాం

## డిమాండ్కు తగ్గట్టు.. పవర్ కావాలి

**హైదరాబాద్ ,ఫ్లాష్ ఇండియా :**

రాష్ట్ర విభజన తర్వాత విద్యుత్ డిమాండ్ పెరిగిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇవాళ ఆయన విద్యుత్ రంగంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర విద్యుత్ అవసరాలు తీర్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. సీఎంతో పాటు కేబినెట్ లోని సహచరులంతా కలిసి ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. తెలంగాణను 2047 వరకు 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని చూస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఒకేసారి 10 శాతం విద్యుత్ డిమాండ్ పెరిగిందని తెలిపారు. 2047 వరకు లక్ష మెగావాట్లకు పైగా విద్యుత్ అవసరం అవుతుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం మన విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 27,769 మెగావాట్లుగా ఉందన్నారు. హైదరాబాద్ భవిష్యత్తులో గ్లోబల్ హబ్ గా మారబోతున్న దృష్ట్యా విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించామన్నారు.

**భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవు..**

విద్యుత్ ఉంటేనే అన్ని రంగాల అభివృద్ధి సాధ్యమని భట్టి విక్రమార్క అన్నారు. విద్యుత్ వినియోగంలో 2030 వరకు 50 శాతం గ్రీన్ ఎనర్జీనే ఉండాలని పారిస్ ఒప్పందం చెబుతోందని అన్నారు. 2070 వరకు పూర్తిగా గ్రీన్ మిగితా 03 పేజీలో...



## మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం..

- నాగర్ కర్నూల్ జిల్లా మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం..
- గతేడాది ర్యాగింగ్ బాధితుడే నేడు ర్యాగింగ్ నిందితుడు..
- జూనియర్ విద్యార్థులను ర్యాగింగ్ చేసిన నలుగురు సీనియర్ విద్యార్థులు.. 06
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన.

## సైబర్ రాబరీ..!!

- అమ్మాయి వలకు చిక్కిన డెంటల్ డాకర్ట్.. రూ.14 కోట్లు స్వాహా..
- కష్టాల్లో ఉన్నానని ఆదుకోమని మౌనిక రిక్వెస్ట్ 02
- మాయమాటలు చెప్పి డాక్టర్‌ని బుట్టలో వేసుకుంది మౌనిక..
- మొత్తం 91సార్లు డాక్టర్ నుంచి మౌనిక డబ్బులు తీసుకుంది

## ముగిసిన మొదటి విడత నామినేషన్ల గడువు

- తెలంగాణలో మొదటి విడత పంచాయతీ ఎన్నికల
- నామినేషన్ల గడువు ముగిసింది రెండు రోజుల్లో సర్పంచ్
- స్థానాలకు 8198 నామినేషన్లు 11502 వార్డు మెంబర్ నామినేషన్లు దాఖలు 02

# స్టేషన్ ఘన్ పూర్ మీద స్పెషల్ ఫోకస్

## బైపోల్ వార్ కోసం బీఆర్ఎస్ కొత్త అస్త్రాలు..?

- స్టేషన్ ఘన్‌పూర్ మీద బీఆర్ఎస్ స్పెషల్ ఫోకస్ ఎమ్మెల్యే కడియం
- శ్రీహరికి దీటైన నేత కోసం వెదుకులాట
- తాటికొండ రాజయ్య స్థాయి చాలకుంటే ఎలాగన్న డౌట్స్
- ఇప్పటికే రూ.1500 కోట్లతో కడియం అభివృద్ధి పనులు 03




బైపోల్ వార్ కోసం బీఆర్ఎస్ కొత్త అస్త్రాలను సిద్ధం చేసుకుంటోందా? జూబ్లీహిల్స్ అనుభవం ఆ పార్టీకి సరికొత్త పాఠం నేర్పిందా? అందుకే స్టేషన్ ఘన్ పూర్ లో గేమ్ మారిపోయి ప్లాన్ ఎ, ప్లాన్ బీ కూడా తెర మీదికి వచ్చాయా? బలమైన ఇద్దరు నేతల్ని చేర్చుకుని...

# జంపింగ్ పాలిటిక్స్ వర్కౌట్ కాదు

## సర్పంచ్ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ పోటీపై టీపీసీసీ చీఫ్

- మీరంతా పార్టీకి భవిష్యత్...మీలాంటి యువత ఉంటేనే ఒక నాణ్యమైన నాయకత్వం వస్తుంది
- జంప్ పాలిటిక్స్ చేస్తే కొంత కాలం బాగుంటుంది
- లాంగ్ పాలిటిక్స్ లో అది సక్సెస్ ను ఇవ్వదన్నారు
- రాహుల్ గాంధీ ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్‌లు అంటే చాలా ఇష్టపడుతారు
- కష్టపడితే మంచి భవిష్యత్ ఉంటుందని యూత్ కాంగ్రెస్ ను మరింత బలోపేతం చేయాలి 03



# డిజిటల్ చీటింగ్..!!

**డిజిటల్ అరెస్ట్ పేరుతో కొత్త మోసాలు.. పోలీసుల కీలక సూచనలు..**

- డిజిటల్ అరెస్ట్ పేరుతో కొత్త మోసాలు
- నకిలీ అధికారుల బెదిరింపులకు జాగ్రత్త
- సున్నితమైన వివరాలు ఇవ్వొద్దని పోలీస్ హెచ్చరిక
- సైబర్ మోసాలపై వెంటనే 1930కు రిపోర్ట్ చేయండి 02






## జాతీయ హోదా
# సాధ్యం కాదు

- మేడారం జాతరకు జాతీయ హోదా ఇవ్వలేం
- దేశంలో ఎక్కడా జాతీయ హోదా కల్పించలే
- వరంగల్ అభివృద్ధిపై కేంద్రం ప్రత్యేక శ్రద్ధ హెరిటేజ్ సిటీ, స్మార్ట్ సిటీగా నిధులు ఇచ్చాం
- భద్రాచలాన్ని 50 కోట్లు, రామప్పను 150 కోట్లతో డెవలప్ చేస్తున్నం 05
- ప్రసాద్ స్కీం కింద రామప్ప, భద్రాచలం,
- అలంపూర్ టెంపుల్స్ వరంగల్లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

## తెలంగాణ సాధించిన
# మహాత్ముడు కేసీఆర్

**సంబురంగా దీక్షా దివస్**
**తెలంగాణ భవన్లో వేడుకలు**

- జయశంకర్ సారు ఘనంగా నివాళి
- 2009 నుంచి 2013 వరకు జరిగిన ఉద్యమం
- కేసీఆర్ చేపట్టిన దీక్షను గుర్తు చేసుకున్న నేతలు 03
- కేసీఆర్ ఉద్యమంపై డాక్యుమెంటరీ ప్రదర్శన
- తెలంగాణ గమ్యాన్ని మార్చిన రోజు ఇదే నన్న కేటీఆర్
- నాలుగు కోట్ల మందిని ఏకం చేసిండు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**బరాబర్ ఆ రాజీవ్ విగ్రహాన్ని తీసేస్తాం.. కేటీఆర్ సెన్సేషనల్ కామెంట్స్**



కొందరు మూర్ఖులు కేసీఆర్ కనిపించడం లేదని అంటున్నారని.. గోడకు వేలాడదీస్తే తుపాకీ కూడా మౌనంగానే ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు. దీక్షా దివస్ కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ... కేసీఆర్ ఎప్పుడు బయటకు రావాలో అప్పుడే వస్తారని తెలిపారు. ఎదురుదాడి ఎలా చెయ్యాలో కేసీఆర్‌కు తెలిసినంతగా ఇంకెవరికీ తెలియదన్నారు. నాయకుడిని నాయకుడే అంటారని.. అర్భకుడిని అర్భకుడే అంటారంటూ వ్యాఖ్యలు చేశారు. ఇలా మాట్లాడితే తనకు అహంకారం అంటారని.. కానీ తాను ఇలానే మాట్లాడుతానని.. ఏం చేసుకుంటారో చూసుకోండి అని అన్నారు.

## నాడు ఒకేరోజు..
# నేడు పదిరోజులట..?

**బీఆర్ఎస్ "దీక్షా దివాస్"కి మంత్రి సీతక్క కౌంటర్..**

**దీక్షా దివస్ పేరుతో నాటకాలు ఆడుతున్నారు కేసీఆర్ దీక్ష గుట్టు నిమ్మర సానికే ఎరుక**

- నాడు ఒకేరోజు.. నేడు పదిరోజులట?
- బీఆర్ఎస్ డ్రామాలను ప్రజలు నమ్మరు
- 'దీక్షా దివస్'పై మంత్రి సీతక్క కౌంటర్
- దీక్షా దివస్ పేరుతో బీఆర్ఎస్ చేస్తున్న డ్రామాలను తెలంగాణ ప్రజలు విశ్వసించరు..
- దోచుకున్న డబ్బులతో బీఆర్ఎస్ నాయకులు ఎన్ని కార్యక్రమాలైనా చేస్తారు.. 02



బీఆర్ఎస్ దీక్షా దివాస్ కి మంత్రి సీతక్క కౌంటర్ ఇచ్చారు.బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఒక్కరోజే దీక్షా దివస్ చేసే వాళ్లన్నారు.. అధికారంలో ఉన్నప్పుడు చేసింది ఏమీ లేదు.. అందుకే ఒక్క రోజుకి అప్పుడు దీక్షా దివస్ ను పరిమితం చేశారని వ్యాంగ్యంగా స్పందించారు. మంత్రి సీతక్క తాజాగా నాంపల్లిలో మీడియాతో మాట్లాడారు. అధికారం పోయిన తర్వాత పది రోజులపాటు దీక్షా దివస్ పేరుతో నాటకాలు ఆడాల్సిన అవసరం ఏంటి? అని ప్రశ్నించారు. ప్రజలను మోస గించేందుకు, అధికార పార్టీ నిర్మించేందుకు పది రోజులపాటు దీక్షా దివస్ నిర్వహిస్తారట..

# 2047 నాటికి 'నెట్ జీరో తెలంగాణ'..

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** దేశవ్యాప్తంగా వాతావరణ మార్పులు ఆందోళన కలిగిస్తున్న ఈ తరుణంలో, తెలంగాణ మాత్రం ముందడుగు వేస్తోంది. 2047 నాటికి పూర్తిస్థాయి నెట్ జీరో రాష్ట్రంగా మారాలని లక్ష్యంగా పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన సమగ్ర రోడ్ మ్యాప్ ఇప్పుడు దేశం దృష్టిని ఆకర్షిస్తోంది. క్లీన్ ఎనర్జీ, క్లీన్ ట్రాన్స్ పోర్ట్ , ఇండస్ట్రియల్ డీకార్బనైజేషన్ , స్మార్ట్ అగ్రికల్చర్, అడవి పెంపుదల, వృథా నుంచి సంపద సృష్టించడం సహా ప్రతి రంగంలోనూ తెలంగాణ తన వ్యూహాత్మకంగా ముందడుగు వేస్తోంది. ఇందులో భాగంగా తెలంగాణ ప్రభుత్వం నెట్ జీరో తెలంగాణ విధానాన్ని అమలు చేసి పురోగమించేందుకు కసరత్తు ప్రారంభించింది.

**పునర్వినియోగ విద్యుత్ లో దేశానికి ఆదర్శంగా...**

రాష్ట్రంలో ఇప్పటికే 11,399 మెగావాట్ల పునరుద్పాదక శక్తి సామర్థ్యం ఉంది. 2030 నాటికి మరో 20,000 మెగావాట్లు చేరే అవకాశం ఉందని ప్రభుత్వ నివేదిక చెబుతోంది. అలాగే కొత్తగా ప్రకటించిన గ్రీన్ ఎనర్జీ పాలసీ 2.0 ద్వారా పునరుద్పాదక శక్తి–గ్రిడ్ –స్టోరేజ్ వ్యవస్థలను ఒకే చట్టబద్ధ రేఖలోకి తీసుకురానుంది. రంగారెడ్డి, నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల్ జిల్లాలు సోలార్ పవర్ కు, నల్గొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలు ఫ్లోటింగ్ సోలార్ కు కేంద్రాలుగా మారనున్నాయి. శంకర్ పల్లి, రామగుండం ప్రాంతాల్లో భారీ స్థాయి బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ లు ఏర్పాటవుతున్నాయి. దీంతో ప్రభుత్వం పునరుద్పాదక శక్తి సామర్ధ్యాన్ని మరింతగా పెంచుకోవడంతో పాటు విద్యుత్ స్టోరేజీని కూడా చేపట్టేందుకు అవకాశం కలుగనుంది.

**100శాతం ఎలక్ట్రిక్ ట్రాన్స్ పోర్ట్ లక్ష్యం..**

2030 నాటికి దేశంలోనే అతిపెద్ద ఈ-బస్ ఫ్లీట్ హైదరాబాద్ దే అవుతుందని ప్రభుత్వం చెబుతోంది. సుమారు 2వేలకు పైగా ఎలక్ట్రిక్ ఆర్టీసీ బస్సులను ప్రవేశపెట్టి నగరంలో కాలుష్యం లేకుడా చేయాలని ప్రణాళిక చేశారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగానూ ఎలక్ట్రిక్ బస్సులను తీసుకువచ్చి కాలుష్య నియంత్రణకు ప్రయత్నిస్తున్నారు. ఇక 2047 నాటికి రాష్ట్రంలోని అన్ని రోడ్డు రవాణా వాహనాలు విద్యుత్ లేదా హైడ్రోజన్ పై నడుస్తాయని సర్కారు చెబుతోంది. రాష్ట్రవ్యాప్తంగా 6,000 పబ్లిక్ ఛార్జింగ్ స్టేషన్లు 2030 నాటికి అందుబాటులోకి రానున్నాయని ఫలితంగా ఈవీలకు ఛార్జింగ్ ఇబ్బంది లేకుండా ఈ రంగాన్ని మరింత ప్రోత్సహించేందుకు సర్కారు సిద్ధమైంది. తెలంగాణ మొబిలిటీ వ్యాలీ (టీఎంవీ) రాష్ట్రాన్ని ఈవీ తయారీ, హైడ్రోజన్ టెక్నాలజీలకు జాతీయ కేంద్రంగా నిలబెట్టే అవకాశం ఉంది. మరోవైపు ప్రైవేటు వాహనాలను సైతం ఈవీ దిశగా మార్చేందుకు ప్రయత్నాలు జరగాలి. ఇప్పటికే రాష్ట్రంలో ఎలక్ట్రివ్ వెహికిల్ పాలసీ ద్వారా ఎలాంటి పన్నులు లేకుండా చేయడం వల్ల భారీగా ఈవీలు పెరుగుతున్నాయి. ప్రజలను ఈ దిశగా ప్రోత్సహించి ఈవీలను మరింతగా పెంచి కాలుష్యాన్ని అరికట్టాలి.

**సుస్థిర పరిశ్రమల దిశగా భారీ మార్పులు**

"పోర్తోస్ మోడల్"ను ఆదర్శంగా తీసుకుంటూ, పరిశ్రమలకు ఉమ్మడి కార్బన్ క్యాప్చర్-స్టోరేజ్ మౌలిక వసతులు అందించేందుకు రాష్ట్రం ప్రణాళికలు రూపొందిస్తోంది. రామగుండం-సింగరేణి- భద్రాద్రి విద్యుత్ కేంద్రాల్లో కర్బన ఉద్గారాలను తగ్గించడానికి పైలట్ సీసీయూఎస్ ప్రాజెక్టులు ప్రారంభమవుతున్నాయి. ఫలితంగా కాలుష్యాన్ని తగ్గించేందుకు అవకాశం ఏర్పడుతుంది. 2030 నాటికి ఓఆర్ఆర్ పరిధిలోని 80శాతం రెడ్, ఆరెంజ్ ఇండస్ట్రీలను ఎకో ఇండస్ట్రియల్ పార్కులకు మార్చడం, తక్కువ కర్బన సాంకేతికతలకు గ్రీన్ ఇండస్ట్రీయల్ ఫండ్ కెలక్ట్ చేయడం వంటి మార్పులతో సుస్థిర పరిశ్రమల దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

**ఎంఎస్ఎంఈలకు డిజిటల్ ఎంఆర్వీ వ్యవస్థలు...**

రాష్ట్రంలోని పరిశ్రమలను గ్రీన్ రివల్యూషన్ వైపు నడిపించేందుకు ఎంఎస్ఎంఈల (సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల్లో) డిజిటల్ ఎంఆర్వీ వ్యవస్థలను మార్చేందుకు సర్కారు సిద్ధమైంది. ఉత్పత్తి, ఉద్గారాలు, వనరుల వినియోగం, నాణ్యత, పనితీరు మొదలైనవన్నీ డిజిటల్ గా మెజర్-రిపోర్ట్-వెరిఫై (ఎంఆర్వీ) చేసే వ్యవస్థలుగా ఉంటాయి. ఇది ముఖ్యంగా పర్యావరణ నియంత్రణ, కార్బన్ ఎమిషన్ లు, ఎనర్జీ వినియోగం, కంప్లైయన్స్ వంటి అంశాలకు సంబంధించిన డిజిటల్ మానిటరింగ్ టూల్స్. క్లీన్ అండ్ గ్రీన్ తెలంగాణకు ప్రభుత్వం ప్రతి వ్యవస్థలో మార్పులకు సిద్ధమైంది.

**వ్యవసాయంలో నూతన అధ్యాయం**

నల్గొండ, సూర్యాపేట, సిద్దిపేట, కరీంనగర్ జిల్లాల్లోని వరి పండించే ప్రాంతాల్లో నీటి వినియోగాన్ని తగ్గించి వాడుకోవడం (ఆల్టర్నేటివ్ వెట్టింగ్ అండ్ డ్రైయింగ్), నారు పోయకుండా నేరుగా వరి విత్తడం (డైరెక్ట్ సీడెడ్ రైస్) విధానాల ద్వారా తక్కువ నీటితో అధిక దిగుబడిని లక్ష్యం చేసుకుంది సర్కారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంధన రహిత సోలార్ పంపులు, సోలార్ మైక్రోగ్రిడ్లు, ఎలక్ట్రిక్ ట్రాక్టర్లు, బయోచార్ కేంద్రాల ఏర్పాటు, పశుగ్రాసాన్ని తగులబెట్టే విధానానికి పూర్తి స్వస్తి పలకడం వంటి నిర్ణయాలు అమలు కానున్నాయి. పశువుల నుంచి వచ్చే మీథేన్ గ్యాస్ ను 30-40 శాతం మేర తగ్గింపు కూడా ప్రత్యేక లక్ష్యంగా ఉంది. పీఎం-కుసుం పథకం ద్వారా వ్యవసాయ పొలాల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసి ఎక్కడికక్కడే విద్యుత్ వినియోగం ద్వారా వ్యవసాయానికి అండగా ఉండాలని ప్రభుత్వం భావిస్తోంది.

**అడవుల పెంపునకు అధిక ప్రాధాన్యం**

2047 నాటికి 50శాతం పచ్చదనం సాధించడమే తెలంగాణ లక్ష్యంగా నిర్దేశించుకుంది. ప్రస్తుతం రాష్ట్రం లివింగ్ కార్బన్ స్టేట్"గా మారే దిశగా ఉందని... ఈ పరిస్థితి నుంచి బయటపడి గ్రీన్ తెలంగాణ మార్చాలని సర్కారు సిద్ధమైంది. 100 కోట్ల మెక్కులను నాటి రాష్ట్రాన్ని హరిత తెలంగాణగా మార్చాలని భావిస్తోంది. అగ్రోఫారెస్ట్రీ 10 లక్షల హెక్టార్లకు పైగా విస్తరణకు ప్రణాళిక వేసుకుంది. చెరువులు, కుంటలు, వాగులు, వంకలు, రిజర్వాయర్ల సమీపంలోని నీటి కుంటలు పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటారు. సింగరేణి మైన్స్ ను పచ్చటి అరణ్యాలుగా మార్చే మైన్-టూ-ఫారెస్ట్ మోడల్ కూడా ప్రత్యేక ప్రణాళికలో భాగంగా ఉంది.

**సోలార్, గ్రీన్ బిల్డింగ్స్, కూల్ రూఫ్ లతో సమగ్ర ప్రణాళిక**

తెలంగాణ ప్రభుత్వం నగరాలను నెట్ జీరో అర్బన్ ఎనర్జీ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ దిశగా తీర్చిదిద్దేందుకు సమగ్ర వ్యూహాన్ని అమలు చేస్తోంది. సోలార్ విద్యుత్ విస్తరణ, గ్రీన్ బిల్డింగ్ నిబంధనలు, యుటిలిటీ వ్యవస్థల ఎనర్జీ న్యూట్రలిటీ, కూల్ రూఫ్ పాలసీలు, స్మార్ట్ సిటీ రూపకల్పన వంటి బహుముఖ చర్యలు ఇందులో భాగం. దీంతో నగరాలలో విద్యుత్ వినియోగాన్ని గణనీయంగా తగ్గించడం, పునరుత్పాదక శక్తిని పెంచడం, వాతావరణ మార్పు ప్రభావాలను ఎదుర్కొనే ప్రతిఘటన సామర్థ్యాన్ని పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. సోలార్ పాలసీ 2.0తో హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ నగరాల్లో రూఫ్ టాప్ సోలార్ మరియు బిల్డింగ్-ఇంటిగ్రేటెడ్ ఫోటోవోల్టాయిక్స్ (బీఐపీవీ) వినియోగాన్ని విస్తృతం చేస్తారు. కొత్తగా వచ్చే ప్రతి భవనాన్ని 'నెట్ జీరో రెడీ'గా గుర్తించి, భవన నిర్మాణ దశల నుంచే పునరుత్పాదక శక్తి సమీకరణను తప్పనిసరి చేస్తున్నారు. ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (ఐజీబీసీ) పాలసీ ఫ్రేమ్ వర్క్ కింద హైదరాబాద్ ను "గ్రీన్ సిటీ"గా సర్టిఫై చేయడంపైనా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. జీహెచ్ఎంసీ, వాటర్ బోర్డు (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బీ)వంటి నగర యుటిలిటీ సేవల స్ట్రీట్ లైటింగ్, వాటర్ పంపింగ్, మలినజల శుద్ధి కేంద్రాలు భవిష్యత్తులో పూర్తిగా ఎనర్జీ న్యూట్రల్ వ్యవస్థలుగా మార్చడం ప్రధానంగా ఉంది. ఇందుకోసం రూఫ్ టాప్ సోలార్, ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టులను అమలు చేస్తారు. అంటే ఈ యుటిలిటీలు తాము వినియోగించే విద్యుత్తు కన్నా ఎక్కువగా స్వయంగా ఉత్పత్తి చేసే ఎనర్జీ పాజిటివ్ సిస్టమ్స్ అవుతాయి. కూల్ రూఫ్ పాలసీ–2023తో వేడి నుంచి ఉపశమనంపై దృష్టి పెట్టి రీట్రోఫిట్ ప్రోత్సాహకాల ద్వారా పాత భవనాలను కూడా గ్రీన్ మోడల్ కి తీసుకురావడానికి అవకాశం ఉంటుంది. పునరుత్పాదక శక్తి వినియోగ విస్తరణ, భవన శక్తి సంస్కరణలు, నగర యుటిలిటీల ఎనర్జీ ట్రాన్సిషన్ చర్యలు, అర్బన్ క్లైమేట్ రెసిలియెన్స్ ప్రణాళికలు... ఇవన్నీ కలిపి తెలంగాణను పర్యావరణ పరిరక్షణలో, నెట్ జీరో లక్ష్యాల సాధనలో దేశానికి ఆదర్శంగా నిలపాలన్న ప్రభుత్వ వ్యూహాన్ని ప్రతిబింబిస్తున్నాయి.

**2047 నాటికి గ్రీన్ హౌస్ ఉద్గారాలు 90 శాతం తగ్గింపు**

తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన నెట్ జీరో రోడ్ మ్యాప్ ప్రకారం, 2047 నాటికి రాష్ట్రంలోని మొత్తం గ్రీన్ హౌస్ ఉద్గారాల్లో 90% పైగా తగ్గింపునకు అవకాశముంది. రాష్ట్రంలో కర్బన ఉద్గారాల్లో విద్యుత్ రంగమే 453 మెట్రిక్ టన్నుల వరకు కర్బన ఉద్గారాలను వెదజల్లనుంది. నెట్ జీరో అమలైతే అవి 8.9 మెట్రిక్ టన్నులకు పడిపోతాయని నివేదిక పేర్కొంది. అందుకే ప్రభుత్వం ఈ అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టింది. నెట్ జీరో పాలసీతో వ్యర్థాలు, పరిశ్రమలు, వ్యవసాయం, పశుసంవర్ధక రంగాల్లో కూడా 2047 నాటికి దాదాపు ఉద్గారాలు సున్నాకు తగ్గనున్నాయి.

**భారీగా విద్యుత్ డిమాండ్**

2026లో 19 గిగావాట్లు ఉన్న పీక్ పవర్ డిమాండ్ 2047 నాటికి 78 గిగా వాట్లకు చేరనుంది. దీనిని పూర్తిగా పునర్వినియోగ శక్తి, స్టోరేజ్ వ్యవస్థలతో నింపడానికి ప్రత్యేక గ్రీన్ ఎనర్జీ కారిడార్లు, సోలార్-విండ్ పార్కులు కీలక పాత్ర పోషించనున్నాయి. ప్రస్తుతం ఉన్న విద్యుత్ ఉత్పత్తి, కాలుష్య కారకాల వల్ల అన్ని రంగాల్లో ఉద్గారాలు పెరుగుతూనే ఉండగా, నెట్ జీరో మోడల్లో రవాణా, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల్లో ఉద్గారాలు 2035 తర్వాత వరుసగా తగ్గుతూ, 2047 నాటికి రాష్ట్రం మొత్తం నెట్ జీరో లక్ష్యాన్ని సాధించే వీలుందని అధికార నివేదిక స్పష్టం చేసింది.

**చెత్త నుంచి సంపద...**

తెలంగాణ వేస్ట్ టు వెల్త్ మోడల్ ద్వారా చెత్తను తగ్గించి, వనరులను పునర్వినియోగం చేసి, స్వచ్ఛమైన నగరాలు- సుస్థిర పరిశ్రమలు- మీథేన్-న్యూట్రల్ రాష్ట్రంగా మార్చాలనే లక్ష్యంతో రాష్ట్రం ముందుకు సాగుతోంది. జీరో ల్యాండ్ ఫిల్ విధానం ద్వారా మీథేన్ న్యూట్రల్ చెత్త నిర్వహణ చేపట్టాలి. రాష్ట్ర సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పాలసీతో 100% సోర్స్ సెగ్రిగేషన్, కంపోస్టింగ్ చేయాలి. 2030 నుంచి జీవవ్యర్థాల ల్యాండ్ ఫిల్లింగ్ నిషేధం కొనసాగించాలి. హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ లో బయోమీథనేషన్, బయోచార్ యూనిట్లు ఏర్పాటు. జవహర్ నగర్, వరంగల్, ఖమ్మంలో మీథేన్ క్యాప్చర్ మరియు కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటు చేయాలి. ప్లాస్టిక్, పరిశ్రమ వ్యర్థాలు, మురుగునీటి నుంచి సర్క్యులర్ ఎకానమీని సృష్టించాలి. వేస్ట్ టు వెల్త్ గా పరిశ్రమలు ఎదగాలి. డీకార్బనైజ్ వేస్ట్ ఆపరేషన్స్ ద్వారా శానిటేషన్ వాహనాలను ఈవీ లేదా సీఎన్జీకి మార్చాలి. జీహెచ్ఎంసీలో 200 మెగావాట్ల చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంటును ఏర్పాటు చేయాలి. చెత్త సేకరణ నుంచి నీటి శుద్ధి వరకు ఏఐ ఆధారిత రియల్ టైమ్ మానిటరింగ్ వ్యవస్థలు ప్రారంభించాలి. క్లీన్ ఎనర్జీ నుండి సుస్థిర వ్యవసాయ వ్యవస్థల దాకా... అడవుల విస్తరణ నుండి స్మార్ట్ నగరాల దాకా... ట్రాన్స్పోర్ట్ ఎలక్ట్రిఫికేషన్ నుండి వ్యర్థాల నిర్వహణ దాకా 2047 నాటికి 'గ్రీన్, క్లీన్ అండ్ నెట్ జీరో తెలంగాణ' విజన్ అమలు అయితే... దేశంలో సుస్థిరాభివృద్ధి అంటే తెలంగాణ అనేలా మార్పు సాధ్యం.

# ఈడీ అదుపులో ర్యాపిడో డ్రైవర్!

- వెలుగులోకి కళ్లు బైర్లు కమ్మే విషయాలు..

**ఉదయ్‌పూర్ :** ఆయనో బైక్ డ్రైవర్.. ఉదయం లేవగానే తన బైక్ తీసుకొని ర్యాపిడోలో బుకింగ్స్ వస్తే ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చుతూ ఉంటాడు. ఢిల్లీలోని ఓ సాధారణ మధ్యతరగతి నివసించే ప్రాంతంలో రెండు రూముల గుడిసె, బైక్ ఆయన ఆస్తులు. కానీ ఆయన ఖాతాలో ఏకంగా రూ.331 కోట్లు ఉండటం సంచలనం సృష్టించింది. ఆ రాపిడో బైక్ డ్రైవర్ బ్యాంకు ఖాతా నుంచి గుజరాతకు చెందిన యువ రాజకీయ గతేడాది నవంబర్ లో రాజస్థాన్.. ఉదయ్పూర్లోని తాజ్ ఆరావళి రిసార్ట్ ఈ వివాహం జరగ్గా, దీనికి వాడిన నిధుల మూలాలపై ఇప్పుడు తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 1ఎక్స్ బెట్ అక్రమ బెట్టింగ్ రాకెట్పై దర్యాప్తులో భాగంగా ఈడీ ఈ మనీ లాండరింగ్ గుట్టురట్టు చేసింది. 2024 ఆగస్టు నుంచి 2025 ఏప్రిల్ మధ్య కాలంలో ఆ రాపిడో డ్రైవర్ ఖాతాలో ఏకంగా రూ. 331.36 కోట్లు జమ అయినట్లు అధికారులు కనుగొన్నారు. ఈ ఖాతా నుంచి రూ. కోటికి పైగా డబ్బును ఆడంబరమైన పెళ్లి ఖర్చుల కోసం వాడారు. అయితే ఆ డ్రైవర్కు వధూవరులతో ఎలాంటి సంబంధం లేకపోవడం గమనార్హం. ఈ ఖాతాను ఒక 'మ్యూల్ అకౌంట్'గా వాడినట్లు ఈడీ భావిస్తోం ది. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి డబ్బు డిపాజిట్ అవడం, వచ్చిన వెంటనే ఇతర అనుమానాస్పద ఖాతాలకు బదిలీకావడం జరిగిపోయింది. ఈ లావాదేవీల జాడను పరిశీలించగా, వాటికి అక్రమ బెట్టింగ్ కార్యకలాపాలతో సంబంధం ఉన్నట్లు తేలింది. అసలు నిధుల మూలాలను దాచి పెట్టేందుకే ఇలా మూడో వ్యక్తి ఖాతాను వాడినట్లు ఈడీ అధికారులు భావిస్తున్నారు.

# సైబర్ రాబరీ..!!

## అమ్మాయి వలకు చిక్కిన డెంటల్ డాకర్ట్.. రూ.14 కోట్లు స్వాహా..

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** అర్ధ రాత్రి వేళ ఇంట్లోకి చొరబడి అందినకాడికి దోచుకోవడం, అడ్డొస్తే హతమార్చి సొత్తు కాజేయడం ఒకప్పుడు నేరగాళ్ల పంథా. నగరంలో ఈ తరహా దోపిడీలు, దొంగతనాల స్థానంలో సైబర్ నేరాలు భారీగా పెరిగిపోవడం కలవరపెడుతోంది. హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్లలో గత కొంతకాలంగా చోరీలు, ఇళ్లల్లో దొంగతనాల కేసుల్లో పెద్దగా పెరుగుదల కనిపించడం లేదు. ఇదే సమయంలో సైబర్ నేరాల సంఖ్య గణనీయంగా నమోదవుతోంది. తాజాగా హబ్సిగూడ చెందిన డెంటల్ డాక్టర్ ను సైబర్ నేరగాళ్లు నిలువునా దోచేశారు. డాక్టర్ నుంచి 14 కోట్ల రూపాయల డబ్బులు కొట్టేశారు. అమ్మాయి పేరుతో వచ్చిన మెజేస్ కు డాకర్ట్ స్పందించడమే ఈ దొపిడీకి ప్రధాన కారణం. అసలు ఏం జరిగిందో పూర్తి వివరాలు తెలుసుకుందాం..పోలీసుల కథనం ప్రకారం.. హైదరాబాద్ హబ్సిగూడకు చెందిన ఓ డెంటాల్ డాక్టరుకు ఫేస్ బుక్ లో ఒక మెసేజ్ వచ్చింది. మౌనిక అనే పేరుతో మెసెంజర్ కి మెసేజ్ వచ్చింది. తాను కష్టాల్లో ఉన్నానని ఆదుకోమని మౌనిక రిక్వెస్ట్ పెట్టింది. మౌనిక రిక్వెస్ట్ ని ఆ వైద్యుడు యాక్సెప్ట్ చేశాడు. మాయమాటలు చెప్పి డాక్టర్ ని బుట్టలో వేసుకుంది మౌనిక.. ఈ తరుణంలోనే విదేశాల్లో ఉన్న స్టాక్ ఎక్స్ఛేంజ్ లో పెట్టుబలు పెడితే భారీ లాభాలు వస్తాయంటూ నమ్మించింది. క్రిప్టో కరెన్సీ పేరుతో ట్రేడింగ్ అకౌంటు ఓపెన్ చేయించింది. నిందితురాలు క్రిప్టో కరెన్సీ ద్వారా లావాదేవీలను నిర్వహించింది.. డెంటల్ డాక్టర్ కి పెద్ద మొత్తంలో లాభాలను చూపెట్టింది. డబ్బులు విత్ డ్రా చేసుకోవాలంటే ట్యాక్స్ రూపంలో కొంత చెల్లించాలంటూ బుకాయించింది. ట్యాక్స్ రూపంలో మూడున్నర కోట్లు చెల్లించిన ప్పటికీ డబ్బులు తిరిగా రాలేదు. మొత్తం 91సార్లు డాక్టర్ నుంచి మౌనిక డబ్బులు తీసుకుంది. డబ్బులు తిరిగి రాకపోవడంతో టీఎస్ సైబర్ బ్యూరోని కాంటాక్ట్ చేశాడు ఆ వైద్యుడు. ప్రస్తుతం ఈ అంశంపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# "నాడు ఒకేరోజు.. నేడు పదిరోజులట..?"

## బీఆర్ఎస్ "దీక్షా దివాస్"కి మంత్రి సీతక్క కౌంటర్..

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** బీఆర్ఎస్ దీక్షా దివాస్ కి మంత్రి సీతక్క కౌంటర్ ఇచ్చారు.బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఒక్కరోజే దీక్షా దివస్ చేసేవాళ్లన్నారు.. అధికారంలో ఉన్నప్పుడు చేసింది ఏమీ లేదు.. అందుకే ఒక్క రోజుకి అప్పుడు దీక్షా దివస్ ను పరిమితం చేశారని వ్యాంగ్యంగా స్పందించారు. మంత్రి సీతక్క తాజాగా నాంపల్లిలో మీడియాతో మాట్లాడారు. అధికారం పోయిన తర్వాత పది రోజులపాటు దీక్షా దివస్ పేరుతో నాటకాలు ఆడాల్సిన అవసరం ఏంటి? అని ప్రశ్నించారు. ప్రజలను మోసగించేందుకు, అధికార పార్టీ నిర్మించేందుకు పది రోజులపాటు దీక్షా దివస్ నిర్వహిస్తారట.. ఇప్పుడు పది రోజులు డబ్బా కొట్టుకునేందుకు రెడీ అయ్యారని విమర్శించారు. ప్రజలకు పదేండ్లలో చేసిన అభివృద్ధి ఏంటో దీక్షా దివాస్ లో చెప్పాలన్నారు. రెండు సంవత్సరాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకి ఎంతోచేసింది.. విజయాలను ప్రజలకు వివరించేందుకు మేము 10 రోజులపాటు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మా విజయోత్సవాలను అడ్డుకునే కుట్రతోనే దీక్షా దివస్ పేరుతో నాటకాలు ఆడుతున్నారని ఫైర్ అయ్యారు.తెలంగాణ ఆకాంక్ష దశాబ్దాల నుంచి ఉంది.. కేసీఆర్ దీక్ష గుట్టు నిమ్మరసానికి ఎరుక.. తెలంగాణ వచ్చాక వందల రెట్లు లబ్ది పొందింది కేసీఆర్ కుటుంబమని మంత్రి సీతక్క విమర్శించారు. "బీఆర్ఎస్ దగ్గర అధికారం మాత్రమే లేదు. కోట్లాది రూపాయలు ఉన్నాయి.. దోచుకున్న డబ్బులతో బీఆర్ఎస్ నాయకులు ఎన్ని కార్యక్రమాలైనా చేస్తారు.. మేం చెప్పినట్టే రాష్ట్ర ప్రజలు వినాలి అనేలా బీఆర్ఎస్ నాయకులు ప్రవర్తిస్తున్నారు.. అధికారం ఉంటేనే ప్రజల్లో ఉంటాం. లేకపోతే బయటకే రావొద్దని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారు.. దీక్షా దివస్ పేరుతో బీఆర్ఎస్ చేస్తున్న డ్రామాలను తెలంగాణ ప్రజలు విశ్వసించరు.." అని వ్యాఖ్యానించారు.

# డిజిటల్ చీటింగ్..!!



**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ యూనిట్ తాజాగా ప్రజలకు ముఖ్య హెచ్చరిక జారీ చేసింది. "డిజిటల్ అరెస్ట్" పేరుతో దేశవ్యాప్తంగా పెరుగుతున్న కొత్త రకం సైబర్ మోసాలు హైదరాబాద్ లో కూడా విస్తరిస్తున్నాయి. నకిలీ పోలీస్, సీబీఐ, ఈడీ, కస్టమ్స్, లేదా కోరియర్ కంపెనీల అధికారులుగా నటిస్తూ కాల్ చేసే మోసగాళ్లు, మనీ లాండరింగ్, టెర్రరిజం, నార్కోటిక్స్ కేసులు, ట్రాఫికింగ్ వంటి తీవ్ర నేరాల్లో కేసులు నమోదయ్యాయని చెప్పి ప్రజలను భయపెట్టి డబ్బు లాక్కోవడం ఈ స్కాం కీలక లక్ష్యం. బాధితులకు వీడియో కాల్ లేదా ఫోన్ ద్వారా "అరెస్ట్ చేస్తున్నాం" అని నటిస్తూ, ఖాతాలను ఫ్రీజ్ చేస్తామని, వారెంట్లు జారీ అయ్యాయని నమ్మించి మోసం చేస్తున్నారు.మోసగాళ్లు తమ కుట్రను బలపరచేందుకు నకిలీ FIRలు, వన్-బైలబుల్ వారెంట్లు, RBI లేఖలు వంటి కట్టుకథల డాక్యుమెంట్లు తయారు చేసి పంపిస్తారు. అనుమానం లేకుండా ఉండేందుకు కుటుంబ ప్రతిష్టకు హాని కలుగుతుందని చెప్పి ఒత్తిడి పెంచుతారు. కేసు నుండి బయటపడాలంటే భారీ మొత్తం డబ్బు సేకరించి "సుప్రీం కోర్టుకు డిపాజిట్ చేయాలి" అని చెప్పి వెంటనే ట్రాన్స్ఫర్ చేయిస్తారు. కుటుంబ సభ్యులకు చెప్పొద్దని హెచ్చరిస్తూ సోషల్ ఇంజినీరింగ్ పద్ధతులను వినియోగిస్తారు.ఈ నేపథ్యంలో సైబర్ క్రైమ్ యూనిట్ ప్రజలకు స్పష్టమైన సూచనలు ఇస్తోంది.. డిజిటల్ అరెస్ట్ అనే దాంట్లో ఏమీ లేదు. నిజమైన పోలీసులు ఎప్పుడూ ఫోన్, WhatsApp లేదా వీడియో కాల్ ద్వారా అరెస్ట్ చేయరు. కాలర్ IDలు స్పూఫ్ చేయబడవచ్చు కాబట్టి ఏ అధికారిక కాల్ వచ్చినా వెంటనే నమ్మేయకూడదు. OTPలు, ఆధార్, బ్యాంక్ వివరాలు వంటి వ్యక్తిగత లేదా ఆర్థిక సమాచారాన్ని ఎవరితోనూ పంచకూడదు. అనుమానం వచ్చిన వెంటనే కాల్ ను కట్ చేసి, కాలర్ ఇచ్చిన నంబర్లకు తిరిగి కాల్ చేయకుండా, స్థానిక పోలీస్ స్టేషన్ లేదా ప్రభుత్వ అధికారిక హెల్ప్ లైన్ ద్వారా మాత్రమే ధృవీకరించాలి. WhatsApp మెసేజ్లు, స్క్రీన్ షాట్లు, కాల్ లాగ్స్ వంటి సాక్ష్యాలను భద్రపరచడం కూడా చాలా ముఖ్యమని అధికారులు తెలిపారు.ఇలాంటి మోసాలు ఎదురైనపుడు వెంటనే నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ 1930కు కాల్ చేయాలని లేదా www.cybercrime.gov.inలో ఫిర్యాదు చేయాలని సూచించారు. తాజా అప్డేట్ల కోసం హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ అధికారిక సోషల్ మీడియా పేజీలైన Facebook, Instagram, X ఖాతాలను ఫాలో కావాలని చెప్పారు. డిజిటల్ ప్రపంచం వేగంగా మారుతున్న కొద్దీ మోసగాళ్ల పద్ధతులు కూడా అధునాతనంగా మారుతున్నాయి. ఒక్క ఫోన్ కాల్, ఒక్క మెసేజ్ కూడా భారీ నష్టానికి దారితీసే ప్రమాదం ఉంది. అప్రమత్తతే రక్షణ.. మీ డబ్బు, మీ డేటా, మీ భద్రత మీ జాగ్రత్తల్లోనే ఉంది.

# ముగిసిన మొదటి విడత నామినేషన్ల గడువు

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోలాహలం కొనసాగుతోంది. రాష్ట్రంలో తొలి విడత పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ గురువారం ప్రారంభమైన విషయం తెలిసిందే. కాగా నేటితో (నవంబర్ 29) మొదటి విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల గడువు ముగిసింది. తొలి రోజే సర్పంచ్, వార్డు సభ్యుల పదవులకు అభ్యర్థుల నుంచి భారీ స్పందన లభించింది. రాష్ట్రవ్యాప్తంగా తొలిరోజు సర్పంచి పదవుల కోసం 3,242 నామినేషన్లు, వార్డు సభ్యుల స్థానాలకు 1,821 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు.రెండో రోజు సర్పంచ్ స్థానాలకు 4901 నామినేషన్లు దాఖలు. రెండో రోజు వార్డు మెంబర్ల స్థానాలకు 9643 నామినేషన్లు దాఖలు అయినట్లు తెలిపారు. రెండు రోజుల్లో సర్పంచ్ స్థానాలకు 8198 నామినేషన్లు, 11502 వార్డు మెంబర్ నామినేషన్లు దాఖలు అయినట్లు వెల్లడించారు. మొదటి విడతలో 189 మండలాల్లోని 4,236 సర్పంచ్ స్థానాలకు, 37,440 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికల కమిషన్ ఎన్నికలు నిర్వహించనున్నది.30వ తేదీన నామినేషన్ పత్రాల పరిశీలన చేపడతారు. డిసెంబర్ 3 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు విధించారు. అదే రోజు పోటీలో ఉన్న తుది అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. డిసెంబర్ 11న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. పోలింగ్ ముగిసిన వెంటనే, అదే రోజు మధ్యాహ్నం ఓట్ల లెక్కింపు చేపట్టి వార్డు సభ్యులు, సర్పంచుల ఫలితాలను వెల్లడిస్తారు.

# ఇకపై అది ఉంటేనే సేవలు

**ఢిల్లీ :** వాట్సాప్, టెలిగ్రామ్ లాంటి సోషల్ మెసేజింగ్ యాప్స్ కు కేంద్రం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఫోన్ లో సిమ్ కార్డ్ ఉంటేనే యాప్ పనిచేసేలా చూడాలని డిపార్ట్ మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ సూచించింది. తాజా ఆదేశాల ప్రకారం ఆయా సంస్థలు తదుపరి 90 రోజుల పాటు సిమ్ కార్డుతో అనుసంధానం అయ్యేలా చూసుకోవాలి. యూజర్ వెబ్ బ్రౌజర్ లో లాగిన్ అయినట్లు అయితే ప్రతి ఆరు గంటలకు ఒకసారి లాగ్ అవుట్ అయ్యేలా ఉండాలి.తిరిగి లాగిన్ అవ్వాలి అంటూ మళ్లీ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయాల్సి ఉంటుంది. టెలికమ్యూనికేషన్ యాప్స్ దుర్వినియోగం అవ్వకుండా ఉండేందుకు కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. ఇక ప్రస్తుతం యాప్ ఇన్ స్టాల్ చేసుకున్నప్పుడు ఫోన్ లో సిమ్ ఉండాలి. తరవాత సిమ్ కార్డ్ తీసేసినా, డియాక్టివేట్ చేసినా సేవలు కొనసాగుతున్నాయి. దీంతో సైబర్ నేరగాళ్లు యాప్స్ ను వినియోగిస్తున్నారు. అలా జరగకుండా ఉండేందుకు భద్రత కోసం సిమ్ కార్డ్ ఉంటేనే యాప్ పనిచేసేలా చూడాలని కేంద్రం ఆదేశించింది.

# తెలంగాణలో ఇందిరమ్మ చీరల పంపిణీకి బ్రేక్

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** తెలంగాణలో ఇందిరమ్మ చీరల పంపిణీకి బ్రేక్ పడింది. స్థానిక ఎన్నికల కోడ్ నేపథ్యంలో చీరల పంపిణీని ఎన్నికల సంఘం అధికారులు నిలిపివేశారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 44 లక్షల చీరలను పంపిణీ చేసింది. మొత్తం కోటి చీరలు పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నది. కాగా, గ్రామపంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదులై.. నామినేషన్లు స్వీకరిస్తుండటంతో రాష్ట్రంలో ఎన్నికల వేడి మొదలైంది. ఇటీవలనే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధించి నూతనోత్తేజంతో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఈ స్థానిక సంస్థల ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారాయి. లోకల్ బాడీ ఎన్నికల కోసం ఎప్పటి నుంచో అధికార పార్టీ రాజకీయ వ్యూహాలు, ప్రణాళికలు సిద్దం చేసుకుంటూ ఉన్నది. మూడు విడతలుగా జరుగనున్న ఈ ఎన్నికల్లో తొలివిడత డిసెంబర్ 11న, 14న రెండో విడత, 17న మూడో విడత ఎన్నికలు జరుగనున్నాయి.

ఫ్లాష్ ఇండియా దినపత్రిక బుక్ చేసుకోవాలి అనుకుంటున్నారా లేదా మీ వ్యాపార ప్రకటనల కోసం మమ్మల్ని సంప్రదించండి 7730032999 flashindiadaily@gmail.com

# స్టేషన్ ఘన్ పూర్ మీద స్పెషల్ ఫోకస్

## బైపోల్ వార్ కోసం బీఆర్ఎస్ కొత్త అస్త్రాలు..?

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** బైపోల్ వార్ కోసం బీఆర్ఎస్ కొత్త అస్త్రాలను సిద్ధం చేసుకుంటోందా? జూబ్లీహిల్స్ అనుభవం ఆ పార్టీకి సరికొత్త పాఠం నేర్పిందా? అందుకే స్టేషన్ ఘన్ పూర్ లో గేమ్ మారిపోయి ప్లాన్ ఎ, ప్లాన్ బీ కూడా తెర మీదికి వచ్చాయా? బలమైన ఇద్దరు నేతల్ని చేర్చుకుని కాంగ్రెస్ ని దెబ్బ కొట్టాలనుకుంటోందా? ఎవరా ఇద్దరు? ఘన్ పూర్ గేమ్ ప్లాన్ ఏంటి? జూబ్లీహిల్స్ ఓటమితో దిమ్మతిరిగిపోయిన బీఆర్ ఎస్ అధిష్టానం ఇక అలర్ట్ అయిపోయిందట. పార్టీ మారిన ఎమ్మెల్యేల మీద అనర్హత వేటు పడితే జరిగే ఉప ఎన్నికల కోసం ఇప్పటి నుంచే స్కెచ్ లు సిద్ధం చేసుకుంటున్నట్టు తెలుస్తోంది. మరీ ముఖ్యంగా వరంగల్ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ మీద స్పెషల్ ఫోకస్ పెట్టి ఇక్కడ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని ఓడించాలని కంకణం కట్టుకున్నారట గులాబీ పెద్దలు. అందులో భాగంగానే కడియంకు దీటైన నేత కోసం వెదుకుతున్నట్టు సమాచారం. ముందుగా కడియంతో రాజకీయ వైరం ఉన్న తాటికొండ రాజయ్యని నియోజకవర్గంలో యాక్టివ్ చేసిన గులాబీ అధిష్టానం .. కార్యకర్తల్లో ఆత్మస్థైర్యం తగ్గకుండా జాగ్రత్తలు తీసుకుంటోంది. అదే సమయంలో కడియం శ్రీహరి కూడా మానసికంగా ఉప ఎన్నికకు సిద్ధమైనట్టు కనిపిస్తోంది. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇప్పటికే 1500 కోట్ల రూపాయల నిధులు తీసుకురావడంతో పాటు పనులు కూడా మొదలుపెట్టారు. దీంతో ఎత్తుకు పై ఎత్తు వేస్తున్న బీఆర్ ఎస్ పెద్దలు ఒకవేళ రాజయ్య కడియంను దీటుగా ఎదుర్కోలేకపోతే ఎలాగన్న డౌట్ తో ప్రత్యామ్నాయం కోసం చూస్తున్నారట. అందులో భాగంగానే... లోక్ సభ ఎన్నికల సమయంలో పార్టీ మారి బీజేపీలో చేరిన ఆరూరి రమేష్ వైపు చూస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. బీఆర్ ఎస్ ముఖ్యులు ఇప్పటికే ఆరూరికి టచ్ లోకి వెళ్లినట్టు చెప్పుకుంటున్నారు. ఆయన కూడా కారెక్కాలని చాలా రోజుల నుంచి ఉవ్విళ్లూరుతున్నట్టు ప్రచారం ఉంది. లోక్ సభ ఎన్నికల తర్వాత బీజేపీలో అంత యాక్టివ్ గా లేరు ఆరూరి రమేష్.తప్పని పరిస్థితుల్లో మాత్రమే పార్టీ కార్యక్రమాలకు అటెండ్ అవుతున్నారు. కారు పార్టీ నుంచి వచ్చిన సంకేతాలే అందుకు కారణం అన్న గుసగుసలు వినిపిస్తున్నాయి స్టేషన్ ఘన్ పూర్ లో. గులాబీ పార్టీలో ట్రబుల్ షూటర్ గా పేరున్న హరీష్ రావుకి అత్యంత సన్నితుడు ఆరూరి.కేటీఆర్ కూడా ఆయన విషయంలో సానుకూలంగా ఉండటంతో...దాదాపుగా లైన్ క్లియర్ అయినట్టేనని భావిస్తున్నారు. ప్రజారాజ్యం పార్టీలో పనిచేసినప్పుడు నియోజకవర్గంలో తయారు చేసుకున్న కేడర్ ఇప్పటికీ ఆయనకు టచ్ లో ఉందట. వీటన్నిటినీ దృష్టిలో ఉంచుకునే బీఆర్ ఎస్ ముఖ్యులు అంగ బలం, అర్ధ బలం పుష్కలంగా ఉన్న రమేష్ వైపు మొగ్గ చూపుతున్నట్టు సమాచారం. ప్రస్తుతం బీజేపీలో ఉండీ లేనట్టుగా ఉన్న ఆరూరి కూడా ఘర్ వాపసీ కోసం ఆతృతగా ఉన్నట్టు చెప్పుకుంటున్నారు. ఇక ఇదే సమయంలో ఏవైనా అనుకోని అవాంతరాలు ఎదురై... రమేష్ కారెక్కడం కుదరకపోతే ఏం చేయాలన్న అంశం మీద కూడా దృష్టి పెట్టిందట బీఆర్ ఎస్ అధిష్టానం. నియోజకవర్గంలో పట్టున్న మరో నేత, గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి ఓడిపోయిన ఇందిర వైపు చూస్తున్నట్టు తెలుస్తోంది. కడియం శ్రీహరి బీఆర్ ఎస్ నుంచి గెలిచి హస్తం పార్టీలో చేరాక ఇందిర పొలిటికల్ ఉక్కపోత ఫీలవుతున్నారట. అందుకే ఆమెను గులాబీ దళంలోకి ఆహ్వానించి రివర్స్ ఇంజినీరింగ్ చేస్తే ఎలా ఉంటుందన్న ఆలోచన సైతం ఉన్నట్టు తెలిసింది. కడియం మీద ఉన్న కోపంతో ఇందిర కూడా....బీఆర్ ఎస్ కు సానుకూల సంకేతాలు పంపినట్టు ప్రచారం జరుగుతోంది. ఈ రకంగా ఎట్నుంచి ఎటు చూసినా... ఉప ఎన్నిక అంటూ జరిగితే... ఎట్టి పరిస్థితుల్లో స్టేషన్ ఘన్ పూర్ ను వదులుకోకూడదని పట్టుదలగా ఉన్నారట బీఆర్ ఎస్ పెద్దలు. ఈరోజు కాకున్నా... మరో ఏడాది లోపైనా ఉప ఎన్నిక జరుగతుందన్న నమ్మకంతో... బీఆర్ ఎస్ వేస్తున్న స్కెచ్ లు లోకల్ పాలిటిక్స్ ను రక్తి కట్టిస్తున్నాయి.

# ఎనర్జీ స్టోరేజ్ ప్లాన్ గతంలో లేదు..

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర విద్యుత్ రంగ భవిష్యత్తుపై లోతైన విశ్లేషణను ప్రభుత్వానికి సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన విద్యుత్ రంగంపై ప్రజెంటేషన్ ఇచ్చారు. ఇందులో రాష్ట్రం ఎదుర్కోబోయే విద్యుత్ అవసరాలు, గ్రీన్ ఎనర్జీలో గడిచిన పదేళ్ల వైఫల్యాన్ని ఆయన స్పష్టం చేశారు. భారతదేశం 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యాన్ని చేరుకోవాలంటే, రాష్ట్రంలో ఉత్పత్తి రంగాలు అభివృద్ధి చెందడం అత్యవసరం అని, దీనికి అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తిని పెంచాల్సిన ఆవశ్యకత ఉందని భట్టి విక్రమార్క ఈ సందర్భంగా వివరించారు. ముఖ్యంగా, మూసీ నది ప్రక్షాళన, ఫ్యూచర్ సిటీల నిర్మాణం, భారీ అంతర్జాతీయ పెట్టుబడులు, డేటా సెంటర్ల ఏర్పాటు వంటి ప్రణాళికలతో హైదరాబాద్ నగరం గ్లోబల్ హబ్‌గా రూపాంతరం చెందుతోందని, దీనికి భారీ విద్యుత్ మద్దతు అవసరమని ఆయన పేర్కొన్నారు.భట్టి విక్రమార్క ప్రకారం, రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ పదేళ్లుగా విపరీతంగా పెరుగుతోంది. ప్రస్తుత అంచనా ప్రకారం, 2047 నాటికి రాష్ట్రానికి సుమారు 39,000 మెగావాట్ల విద్యుత్ అవసరం ఉంటుంది. రాబోయే కొద్ది సంవత్సరాలలో విద్యుత్ సరఫరాలో లోటు ఏర్పడే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. తాజా లెక్కల ప్రకారం, 2027-28 వరకు థర్మల్ పవర్ సరఫరాలో పెద్దగా ఇబ్బంది లేకపోయినా, 2029-30 నాటికి రాష్ట్రం సుమారు 1,000 మెగావాట్ల విద్యుత్ లోటులోకి వెళ్లే అవకాశం ఉందని భట్టి ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే, భవిష్యత్తులో ఇబ్బందులను నివారించడానికి తక్షణమే విద్యుత్ ఉత్పత్తిని పెంచాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు.అలాగే ప్రస్తుతం "తెలంగాణలో వాడే విద్యుత్‌లో కనీసం 50 శాతం గ్రీన్ ఎనర్జీ ని వినియోగించాలి" అని లక్ష్యాన్ని నిర్దేశించినట్లు తెలిపారు. గత పదేళ్లుగా గ్రీన్ ఎనర్జీ స్టోరేజీ వ్యవస్థపై దృష్టి సారించకపోవడం పెద్ద లోపమని ఆయన విమర్శించారు. సోలార్ , థర్మల్, విండ్ పవర్ స్టోరేజీలో తెలంగాణ వెనుకబడి ఉండగా, పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ ఈ విషయంలో ఇప్పటికే ప్రణాళికలు ప్రారంభించిందని గుర్తు చేశారు. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే నివేదికలు తెప్పించుకుని అధ్యయనం చేశామని, గ్రీన్ ఎనర్జీ స్టోరేజీకి అనుకూలమైన తెలంగాణలో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు త్వరలోనే సమగ్ర ప్రణాళికను అమలు చేయనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.


**భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవు..**

విద్యుత్ ఉంటేనే అన్ని రంగాల అభివృద్ధి సాధ్యమని భట్టి విక్రమార్క అన్నారు. విద్యుత్ వినియోగంలో 2030 వరకు 50 శాతం గ్రీన్ ఎనర్జీనే ఉండాలని పారిస్ ఒప్పందం చెబుతోందని అన్నారు. 2070 వరకు పూర్తిగా గ్రీన్ ఎనర్జీనే వినియోగించాలనే ఒప్పందం ఉందన్నారు. సోలార్, థర్మల్, విండ్, స్టోరేజీలలో మనం వెనుకబడి ఉన్నామన్నారు. విద్యుత్ స్టోరేజీపై మనం ఇంతవరకు సరిగ్గా ప్లాన్ చేసుకోలేదని తెలిపారు. 2027 నుంచి 2028 వరకు థర్మల్ పవర్‌లో మనకు ఇబ్బందులు ఉండవన్నారు. 2029 నుంచి 2030 వరకు వెయ్యి మెగావాట్లు మైనస్‌లోకి వెళ్తామని అన్నారు. 2029-30 నాటికి విద్యుత్ స్టోరేజీ 8,207 మెగావాట్లు అవసరమని.. సోలార్ పవర్ కొనుగోలు చేయాలంటే 25 ఏళ్ల అగ్రిమెంట్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఇప్పటికైనా విద్యుత్ ఉత్పత్తిని పెంచుకోకపోతే భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

# ఢిల్లీలో తాడోపేడో తేల్చుకుందాం..

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** బీసీలకు 42 రిజర్వేషన్ల బిల్లుపై ఢిల్లీలోనే తాడోపేడో తేల్చుకుందామని బీసీ సంఘాలకు కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి. హనుమంత్ రావు పిలుపునిచ్చారు. ఈ రోజు గాంధీ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లును రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో చేర్చే విధంగా రాహుల్ గాంధీ చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఈ విషయంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కేసీ వేణుగోపాల్, రాహుల్ గాంధీలకు లేఖ రాశానని తెలిపారు. బీసీ బిల్లు అమలు కోసం బీసీ సంఘాల ఆధ్వర్యంలో త్వరలోనే 'ఛలో ఢిల్లీ' కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఓబీసీలకు మేలు జరగాలంటే ఈ కార్యక్రమానికి అన్ని పార్టీల బీసీ సంఘాలు హాజరు కావాలన్నారు. బీసీ బిల్లు కోసం ఢిల్లీలో ఇక తాడోపేడో తేల్చుకుంటామని అన్నారు. ఢిల్లీలో ఎయిర్ పొల్యూషన్ పై పార్లమెంట్ లో చర్చించేందుకు ప్రతిపాదన చేయడం రాహుల్ గాంధీ చేసినట్టు తెలిపి, దాన్ని అభినందనీయమని వీహెచ్ కొనియాడారు.

# ఏలేటి ఎదురుచూపులు..



**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్ ఫర్మేషన్ HILT (హిల్ట్) పాలసీతో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.6.30 లక్షల కోట్ల అవినీతికి పాల్పడుతున్నట్లు ఆధారాలతో సహా రుజువు చేయడానికి తాను సిద్ధంగా ఉన్నట్లు బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన ఇవాళ తెలంగాణ అసెంబ్లీకి వచ్చారు. శాసన సభ మీడియా పాయింట్ వద్ద మూడు కుర్చీలు వేసి కాంగ్రెస్ నేతలకు కోసం ఏలేటీ ఎదురు చూశారు. ఒక కుర్చీని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు, మరో కుర్చీని ఉత్తమ్ కుమార్ రెడ్డికి కేటాయించారు. ఈ నేపథ్యంలోనే మధ్యాహ్నం వరకు కాంగ్రెస్ నాయకుల కోసం ఏలేటీ ఎదురుచూశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. HILT పాలసీలో పారదర్శకత ఉంటే మంత్రి ఉత్తమ్ ఎందుకని చర్చకు రాలేదు? అని ప్రశ్నించారు.పాలసీ ప్ర తిప క్షాల కు అర్థం కాలేదనడం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దివాళాకోరుత నానికి నిదర్శనం అని విమర్శించారు. ప్రభుత్వ విధానంలో పారదర్శకత ఉంటే, దానిపై చర్చించేందుకు అసెంబ్లీ మీడియా పాయింటుకురమ్మని నిన్న చేసిన సవాలును మంత్రి ఉత్తమ్ ఎందుకు స్వీకరించ లేదని ప్రశ్నించారు. అంటే హిల్ట్ పాలసీలో పారదర్శకత లేదని రుజువైన ట్టే కదా అని ఆరోపించారు. హిల్ట్ పాలసీతో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడుతున్నట్లు ఆధారాలతో సహారుజువు చేయడానికి తాను సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఒకవేళ రుజువు చేయలేకపోతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, రాజకీయ సన్యాసం తీసుకుంటానని సంచలన వ్యాఖ్యలు చేశారు. తను రుజువు చేసినట్లయితే.. కాంగ్రెస్ ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి, మంత్రులు రాజకీయ సన్యాసం తీసుకోవడానికి సిద్ధమా అని సవాల్ విసిరారు.

# తెలంగాణ సాధించిన మహాత్ముడు కేసీఆర్

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** కేసీఆర్ అనే మూడు అక్షరాలు లేకపోతే ఇవాళ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రమే లేదని బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఇవాళ హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో జరిగిన దీక్షా దివస్ వేడుకల్లో ఆయన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, పార్టీ నేతలు, శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి, జయశంకర్ సార్ కు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ... నేటి పీసీసీ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉద్యమ కాలంలో ఎక్కడున్నాడో ఎవరికీ తెలియదని ఎప్పుడూ కామెంట్ చేసేవారు. ఇవాళ తెలంగాణ ఉద్యమం గురించి, కేసీఆర్ దీక్ష గురించి అడ్డగోలుగా మాట్లాడుతున్నాడని ఆయన ఫైర్ అయ్యారు.

**హీరోలు మౌనంగా ఉంటే.. విలన్లు రెచ్చిపోతారు**

అటు కేంద్రంలో... ఇటు రాష్ట్రంలో అప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీనే స్వయంగా తెలంగాణ ఏర్పాటు ప్రకటన చేస్తూ కేసీఆర్ గారి ప్రాణం ముఖ్యమని, దీక్ష విరమించాలని వేడుకున్న విషయాన్ని కాంగ్రెస్ నేతలు గుర్తు తెచ్చుకోవాలన్నారు. కేసీఆర్ అనే మూడు అక్షరాలు లేకుంటే తెలంగాణ లేదన్నది సత్యమని అన్నారు. తెలంగాణ ఏర్పాటు కోసం కేసీఆర్ చేసిన దీక్షను తక్కువ చేసి అవమానకరంగా మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. హీరోలు మౌనంగా ఉంటే విలన్లు కూడా మేమే హీరోలమని ఫోజులు కొడతారని ధ్వజమెత్తారు. అందుకే ఉద్యమంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరూ ఆనాటి ఉద్యమ ఘట్టాలను, దీక్షా దివస్ ప్రాధాన్యతను మరోసారి ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.

**పోరాట వీరులు ఓ వైపు.. బానిసలు ఓ వైపు**

తెలంగాణ ఏర్పాటు తర్వాత సోనియాగాంధీకి ధన్యవాదాలు చెప్పిన సంస్కారం మాదని... సీఎం రేవంత్ రెడ్డిలా ఏనాడూ తెలంగాణ బలిదేవత సోనియాగాంధీ అని తాము అనలేదన్నారు. మమ్మల్ని అవమానిస్తే ఊరుకుంటాం కానీ, తెలంగాణను, తెలంగాణ ఉద్యమాన్ని అవమానిస్తే ఊరుకోమని వార్నింగ్ ఇచ్చారు. 60 సంవత్సరాల సుదీర్ఘ కాలంలో ప్రతిసారీ తెలంగాణను ముంచింది కాంగ్రెస్ పార్టీనేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. 1950 నుంచి 2025 వరకు తెలంగాణ తొలి శత్రువు, విలన్ ఆ పార్టీనేనని అన్నారు. దమ్ముంటే తమ పార్టీ నుంచి చేర్చుకున్న 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేసి ఎన్నికలకు రావాలని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు. తెలంగాణ ప్రజలు ఉద్యమాల కోసం, ప్రజల కోసం నిలబడిన వీరులు ఒకవైపు... 60 ఏళ్ల పాటు బానిసలుగా ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మరోవైపని అన్నారు. తల్లి తెలంగాణను తీసివేసి కాంగ్రెస్ బొమ్మను పెట్టుకున్నది కాంగ్రెస్ బానిసలేనని అన్నారు. సచివాలయం ముందున్న రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తీసి తల్లి తెలంగాణ విగ్రహాన్ని బదులుగా పెడతామని స్టేట్ మెంట్ ఇచ్చారు. ఈ దీక్షా దివస్ సందర్భంగా తెలంగాణ ఉద్యమాన్ని, అమరవీరుల త్యాగాలను, ప్రజల పోరాట పటిమను గుర్తుచేసుకుని మరోసారి పునరంకితం కావాల్సిన అవసరం ఉందని కేటీఆర్ అన్నారు.

# జంపింగ్ పాలిటిక్స్ వర్కౌట్ కాదు

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** తెలంగాణలో ప్రస్తుతం జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పోటీ చేయాలని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. యూత్ నాయకులు గ్రౌండ్ లో పని చేస్తేనే గుర్తింపు ఉంటుంది గ్రామాలలో పనిచేస్తే ప్రజల నాడీ తెలుస్తుందని అందువల్ల సర్పంచ్ ఎన్నికలతో పాటు ఆ తర్వాత రాబోయే ఎంపీపీ, జడ్పీటీసీ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ నేతలు పోటీలో ఉండాలన్నారు. ఇవాళ గాంధీ భవన్ లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివచరణ్ రెడ్డి అధ్యక్షతన యువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్ఎస్ యూఐ , యూత్ కాంగ్రెస్ లో పని చేసిన వారికి పార్టీలో మంచి భవిష్యత్ ఉంటుందని ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో ఉన్నత స్థాయిలో ఉన్న అనేక మంది నాయకులు గతంలో ఎన్ఎస్ యూఐలో పని చేసినవారేనన్నారు. యూత్ కాంగ్రెస్ లో పని చేసిన నాయకులకు కార్పోరేషన్ చైర్మన్ లు, డీసీసీ అధ్యక్షులు అయ్యారని ఇలాంటి అవకాశాలు కాంగ్రెస్ పార్టీలోనే సాధ్యం అవుతుందన్నారు.

**జంపింగ్ పాలిటిక్స్ వర్కౌట్ కాదు:**

మీరంతా పార్టీకి భవిష్యత్ అని పార్టీలో మీలాంటి యువత ఉంటేనే ఒక నాణ్యమైన నాయకత్వం వస్తుందన్నారు. జంప్ పాలిటిక్స్ చేస్తే కొంత కాలం బాగుంటుందని లాంగ్ పాలిటిక్స్ లో అది సక్సెస్ ను ఇవ్వదన్నారు. రాహుల్ గాంధీ ఎన్ఎస్ యూఐ, యూత్ కాంగ్రెస్ లు అంటే చాలా ఇష్టపడుతారని మీరు భవిష్యత్ లో మరింత మంచి అవకాశాలు సాధించాలని ఆకాంక్షించారు. కష్టపడితే మంచి భవిష్యత్ ఉంటుందని యూత్ కాంగ్రెస్ ను మరింత బలోపేతం చేయాలని సూచించారు. మీకు మంచి భవిష్యత్ ఉందని రాబోయే రోజుల్లో మీకు ఇంకా మంచి పదవులు వస్తాయని చెప్పారు.

# రెయిన్‌బో మెడోస్ స్కామ్..!

- సంగారెడ్డి జిల్లా కిష్టారెడ్డిపేటలో రియల్ మోసం
- రెయిన్ బో మెడోస్ నిర్మాణ సంస్థ కుచ్చుటోపీ
- ప్రభుత్వ భూమిలో విల్లాలు కట్టి విక్రయం
- 40 విల్లాలు ప్రభుత్వ భూమిలో నిర్మించినట్లు అధికారుల గుర్తింపు
- న్యాయం చేయాలంటూ బాధితుల ఆందోళన.

**సంగారెడ్డి,ఫ్లాష్ ఇండియా :** సంగారెడ్డి జిల్లాలోని కిష్టారెడ్డిపేటలో రెయిన్ బో మెడోస్ నిర్మాణ సంస్థ పాల్పడిన అతిపెద్ద రియల్ ఎస్టేట్ మోసం తాజాగా వెలుగు చూసింది. హెచ్ ఎండీఏ ఆమోదించిన లేఅవుట్ గా నమ్మించి, పలు సర్వే నంబర్లలో ఏకంగా 40 విల్లాలను అక్రమంగా నిర్మించి అమాయక ప్రజలకు విక్రయించారు. ఇటీవల రెవెన్యూ అధికారుల సర్వేలో ఈ విల్లాలన్నీ సర్వే నంబర్లు 198, 199, 204, 208, 210లలోని ప్రభుత్వ భూమిలో ఉన్నట్లు నిర్ధారణ కావడంతో, కొనుగోలుదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ విల్లాల కోసం ఒక్కో కుటుంబం రూ. 90 లక్షల నుంచి రూ. 1.1 కోటి వరకు వెచ్చించింది. మొత్తంగా, బాధితులు సుమారు రూ. 40 కోట్లకు పైగా పెట్టుబడిని నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. ఈ మోసం వెలుగులోకి రాగానే, తమకు న్యాయం చేయాలంటూ బాధితులు ఆందోళనకు దిగారు. గతంలోనే కొందరు బాధితులు అనుమానం వ్యక్తం చేసినప్పుడు, ఆ భూమి ప్రభుత్వానిదని తేలితే తాము తీసుకున్న డబ్బు మొత్తాన్ని తిరిగి చెల్లిస్తామని రెయిన్ బో మెడోస్ సంస్థ లిఖిత పూర్వక ఒప్పందం (MOU) ఇచ్చింది. అయితే, ఇప్పుడు అది ప్రభుత్వ స్థలం అని నిర్ధారణ కావడంతో, నిర్మాణ సంస్థ స్పందించకుండా ముఖం చాటేయడంతో బాధితులు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు.తమ ఇళ్లు ప్రభుత్వ భూమిలో ఉన్నట్లు తేలడంతో, హెచ్ ఎండీఏ, ఎంఆర్ఓ, ఆర్ డిఓ వంటి ప్రభుత్వ వ్యవస్థలు ప్రభుత్వ భూమిని తనిఖీ చేయకుండా ఈ నిర్మాణాలకు ఎలా అనుమతి ఇచ్చాయని బాధితులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంస్థ తమను మోసం చేసిందని ఆరోపిస్తూ, సంస్థ భాగస్వాములైన ఇంటూరి నాగేశ్వరరావు, ఇంటూరి ప్రసాద్, ఎన్.వి. నరసింహారావులపై క్రిమినల్ కేసు నమోదు చేసి, తమకు అయిన నష్టాన్ని పూర్తిగా తిరిగి ఇప్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం, బాధితులు అమీన్ పూర్ పోలీసులను ఆశ్రయించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ వ్యవహారంపై అధికార యంత్రాంగం ఎలా స్పందిస్తుందో, బాధితులకు న్యాయం జరుగుతుందో లేదో తెలియాల్సి ఉంది.

# జర్నలిస్టులకు మంత్రి పొంగులేటి కీలక హామీ



**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ శనివారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసింది. హైదరాబాద్ లోని సచివాలయంలోని తన చాంబర్లో టీడబ్ల్యూజేఎఫ్ అడ్ హక్ కమిటీ కన్వీనర్ పి రాంచందర్, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య ఉపాధ్యక్షులు బి.రాజశేఖర్, పి.రాధిక, గుడిగ రఘు, కార్యదర్శి ఈ.చంద్రశేఖర్, హెచ్ యూజే అధ్యక్షులు బి.అరుణ్ కుమార్, నాయకులు అచ్చిన ప్రశాంత్ తదితరులు మంత్రిని కలిశారు. దాదాపు గంటపాటు జర్నలిస్టుల సమస్యంపై చర్చించారు. వెంటనే అక్రిడిటేషన్లు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో హెల్త్ స్కీం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఇండ్లస్థలాల విషయంలో కొత్త విధానం తీసుకురావాలని మంత్రిని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో.. ఇండ్లస్థలాల సమస్యలపై జర్నలిస్టు సంఘాలు, సీనియర్ జర్నలిస్టుతో సమావేశం నిర్వహించి పరిష్కరించాలని కోరారు.చనిపోయిన జర్నలిస్టులకు రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు. మహిళా జర్నలిస్టులకు రాత్రిపూట రవాణా సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దేశంలోని ఇతర రాష్ట్రాల మాదిరిగా..రిటైరైన జర్నలిస్టులకు పెన్షన్ విధానం అమలు చేయాలని కోరారు. రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీలు ఏర్పాటు చేయాలని, జర్నలిస్టులపై దాడులకు సంబంధించి అటాక్స్ కమిటీని నియమించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు స్పందించిన మంత్రి పొంగులేటి.. త్వరలో జర్నలిస్టుల సంఘాలతో సమావేశం నిర్వహించి సమస్యలన్నీ పరిష్కరిస్తామని ఫెడరేషన్ నాయకులకు హామీ ఇచ్చారు. అంతకుముందు సమాచార శాఖ డైరెక్టర్ కిషోర్ బాబు, అదనపు డైరెక్టర్ డీఎస్ జగన్ లను కలిసిన టి డబ్ల్యూ జే ఎఫ్ నాయకులు వినతిపత్రాలు అందజేశారు.

# ఎన్నికల బరిలో మాజీ మావోయిస్టు జ్యోతి

**శివంగలపల్లి,ఫ్లాష్ ఇండియా :** తెలంగాణలో జరుగుతున్న రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ స్థానానికి మాజీ మావోయిస్టు నేత జ్యోతి బరిలోకి దిగుతున్నారు. మావోయిస్టు పార్టీలో 19 సంవత్సరాలుగా పనిచేసి ప్రజా సమస్యల పోరాటానికి కృషి చేశానని, 2023 సంవత్సరంలో సంవత్సరంలో లొంగిపోయిన అనంతరం, గ్రామంలో ప్రజల సమస్యలపై దృష్టి సాధించినట్లు తెలిపారు. మూడేళ్ల క్రితం లొంగి పోయిన మాజీ మావోయిస్టు నేరెళ్ల జ్యోతి సర్పంచిగా పోటీ చేసేందుకు నామినేషన్ దాఖలు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా శివంగలపల్లికి చెందిన నేరెళ్ల జ్యోతి 2005లో దళ సభ్యురాలిగా చేరారు.కోనరావుపేట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠ శాలలో 2001లో పదో తరగతి చదివిన జ్యోతి.. 19 ఏళ్ల ప్రస్థానంలో జిల్లా కమిటీ సభ్యురాలి స్థాయికి చేరారు. రాష్ట్ర ప్రెస్ ఇన్ ఛార్జిగా కూడా బాధ్యతలు నిర్వహించారు. 2023లో అనారోగ్య కారణాలతో కరీంనగర్ ఎస్పీ సుబ్బారాయుడు ముందు లొంగిపోయారు. ప్రస్తుతం గ్రామంలోనే ఉంటున్న జ్యోతి పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లలో శివంగలపల్లి సర్పంచ్ స్థానాన్ని బీసీ మహిళకు కేటాయించారు. ప్రజాసేవ చేసే అవకాశం కోసం సర్పంచి పోటీలో నిల బడినట్లు జ్యోతి తెలిపారు.


# పవన్ కళ్యాణ్ క్షమాపణ చెప్పాలి

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** ఇటీవల జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మొంథా తుఫాను కారణంగా ధ్వంసమైన కోనసీమ జిల్లాలోని కొబ్బరి తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ దిష్టి తగిలి కోనసీమకు ఇలా జరిగిందంటూ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర చర్చకు దారి తీశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. పవన్ కళ్యాణ్ వెంటనే క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి డిమాండ్ చేశారు.పవన్ కళ్యాణ్ "తెలంగాణ వాళ్ల దిష్టి తగలడం వల్లే కోనసీమలో కొబ్బరి చెట్లు నాశనం అయ్యాయి" అంటూ చేసిన వ్యాఖ్యలను అనిరుధ్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. "మా దిష్టి తగిలితే అసలు పవన్ కళ్యాణ్ గెలిచేవాడా?" అని ఆయన ప్రశ్నించారు. అలాగే "మేము వాళ్లు బాగుండకూడదు అని నిజంగానే అనుకుంటే, హైదరాబాద్ లో వాళ్లు ఉండగలుగుతారా?" అని అనిరుధ్ రెడ్డి ప్రశ్నించారు. హైదరాబాద్ లో నివాసం ఉంటూ, ఇక్కడి వనరులను వాడుకుంటూ, ఇక్కడే సినిమాలు విడుదల చేస్తూ, తెలంగాణ ప్రజలపై నిందలు వేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు."వాళ్లలాగా మేము ఒకరి కాళ్లు పట్టుకోలేం, లంచాలు ఇచ్చి పని చేసుకోలేం" అని పేర్కొంటూ పవన్ కళ్యాణ్ పార్టీ తీరును పరోక్షంగా విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వంపై ఆరోపణలు చేసే ఒకసారి ఆలోచించుకోవాలని.. తప్పు చేసిన వారిని తాను పక్కాగా టార్గెట్ చేస్తానని అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ రకమైన వ్యాఖ్యలు సరికాదని, ఇలా మాట్లాడితే ఊరుకునేది లేదని అనిరుధ్ రెడ్డి హెచ్చరించారు. రాష్ట్రాల మధ్య, ప్రజల మధ్య విద్వేషాలను పెంచేలా మాట్లాడినందుకు పవన్ కళ్యాణ్ తక్షణమే తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి డిమాండ్ చేశారు.




# గవర్నర్ల వ్యవస్థపై గందరగోళం..!

'ప్రతి రాష్ట్రానికీ గవర్నర్ తో కూడిన శాసన వ్యవస్థ ఉండవలెను..' అని రాజ్యాంగ అధికరణ 168 ప్రారంభమవుతుంది. ఆ శాసన వ్యవస్థలో శాసనసభ, శాసన మండలి ఉండవచ్చు లేదా ఒకే శాసనసభ ఉండవచ్చు. అసలు రాష్ట్ర శాసన వ్యవస్థలో గవర్నర్ ఉనికి అనవసరమనేది నా సునిశ్చిత అభిప్రాయం. ప్రజలు ఎన్నుకోని రాజ్యాంగ అధికారి ఎన్నికైన ప్రజాప్రతినిధులతో కూడిన శాసనసభలో ఎందుకు భాగంగా ఉండాలి? శాసనసభ లేదా ఉభయ సభల నుద్దేశించి ప్రసంగించడం తదితర లాంఛనప్రాయమైన విధులను రాష్ట్ర శాసనవ్యవస్థలో భాగంగా కాకుండానే నిర్వహించవచ్చు. శాసన వ్యవస్థ సంబంధిత తన విధులను ఇంగ్లాండ్ రాజు ఇలానే నిర్వర్తిస్తారు కదా.శాసన వ్యవస్థలో గవర్నర్ నిర్వర్తించే నిజమైన పాత్ర బిల్లులకు అనుమతి మంజూరు చేయడమే. ఒక బిల్లు చట్టంగా రూపొందే ప్రక్రియను పూర్తి చేయడంలో గవర్నర్ ఆమోదం పొందడమనేది చాలా ముఖ్యమైన విషయం. శాసన వ్యవస్థ రాజ్యాంగ పరిమితులను అతిక్రమించకుండా ఉండేందుకు బిల్లులకు అనుమతి నివ్వడం లేదా తిరస్కరించే అధికారాలను ఒక వ్యక్తికి అప్పగించడమనేది తప్పనిసరి.అధికరణ 216 ఇలా పేర్కొన్నది: 'శాసనసభ, శాసన మండలి ఉన్నచో ఉభయసభలచే ఆమోదింపబడిన బిల్లును గవర్నర్ సమ్మతి కొరకు పంపవలెను. గవర్నర్ సమ్మతించినచో తన సమ్మతిని, సమ్మతించక నిలుపు చేసినచో నిలుపుదలనూ, ఒకవేళ రాష్ట్రపతి సమ్మతికి నివేదించుచున్న యెడల ఆ విషయాన్ని గవర్నర్ ప్రకటించవలెను. సమ్మతిని నిలుపుచేసినచో ఆ బిల్లును శాసనసభకు పునర్విచారణ చేయమని కోరుతూ ఒక సందేశమును పంపవలెను'. ఈ అధికరణ ఇంకా ఇలా పేర్కొంది: 'గవర్నర్ సందేశానుసారం రాష్ట్ర శాసనసభ మరొకసారి చర్చను జరిపి గవర్నర్ సూచించిన మార్పులను అంగీకరిస్తే బిల్లులో వాటిని చేర్చి, గవర్నర్ సందేశాన్ని తిరస్కరించిన యెడల ఆ బిల్లును యథాతథంగా రాష్ట్ర శాసనసభ గవర్నర్‌కు తిరిగి బిల్లును పంపిన దానికి గవర్నర్ విధిగా సమ్మతిని ఇవ్వవలెను'. ఇది శాసన వ్యవస్థపై ఆరోగ్యకరమైన నియంత్రణ. అంతేగాని శాసననిర్మాణ ప్రక్రియలో ఉపద్రవాన్ని సృష్టించడానికి లైసెన్స్ ఎంతమాత్రం కాదు.అయితే గవర్నర్లు చేస్తున్నదేమిటి? ముఖ్యంగా ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో గవర్నర్లు అధికరణ 200 కింద తమకు లభించిన అధికారాలను దుర్వినియోగం చేస్తున్నారు. శాసనసభ తన ఆమోదానికి పంపిన బిల్లులను తమ ఇష్టానుసారం నిలిపివేసేందుకు లైసెన్స్‌గా పరిగణిస్తున్నారు. ఈ భావనతోనే వారు పాకెట్ వీటోను ప్రయోగిస్తున్నారు. మరింత స్పష్టంగా చెప్పాలంటే జవాబుదారీతనం లేకుండా శాసనప్రక్రియను అడ్డుకుంటున్నారు. బిల్లులపై నిర్ణయం తీసుకోవడంలో జాప్యం చేస్తున్నారు. బిల్లులను ఆమోదించడం లేదు. అలా అని తిరస్కరించడం లేదు. శాసనసభ పునఃపరిశీలనకూ పంపడం లేదు. రాష్ట్రపతి పరిశీలనకు సత్వరమే నివేదించడం లేదు. పాకెట్ వీటో అనేది ఒక నికార్సయిన దురుద్దేశం. శాసనసభ ఆమోదించిన బిల్లు రూపేణా వ్యక్తమైన ప్రజా సంకల్పాన్ని అడ్డుకోవడమే పాకెట్ వీటో లక్ష్యంగా ఉన్నది. మరింత ముఖ్యమైన విషయమేమిటంటే పాకెట్ వీటోకు భారత రాజ్యాంగంలో అనుమతి లేదు.ఒక బిల్లును గవర్నర్‌కు నివేదించినప్పుడు ఆయన దానిని ఆమోదించాలి లేదా తిరస్కరించాలి లేదా సాధ్యమైనంత త్వరగా శాసనసభ పునఃపరిశీలనకు పంపాలి లేదా రాష్ట్రపతి పరిశీలనకు నివేదించాలని సుప్రీం కోర్టు ద్విసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది. 'పాకెట్ వీటో' రాజ్యాంగ విరుద్ధమని ఆ ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ నిర్ణయాలను ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఆమోదించింది. అయితే కొన్ని అంశాలపై ఈ రెండు ధర్మాసనాలూ విభేదించాయి. అయితే సామాన్య పౌరులు ఆందోళన చెందవలసినవి కావు. వాటిపై చర్చను న్యాయశాస్త్ర పండితులకు వదిలేద్దాం.శాసనసభ తనకు నివేదించిన బిల్లులపై నిర్ణయం తీసుకునేందుకు గవర్నర్లకు నిర్దేశించిన కాలపరిమితి విషయమై సుప్రీంకోర్టు ధర్మాసనాల భిన్న దృక్కోణాలు సామాన్య పౌరులను కలవరపెడుతున్నాయి. ఇద్దరు సభ్యుల ధర్మాసనం కఠినమైన కాలపరిమితిని నిర్దేశించింది. ఆ గడువు తప్పనిసరి అని సూచించింది. విస్తృత ధర్మాసనం అందుకు అభ్యంతరం చెప్పింది. ఆ నిర్ణయాన్ని త్రోసిపుచ్చింది. 'రాజ్యాంగ అధికారులు తమ విధులను నిర్వర్తించడంలో సర్దుకుపోయే స్వభావాన్ని ప్రదర్శించాలని' సూచించింది. ఎటువంటి కాలపరిమితిని నిర్దేశించలేదు. ఇది రాజ్యాంగ చట్రంలో పొందుపరిచిన స్వాభావిక సరళత, విచక్షణను సూచిస్తుంది. సమాఖ్య ప్రజాస్వామ్య వ్యవస్థలో మారుతున్న విభిన్న సందర్భాలు, పరిస్థితులకు అనుగుణంగా శాసన నిర్మాణంలో సమతుల్యతను సాధించవలసిన అవసరమున్నదని ఐదుగురు సభ్యుల ధర్మాసనం స్పష్టం చేసింది. శాసన నిర్మాణంలో పాటించవలసిన ఈ సూత్రాలు సైద్ధాంతికంగా, రాజ్యాంగబద్ధంగా విమర్శాతీతమైనవి. అయితే డాక్టర్ అంబేడ్కర్ హెచ్చరికను కూడా సుప్రీంకోర్టు పరిగణనలోకి తప్పక తీసుకోవాలి. భారత రాజ్యాంగ సభ ముగింపు సమావేశం (25 నవంబర్ 1949)లో అంబేడ్కర్ ప్రసంగిస్తూ భారత ప్రజాస్వామ్య గమనం విషయమై కొన్ని సూచనాత్మక హెచ్చరికలు చేశారు: 'మన రాజ్యాంగ చట్టంలోని సుగుణాల గురించి నేను ప్రస్తావించను. ఎందుకంటే, రాజ్యాంగం ఎంత చక్కటిదయినప్పటికీ, దాన్ని పనిచేయించే పెద్దమనుషులు సరైనవారు కాకపోతే అది చెడ్డదే అవుతుంది. రాజ్యాంగం ఎంత చెడ్డదయినప్పటికీ దాన్ని పనిచేయించే పెద్ద మనుషులు మంచివారయితే, అది మంచిదే అవుతుంది. రాజ్యాంగ చట్ట స్వభావం మీదనే రాజ్యాంగం పని చేయడం ఆధారపడి లేదు. శాసనసభ, కార్యనిర్వాహక మండలి, న్యాయవ్యవస్థ లాంటి రాజ్యవ్యవస్థ విభాగాలను మాత్రమే రాజ్యాంగం అందించగలదు. ఆ రాజ్యవ్యవస్థ విభాగాలు పనిచేయటం ప్రజలు, వారి ఆకాంక్షలు, రాజకీయాల నిర్వహణా పరికరాలుగా వారు ఏర్పరచుకున్న రాజకీయ పక్షాలపై ఆధారపడి ఉంటుంది. భారత ప్రజలు, వారి పార్టీలు ఎలా ప్రవర్తిస్తాయో ఎవరు చెప్పగలరు? తమ ప్రయోజనాల సాధనకు వారు రాజ్యాంగ పద్ధతులు అనుసరిస్తారో, లేక వాటిని సాధించటానికి విప్లవ పద్ధతులను ఎంచుకుంటారో ఎవరికి తెలుసు?'ఇప్పుడు గవర్నర్ పదవులలో ఉన్న 'పెద్ద మనుషులు' అందరూ సరైనవారు కాదని నిశ్చితంగా చెప్పవచ్చు. మరి వారు ఎలాంటివారు అన్న విషయమై ఒక నిర్ణయానికి రావడాన్ని పాఠకులకే వదిలివేస్తున్నాను. వారు ఏమి చేస్తున్నారు, ఏమి చేయడం లేదనేది భారత ప్రజలకు బాగా తెలుసు. ఒక శాసనసభ ఆమోదించిన బిల్లు చట్టం కాకుండా నెలల తరబడి నిలిపివేస్తున్న గవర్నర్లు చాలా మంది ఉన్నారు. ఫలితంగా రాజ్యాంగం పనిచేయడం లేదు. అది శిథిలమవుతోంది. ప్రజల సంకల్పం నెరవేరడం లేదు.రాజ్యాంగ సమతౌల్యతను శాసన వ్యవస్థకు వ్యతిరేకంగా వినియోగించిన గవర్నర్ల ఉదంతాలు (ముఖ్యంగా ప్రతిపక్షాల పాలనలో ఉన్న జార్ఖండ్, కర్ణాటక, కేరళ, పంజాబ్, తమిళనాడు, పశ్చిమ బెంగాల్) సర్వోన్నత న్యాయస్థానం ఎదుట ఉన్నాయి. ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఆ సమతౌల్యతను సాధికారంగా, విశ్వసనీయంగా పునరుద్ధరించగలదని ఆశించడం జరిగింది. ఆ ధర్మాసనం తన విచారణలో ఉన్న సంబంధిత కేసుల పూర్వాపరాలను ప్రశస్తంగా విశ్లేషించింది. అయితే దాని తీర్పు సైద్ధాంతిక భావనలపై ఆధారపడి వాస్తవ పరిణామాలతో సంబంధంలేని ఫలితాలకు దారితీసేలా ఉన్నది. సుప్రీంకోర్టు ముందున్న వాస్తవాలే ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి.చట్టాలు యథార్థాలకు ప్రతిస్పందించాలి. న్యాయవ్యవస్థ స్వాతంత్ర్యానికి భంగం కలుగవచ్చని భావించినప్పుడు హైకోర్టు న్యాయమూర్తులను ఎంపిక చేసే అధికారాలు తనకే ఉండేలా రాజ్యాంగ అధికరణ 217కు సుప్రీంకోర్టు భాష్యం చెప్పింది. శాసనసభ ఆమోదించిన బిల్లులను సమ్మతించడం లేదా సమ్మతించకపోవడం లేదా నిలిపివేయడం లేదా రాష్ట్రపతి పరిశీలనకు పంపడంపై గవర్నర్ల అధికారాలకు సంబంధించిన అధికరణ 200 పాలనా వ్యవహారాలలో తీవ్ర సమస్యలకు దారితీస్తోంది. చట్టాల నిర్మాణంలో శాసనవ్యవస్థ సామర్థ్యమే ప్రజాస్వామ్యం, చట్టబద్ధ పాలన విశిష్టత. అయితే చట్టసభలు రూపొందించిన చట్టాలను నిర్హేతుకంగా, ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటున్న పరిస్థితులలో న్యాయ వివేకం సహాయాన్ని మాత్రమే కోరడం నిరర్థకమే అవుతుంది.



# లీకు వీరులెవరో తెలిసిందా?


## కేబినెట్ చర్చల కీలక సమాచారం బయటికి ?

తెలంగాణ సర్కార్ లో బ్లాక్ షీప్ ఎవరో తెలిసిందా? కేబినెట్ రహస్యాలు.. ముఖ్యమైన నిర్ణయాలు ముందే ప్రతిపక్షాలకు ఎలా లీక్ అవుతున్నాయో క్లారిటీ వచ్చిందా? సదరు లీకు వీరులు కేబినెట్ మంత్రులా? లేక అత్యున్నత అధికారులా? రహస్య సమాచారాన్ని వాళ్ళు ఎక్కడికి పంపుతున్నారో కూడా సర్కార్ పెద్దలకు క్లారిటీ వచ్చేసినట్టేనా?తెలంగాణ కేబినెట్ లో చర్చల సారాంశం అధికారికంగా వెల్లడించడానికంటే ముందే కొందరు ప్రతిపక్ష నాయకులకు చేరుతోందట. అంతకు మించి కాన్ఫిడెన్షియల్ అనుకున్న వివరాలు కూడా బయటికి వెళ్తుండటం ప్రభుత్వ పెద్దల్ని ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. దీంతో అసలు మనం చెప్పడానికంటే ముందే వివరాలు బయటికి ఎలా వెళ్తున్నాయన్న అంశం మీద ప్రభుత్వ పెద్దలు సీరియస్ గా దృష్టి పెట్టినట్టు తెలుస్తోంది. సాధారణంగా మంత్రివర్గ సమావేశంలో కేబినెట్ మినిస్టర్స్ , అలాగే అజెండాలో ఉన్న శాఖలకు చెందిన ఉన్నతాధికారులే ఉంటారు. అలాంటిది మంత్రివర్గ సమావేశంలో మాట్లాడుకున్న ప్రతి మాట, పూర్తి సమాచారం... పిన్ టు పిన్ బయటకు వెళ్తున్నాయట. దాంతో... అధికారులు సమాచారం చేరవేస్తున్నారా..? లేదంటే మంత్రుల్లో ఎవరైనా కోవర్టిజన్ చేస్తున్నారా..?అన్న చర్చ జరుగుతోంది ప్రభుత్వ వర్గాల్లో. అదే సమయంలో...ఒకవేళ ఒకరిద్దరు మంత్రులు కాస్త తేడాగా ఉన్నా...అంత ధైర్యం చేస్తారా..! వాళ్ళు చేసినా ప్రభుత్వ పెద్దలు చూస్తూ ఊరుకుంటారా అన్న ప్రశ్నలు వస్తున్నాయి. దాంతో వేళ్ళన్నీ ఉన్నతాధికారులవైపు చూపిస్తున్నట్టు తెలుస్తోంది. పాత వాసనలు పోని, అత్యుత్సాహం ప్రదర్శించే అధికారుల ప్రమేయం ఉండవచ్చన్న అనుమానాలు సైతం పెరుగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల హైదరాబాద్ లోని పరిశ్రమల భూముల కన్వర్షన్ కు సంబంధించి కీలకమైన ల్యాండ్ పాలసీ తీసుకువచ్చింది. ఇది కేబినెట్ లో చర్చించిన అంశం. దీని కోసం కేబినెట్ సబ్ కమిటీని వేసి.... ఆ నివేదిక ప్రకారం ఓ విధానాన్ని రూపొందించింది. ఐతే.. అందుకు సంబంధించి పూర్తి స్థాయి ప్రభుత్వ ఉత్తర్వులు రాకముందే.. విషయం అంతా ప్రతిపక్ష పార్టీలకు చేరిపోయింది.దాని ఆధారంగా సర్కార్ ను ఇరుకున పెట్టే ప్రయత్నం చేశారు విపక్ష నాయకులు. పాలసీ రూపకల్పనలో ప్రభుత్వం ఉద్దేశ్యం ఒకటైతే.... దాన్ని విస్మరించి ప్రతిపక్షం వ్యవహారం మొత్తాన్ని తనకు అనుకూలంగా మలుచుకుని ప్రభుత్వం పై దండయాత్రకు దిగింది. పైగా... కేబినెట్ మీటింగ్ లో చర్చించిన వెంటనే వివరాలు పూర్తిస్థాయిలో బయటికి రావడంతో సర్కార్ ముఖ్యులు షాకయ్యారట. అలాగే.... అంతకు మించి అసలు కేబినెట్ సబ్ కమిటీ పూర్తి స్థాయిలో నివేదిక ఇవ్వకముందే...సమాచారం అంతా లీకైంది. దాంతో ఆ లీకు వీరులు ఎవరనే దానిపై ప్రభుత్వం ఫోకస్ చేసినట్టు కనిపించింది. మేటర్ సీరియస్ అని, విచారణ జరుపుతామని మంత్రి శ్రీధర్ బాబు డైరెక్ట్ గానే చెప్పేశారు. అలా.. మంత్రి ప్రకటన తర్వాత అంతా అలర్ట్ మోడ్ లోకి వచ్చేసినట్టు చెప్పుకుంటున్నారు.ఆ తర్వాతే ప్రభుత్వంలో అంతర్గతంగా జరిగే వ్యవహారాలను బయటకు చేరవేసింది ఎవరన్న చర్చలు గట్టిగా జరుగుతున్నాయి. కేబినెట్ మంత్రులు సమాచారాన్ని బయటకు ఇచ్చారా..? లేదంటే అధికారులు ఇచ్చారా అనే అనుమానాల నడుమ రెండో కేటగిరీవైపే అనుమానపు చూపులు పెరుగుతున్నాయట. ప్రత్యేకించి ఇండస్ట్రియల్ ల్యాండ్ పాలసీ సమాచారం మొత్తం పరిశ్రమల శాఖ అధికారుల నుంచే లీక్ అయ్యిందన్న మాటలు గట్టిగా వినిపిస్తున్నాయి. గత బీఆర్ ఎస్ ప్రభుత్వానికి బాగా దగ్గరగా ఉన్న అధికారులే ఈ పని చేసి ఉంటారన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఒకవేళ వాళ్ళు పాత స్వామి భక్తితో లీక్ చేసినా...అవతలి వాళ్ళకు కూడా సరైన సమాచారం ఇవ్వకుండా.. ప్రభుత్వాన్ని మరింత ఇరుకున పెట్టారన్న అభిప్రాయం సైతం ఉందట. గతంలో కూడా అధికారుల నుంచే ఇలాంటి లీకులు వచ్చాయన్న చర్చలు నడుస్తున్నాయి.మంత్రి శ్రీధర్ బాబు చెప్పినట్టు పూర్తి స్థాయి ఎంక్వైరీ జరిపి దోషుల్ని తేల్చినా... వివరాలు మాత్రం బయటకు చెప్పే అవకాశం లేదు. కానీ... వాళ్ళు ఎవరో ప్రభుత్వానికి తెలిసిపోయింది కాబట్టి పద్ధతి మార్చుకోమని వార్నింగ్స్ ఇవ్వడం, మీటింగ్స్ జరిగేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవడం లాంటివి ఉండవచ్చంటున్నారు. కేబినెట్ సబ్ కమిటీలో కూడా అందరూ సీనియర్ మంత్రులే కావడంతో అక్కడ నుండి లీక్ అయ్యే అవకాశం కూడా లేదని, ఫోవరాల్ గా అధికార వర్గాల నుంచే కీలక సమాచారం ప్రతిపక్షాలకు వెళ్తోందన్నది క్లియర్ అన్నది సెక్రటేరియెట్ టాక్.

# ఐఏఎస్ లను హడలెత్తిస్తున్న జిల్లా..?

కలెక్టర్ అంటే జిల్లాకు సుప్రీమ్ . అధికార యంత్రాంగాన్ని పరుగులు పెట్టిస్తూ.... ఏ చిన్నా తేడా వచ్చినా హడలెత్తించిన ఐఏఎస్ ఆఫీసర్స్ ఇప్పుడు ఆ జిల్లా పేరు చెబితేనే హడలి పోతున్నారట. కావాలంటే పనిష్మెంట్ కింద లూప్ లైన్ లో వేయండిగానీ... ఆ జిల్లాకు మాత్రం కలెక్టర్ గా వద్దని అంటున్నారట. ఐఏఎస్ లనే అల్లల్లాడిస్తున్న ఆ జిల్లా ఏది? అక్కడున్న ప్రత్యేక పరిస్థితులు ఏంటి? రాజన్న సిరిసిల్ల జిల్లా ఇప్పుడు తెలంగాణ వ్యాప్తంగా బ్యూరోక్రాట్స్ లో హాట్ టాపిక్ అయింది. రాష్ట్రంలోనే అతి చిన్నదైన ఈ జిల్లాకు కలెక్టర్ గా వెళ్లాలంటేనే వణికిపోతున్నారట ఐఏఎస్ అధికారులు. రాజకీయ వత్తిళ్లు, కోర్ట్ నోటీసుల్లాంటి వ్యవహారాలతో... లూప్ లైన్లో ఉన్నా ఫర్లేదుగానీ... ఇక్కడ మాత్రం పని చేయలేమన్న భావనలో ఉన్నారట సివిల్ సర్వీసెస్ అధికారులు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ నియోజకవర్గంలోనే జిల్లా కేంద్రం కూడా ఉంది. మరోవైపు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యేగా ఉన్న వేములవాడ కూడా ఈ జిల్లాలోనిదే. దీంతో...అటు బీఆర్ఎస్, ఇటు అధికార నుంచి ఒత్తిళ్లు ఓ రేంజ్ లో ఉన్నాయట. గతంలో సిరిసిల్ల కలెక్టర్ గా పనిచేసిన సందీప్ కుమార్ ఝా రాజకీయాలను పట్టించుకోకుండా తనదైన శైలిలో పనిచేయడం అప్పుడు సంచలనమైంది. బీఆర్ ఎస్ నేతల భూ కబ్జాలపై కొరడా ఝుళిపించి వార్తల్లో నిలిచారాయన.తన మాటను ఖాతరు చేయకపోవడంతో కలెక్టర్ తీరుపై పలుమార్లు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు లోకల్ ఎమ్మెల్యే, బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ . కలెక్టర్ కాదు, కాంగ్రెస్ కార్యకర్త అని... కాంగ్రెస్ కండువా వేసుకుని కుర్చీలో కూర్చోండని నేరుగా విమర్శలు చేశారు కేటీఆర్... బీఆర్ఎస్ నేతలను ముప్పు తిప్పలు పెట్టిన సందీప్ కుమార్ ఝా అదే దూకుడు అధికార పార్టీతోనూ కొనసాగించారనే టాక్ నడించింది... ఆ తర్వాత కొన్ని వివాదస్పద నిర్ణయాలు తీసుకోవడంతో ఎంత క్రేజ్ వచ్చిందో... అంతలా పడిపోయింది ఇమేజ్ . నష్ట పరిహారం విషయంలో ఓ మహిళను ఇబ్బంది పెట్టారంటూ కలెక్టర్ ను హైకోర్టుకు పిలిచి సాయంత్రం వరకు నిల్చోబెట్టడం అప్పట్లో సంచలనం సృష్టించింది. ఇక నెలన్నర క్రితం జరిగిన ఐఏఎస్ ల బదిలీల్లో ఆయన్ని ట్రాన్స్ ఫర్ చేసి సెక్రటేరియట్ లో పనిచేస్తున్న స్పెషల్ సెక్రటరీ హరితను సిరిసిల్ల కలెక్టర్ గా నియమించారు. ఆమె కూడా... బాధ్యతలు తీసుకున్న కొద్ది రోజులకే లీవ్ లో వెళ్లిపోయారు. చైల్డ్ కేర్ కింద దాదాపు నెల నుంచి సెలవులోనే ఉన్నారు హరిత. దాంతో ఆమె స్థానంలో సిద్దిపేట అడిషనల్ కలెక్టర్ గా ఉన్న గరిమా అగర్వాల్ ను ఇంచార్జ్ కలెక్టర్ గా నియమించింది ప్రభుత్వం. అయితే కలెక్టర్ గా వచ్చి చార్జ్ తీసుకున్న కొద్దిరోజుల వ్యవధిలోనే హరిత లీవ్ లో వెళ్లడం వెనక కారణాలు ఏంటన్నది మాత్రం సందేహాస్పదంగానే ఉంది. పేరుకు చైల్డ్ కేర్ లీవ్ అయినా... అసలు విషయం మాత్రం వేరే ఉందని అనుమానిస్తున్నారు. వచ్చీ రాగానే కొన్ని విషయాలు హరితకు చికాకు కలిగించాయట.ఛార్జ్ తీసుకున్న రోజుల వ్యవధిలోనే హైకోర్టు నుంచి పిలుపు రావడంతో బాగా నొచ్చుకున్నట్టు తెలిసింది. అటు అధికార పార్టీ నేతల ఒత్తిళ్లు, ఇటు అదను కోసం వేచి చూస్తున్న బీఆర్ఎస్ నేతల కారణంగా ఏ పనిచేయాలో అర్థంకాని గందరగోళం, ఏ నిర్ణయం తీసుకుంటే.. ఎట్నుంచి సమస్యలు ముంచుకొస్తాయోనన్న ఆందోళనతో హరిత లీవ్ పెట్టి ఉంటారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. పైగా... స్పెషల్ సెక్రటరీ క్యాడర్ లో ఉన్న తనను తిరిగి జిల్లా కలెక్టర్ గా పంపించడంతో ఇబ్బందిగా ఫీలయ్యారనే ప్రచారం కూడా ఉంది. తనను ట్రాన్స్ ఫర్ చేస్తున్న సమయంలోనే... సిరిసిల్లకు కాకుండా వేరే జిల్లాకు పంపమని కోరినట్టు సమాచారం. ప్రస్తుతానికైతే వెళ్లండి... కొన్ని నెలల తర్వాత చూద్దామని అప్పుడే ఉన్నతాధికారులు చెప్పినట్టు తెలిసింది. అలా అయిష్టంగానే వచ్చిన హరితకు స్థానిక పరిస్థితులు కూడా ఏమాత్రం అనుకూలంగా లేకపోవడంతో లీవ్ ఇట్ అనుకుని సెలవులో వెళ్లారనే మాటలు వినిపిస్తున్నాయి. దీంతో... ప్రస్తుతం ఇన్ఛార్జ్ గా ఉన్న గరిమా అగర్వాల్ కే పూర్తిస్థాయి బాధ్యతలు ఇస్తారనే ప్రచారం జోరందుకుంది. అందుకు కారణాలు కూడా కనిపిస్తున్నాయి. వాస్తవానికి లీవ్ లో ఉన్న కలెక్టర్ ఈనెల 24న రీ జాయిన్ అవ్వాల్సి ఉంది. కానీ మరోసారి సెలవు పొడిగింపు కోసం దరఖాస్తు చేసుకోవడంతో మరో 20 రోజులు ఎక్స్ టెండ్ అయింది. ఆ ప్రకారం డిసెంబర్ 12 వరకు ఇంచార్జ్ కలెక్టర్ గా విధుల్లో ఉంటారు గరిమా అగర్ వాల్ . పంచాయతీ ఎన్నికలు జరుగుతున్న క్రమంలో ఐఏఎస్ ల బదిలీలు జరిగే అవకాశాలు లేకపోవడంతో సిరిసిల్ల కలెక్టర్ సెలవుల తర్వాత విధుల్లోకి వస్తారా..? మరోసారి లీవ్ పొడిగింపు కోరతారా అనేది ప్రస్తుతానికి సస్పెన్స్ .

# బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ పునరాలోచించాలి!




బీసీల హక్కుల కోసం, మండల్ ఉద్యమం తర్వాత మరోసారి సామాజిక న్యాయం కేంద్రంగా మలి మండల్ ఉద్యమం తెలంగాణ గడ్డపై రూపుదిద్దుకుంటోంది. కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టుగా బీసీలకు అన్ని రంగాల్లో 42% రిజర్వేషన్ల అమలు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో బిల్లు పెట్టి తన బాధ్యతను ప్రదర్శించుకుంది. కానీ కేంద్ర ప్రభుత్వం తన రాజకీయ ప్రయోజనాలను అన్వేషిస్తూ బీసీ బిల్లు అంశాన్ని పెడచెవిన పెడుతున్నది. బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు కావాలంటే ఉన్నవి రెండే మార్గాలు.. ఒకటి పార్లమెంట్ ద్వారా చట్టం చేసి 9వ షెడ్యూల్ లో చేర్చడం, రెండవది న్యాయస్థానాలు విధించినటువంటి 50% సీలింగ్ ని పూర్తిగా ఎత్తివేసి రాష్ట్రాలకు అధికారం ఇవ్వడం. అయితే కేంద్ర ప్రభుత్వ చొరవ లేకుండా ఇందులో ఏ ఒక్క విధానం ముందుకు వెళ్లే అవకాశం ఇప్పటికి లేదు, కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యతగా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉన్నది. రాహుల్ గాంధీ కొన్ని రోజులుగా ప్రవచి స్తున్నటువంటి ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం అమలు జరిగి తమ పార్టీ తిరిగి అధికారం చేపట్టాలంటే ఇప్పుడు వారికి అనువైన ఒకే ఒక్క యుద్ధ క్షేత్రం తెలంగాణ. వారికున్న ఏకైక ఆయుధం 42% రిజర్వేషన్లు.అటువంటి ప్రయత్నం ఏ మాత్రం చేయకుండా మొత్తం 50% లోపు రిజర్వేషన్లు అమలు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఈ నెల 22న జీవో నెం.46ను విడుదల చేసింది. హైకోర్టులో డెడికేషన్ కమిషన్ రిపోర్ట్, ఎక్సపర్ట్ కమిటీ రిపోర్ట్ ప్రాతిపదికన బలమైన వాదనలు వినిపించే అవకాశం ఉన్నప్పటికీ, కాంగ్రెస్ పాత రిజర్వేషన్ తో ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమవడం బీసీలను అవమా నించడమే.. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత అయినా కాంగ్రెస్ పునరాలోచన చేసుకుని దేశంలో సామాజిక న్యాయానికి 'తెలంగాణ మోడల్' ఆదర్శంగా చూపించాల్సిన అవసరం ఉన్నది.ఒక సమయంలో కుల గణనకు కూడా ససేమిరా అన్న కేంద్ర ప్రభుత్వం ప్రజా బాహూళ్యంలో బలంగా వినపడుతున్న అభిప్రాయానికి తలొగ్గక తప్పలేదు. ఇదే అదునుగా మెజారిటీ ప్రజల ప్రయోజనార్థం బీజేపీ కలిగించుకుని పార్లమెంట్ సమావేశాలలో 42% రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించి తెలంగాణలో అధికారానికి రూట్ క్లియర్ చేసుకోవచ్చు. ఒకవేళ ఈ పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ బీసీ బిల్లు ప్రవేశ పెట్టకపోతే ఇండియా కూటమి తరపున ప్రైవేటు బిల్లు ప్రవేశపెట్టాలి, ఇటువంటి చిత్తశుద్ధి కలిగిన ఆచరణ కాంగ్రెస్ భవిష్యత్ ఎన్నికల ఫలితాల్లో ప్రతిబింబిస్తుంది.ఇంతటి కీలక సమయంలో రాష్ట్ర మంత్రివర్గం స్థానిక సంస్థల ఎన్నికలపై తీసుకున్న పార్టీ పరమైన రిజర్వేషన్ల తొందరపాటు నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి. చట్టపరంగా ఈ రిజర్వేషన్ల అమలుతో తరతరాలుగా రాజకీయ అధికారానికి దూరంగా ఉంటున్న అనేక బీసీ కులాలకు కనీస ప్రాతినిధ్యం కల్పించాలి. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు, ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్ ఏది విడుదలైన 42% రిజర్వేషన్ల అమలుతో జరగకపోతే కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్ లో కూడా బీహార్ ఎన్నికల ఫలితాలే కొనసాగే ప్రమాదం ఉన్నది.

సంపాదకీయం పేజీలో రచనలు పంపవలసిన వాట్సప్ నంబర్ ,మెయిల్ ఐడి
9951512539
flashindia999@gmail.com

# పేదల కోసం అర్ధరాత్రైనా కోర్టులోనే కూర్చుంటా..

**ఢిల్లీ :** నిరుపేదలకు న్యాయం అందించేందుకు తాను అత్యంత ప్రాధాన్యతను ఇస్తానని.. వారి కోసం అవసరమైతే అర్ధరాత్రి వరకు అయినా కోర్టులో కూర్చుంటానని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ స్పష్టం చేశారు. జస్టిస్ జోయ్ మాల్య బాగ్చీతో కలిసి బెంచ్ లో ఉన్న సందర్భంగా శుక్రవారం రాత్రి ఆయన మాట్లాడుతూ.. తిలక్ సింగ్ డాంగి అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్ ను కొట్టివేస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తన కోర్టులో లగ్జరీ లిటిగేషన్లకు అవకాశం లేదన్నారు. అలాంటి కేసులు సాధారణంగా ధనవంతులే వేస్తారని కామెంట్ చేశారు.కోర్టులో చివరి వరసలో ఉన్న అతి చిన్న, అతి పేద వ్యక్తి కోసమే తాను ఉన్నానని అన్నారు. వారి కోసం అవసరమైతే అర్ధరాత్రి వరకు కూర్చునేందుకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తానని స్పష్టం చేశారు. కాగా, నవంబరు 24, 2025న హర్యానా హిస్సార్ జిల్లాలో మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన జస్టిస్ సూర్యకాంత్, భారత 53వ ప్రధాన న్యాయమూర్తిగా ఇటీవలే ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన 2027 ఫిబ్రవరి 9న 65 ఏళ్లు నిండి పదవీ విరమణ చేస్తారు. తాజాగా సీజేఐ సూర్యకాంత్ చేసిన ప్రకటన నేపథ్యంలో సామాన్య ప్రజలు, న్యాయవాదులు ప్రశంసలు

# పట్టించుకోని పిసిబి అధికారులు

## ఓ బడా కార్పొరేట్ ఫార్మా కంపెనీ నుండి వ్యర్థాల తరలింపు..

**చౌటుప్పల్,ఫ్లాష్ ఇండియా :** పరిశ్రమలలో విడుదల అయ్యే వ్యర్థ జలాలను ట్రీట్మెంట్ ప్లాంట్ కు తరలించి శుద్ధి చేయాలి. ఇలా శుద్ధి చేయడం ఖర్చుతో కూడుకున్న పని కావడంతో పలు ఫార్మా పరిశ్రమలు ఇష్టానుసారంగా వ్యర్థ జలాలను ఎక్కడపడితే అక్కడ వదిలేసి భూమి, నీరు కాలుష్యానికి కారణం అవుతున్నాయి. ఇలాంటి నేరాలకు పాల్పడే పరిశ్రమలపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాల్సిన పిసిబి అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. అంతేకాకుండా వ్యర్థ జలాల ట్యాంకర్లను తరలించేందుకు కూడా పీసీబీ నుండి అనుమతి తీసుకుని పరిశ్రమ నుండి తరలించాల్సిన అవసరం ఉంటుంది. కానీ ఇష్టానుసారంగా పరిశ్రమలు ట్యాంకర్లలో వ్యర్థ జలాలను నింపి నిర్మానుష్య ప్రాంతాలలో పారబోసిన సంఘటనలు యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలో కోకొల్లలు.

**అర్ధరాత్రి వైజాగ్ కు!**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రానికి అతి సమీపంలోని పేరొందిన బడా కార్పొరేట్ ఫార్మా పరిశ్రమ అర్ధరాత్రులు గుట్టు చప్పుడు కాకుండా వ్యర్థ జలాలను తరలిస్తున్నట్లు సమాచారం. నిత్యం రద్దీగా ఉండే జాతీయ రహదారి 65 వెంట సుమారు తెలంగాణలో 200 కిలోమీటర్ల పైగా ప్రయాణం చేసి వైజాగ్ కు ఈ వ్యర్థ జలాలను తరలించి సముద్రంలోకి వదిలేస్తున్నట్లు తెలుస్తుంది. రాత్రి 11 నుంచి ఒంటి గంట సమయంలోపు ఈ వ్యర్థ జలాల ట్యాంకర్లు జాతీయ రహదారి వెంట తరలిస్తున్నట్లు సమాచారం. నిబంధనలకు విరుద్ధంగా సదరు ఫార్మా పరిశ్రమ ఎన్ని అక్రమాలకు పాల్పడినా చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వాలు, అధికారులు వెనకాడుతున్నారు. స్థానికంగా పరిశ్రమ ఏర్పాటుతో పలు కుల సంఘాలు తమ వృత్తిని కోల్పోయాయి. వీటిపై రైతులు వాళ్ళ కుల సంఘాలు హైకోర్టును, జాతీయ హరిత ట్రిబ్యునల్ లను ఆశ్రయించిన సదరు పరిశ్రమకు అధికారులే వత్తాసు పలకడంతో వారికి న్యాయం జరగలేదు.

**పిసిబి అధికారుల నిఘా కరువు!..**

తెలంగాణలో జాతీయ రహదారి వెంట రెండు వందల కిలోమీటర్లు ప్రయాణించి సదరు పరిశ్రమ వ్యర్థ జలాల ట్యాంకర్ ను తరలిస్తుండడం పిసిబి అధికారుల పనితీరును తేటతెల్లం చేస్తుంది. నిత్యం రద్దీగా ఉండే జాతీయ రహదారి వెంట ప్రయాణిస్తున్న వ్యర్థ జలాల ట్యాంకర్ పై పిసిబి అధికారుల నిఘా కొరవడం వెనుక ఎవరి ప్రమేయం ఉందనే చర్చ కొనసాగుతుంది. ఇప్పటికే పరిశ్రమ కాలుష్యంతో తీవ్రంగా నష్టపోతున్న స్థానికులు ఉపాధి లేక హైదరాబాద్ బాట పడుతున్న సదరు పరిశ్రమలో మాత్రం ఉద్యోగ అవకాశాలను కల్పించారు. ఇకనైనా పిసిబి అధికారులు అర్ధరాత్రి సమయాల్లో తరలిస్తున్న వ్యర్థ జలాల ట్యాంకర్ లపై నిఘా పెంచి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పర్యావరణ ప్రేమికులు కోరుకుంటున్నారు.

# వీవీఐపీకు మూడంచెల భద్రత




**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా మహేశ్వరం, మిర్ఖాన్ పేటలో డిసెంబర్ 8, 9వ తేదీల్లో టీ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నది. ఈ సమ్మిట్ ను దావోస్ సమ్మిట్ తరహాలో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సదస్సు ద్వారా తెలంగాణ తన బ్రాండ్ ఇమేజ్ ను పెంచుకోవాలని, భవిష్యత్ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రపంచ వ్యాప్తంగా 500 కంటే ఎక్కువ పెద్ద కంపెనీలు, 2000 పైగా వ్యాపారవేత్తలు, నాయకులు, నిపుణులు ఈ సదస్సుకు హాజరవుతారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ..**

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ను ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఒక అంతర్జాతీయ సదస్సు. రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడులను ఆకర్షించడం, సాంకేతికత-ఆవిష్కరణ రంగాలలో రాష్ట్ర సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పడం ఈ సమ్మిట్ యొక్క ముఖ్య లక్ష్యాలుగా పేర్కొన్నారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే లక్ష్యంతో ఒక విజన్ డాక్యుమెంట్ ను విడుదల చేయడం ఈ సమ్మిట్ యొక్క ప్రధాన ఉద్దేశ్యం. హైదరాబాద్ నగరాన్ని భారత్ ఫ్యూచర్ సిటీగా తీర్చిద్దిందుకు ప్రణాళిక రూపొందిచే లక్ష్యంగా సమ్మిట్ సాగనుంది.

**వీవీఐపీ ప్రతినిధుల చుట్టూ భారీ భద్రత..**

గ్లోబల్ సమ్మిట్ కి పోలీసుశాఖ పటిష్ట భద్రతా ఏర్పాట్ల మధ్య భారీ బందోబస్త్ కల్పిస్తోంది. సీఎం ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్థాయిలో ఈ సమ్మిట్ నిర్వహిస్తునందున లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీసులతో పాటు స్పెషల్ బ్రాంచ్, ఇంటెలిజెన్స్, ఆక్టోపస్, గ్రేహౌండ్స్, డాగ్, బాంబ్ స్క్వాడ్స్ తో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, రాచకొండ సీపీ సుధీర్ బాబు, టీజీ ఐసీసీ ఏండి శశాంక్, మహేశ్వరం డీసీపీ నారాయణ రెడ్డి, వాటర్ వర్క్స్ ఎండీ అశోక్ రెడ్డి ట్రాఫిక్ డీసీపీలతో కలిసి సమ్మిట్ నిర్వహణ కమిటీ సభ్యులతో, వివిధ శాఖలతో సమన్వయ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సదస్సుకు సుమారు 2,500 మంది పోలీసు బలగాలు బందోబస్తు చేపట్టనున్నాయి. సమ్మిట్ కి కావాల్సిన సదుపాయాలపై, బేరక్స్, మెస్, కిచెన్, టాయిలెట్స్ వంటి మౌలిక సదుపాయల గురించి అధికారులతో చర్చించారు. వీఐపీ ప్రతినిధుల చుట్టూ మూడంచెల భద్రత ఏర్పాటు చేయనున్నారు. అలాగే ఈ ప్రాంతంలో అడుగడుగునా నిఘా పెట్టేందుకు సుమారు వెయ్యికిపైగా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం సుమారు వెయ్యి మంది ట్రాఫిక్ పోలీసులను నియమించనున్నారు. సాధారణ ప్రజలు, వాహనదారులకు రెండు రోజుల పాటు ఆయా మార్గాలలో రహదారుల మళ్లింపులు ఉంటాయని ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు.

# సొంత ఎజెండాకే సై

**వరంగల్,ఫ్లాష్ ఇండియా :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీలో నిలిచిన అభ్యర్థులు సొంత ఎజెండాకే సై అంటున్నారు. పార్టీలు మద్దతు ఇచ్చిన ఎవరికి వారే నామినేషన్లు వేస్తున్నారు. గ్రామాల్లోని మెజార్టీ వర్గాలను కూడగట్టుకొని ప్రచారానికి సిద్ధమవుతున్నారు. పార్టీల ఎజెండాను పక్కనబెట్టి గ్రామస్థాయిలో సొంత ఎజెండాను ముందుకు తీసుకువెళ్తున్నారు. కొన్ని గ్రామాల్లో అభ్యర్థులు లోపాయికారిగా ఇతర పార్టీల నేతలతో ఒప్పందం చేసుకుంటున్నారు. అన్ని వర్గాల మద్దతును కూడగడుతూ ప్రచారానికి సిద్ధమవుతున్నారు. రెండు మూడు విడతల్లో నామినేషన్లు వేసేందుకు సిద్ధమవుతున్న నేతలు కూడా తమ ఎజెండాను చెక్ చేసుకుంటున్నారు. ఈ ఎన్నికల్లో పార్టీ కన్నా సర్పంచ్ పదవే మిన్నగా భావిస్తూ పోటీ పడుతున్నారు. సర్పంచ్ గా గెలిచేందుకు నామినేషన్ వేయకముందు నుంచే భారీగా ఖర్చు చేస్తున్నారు.

**నామినేషన్ల దాఖలు..**

ఉమ్మడి జిల్లాలో గ్రామ పంచాయతీల ఎన్నికలు మొదలయ్యాయి. మొదటి విడత నోటిఫికేషన్ విడుదల కాగా వార్డులు, సర్పంచ్ ల కోసం నామినేషన్లను దాఖలు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా పరిధిలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ తో పాటు బీజేపీ తమ అభ్యర్థులను నిలబెడుతున్నాయి. ఈ ఎన్నికల్లో గ్రామాల్లో మాత్రం వాతావరణం భిన్నంగా ఉంది. ప్రధానంగా సర్పంచ్ పదవులకు పోటీ పడుతున్న వారు తమ సొంత ఎజెండాను ముందుకు తెస్తున్నారు. అన్ని సామాజిక వర్గాలను కలుస్తున్నారు. పార్టీలకు అతీతంగా గెలిచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. తాము ఏ పార్టీలో ఉన్నా సర్పంచ్ గా ఎంపికైతే అందరితో కలిసి పనిచేస్తానని హామీ ఇస్తున్నారు.

**గెలుపే లక్ష్యంగా ముందుకు..**

గెలుపుకు ప్రతి ఓటు కూడా కీలకం కావడం, ఒక పార్టీ మద్దతుతో పోటీ చేస్తే గెలిచే అవకాశాలు తక్కువగా ఉండటంతో అభ్యర్థులు సొంత ఎజెండాతో ముందుకు సాగుతున్నారు. తాము సర్పంచ్ గా ఎన్నికైతే గ్రామానికి చేస్తారో హామీ ఇస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో మొదటి విడత నామినేషన్లకు శనివారమే చివరి రోజు కావడంతో ఈ గ్రామాల పరిధిలో పోటీకి సిద్ధమవుతున్న అభ్యర్థులు మాత్రం భారీ కసరత్తును చేస్తున్నారు. తమ సామాజిక వర్గంతో పాటు ఇతర సామాజిక వర్గాల వారిని కలుస్తూ మద్దతును కూడగడుతున్నారు. ఈ ఎన్నికలు పార్టీ రహితంగా జరగడం, పార్టీ గుర్తు లేకపోవడం వారికి కలిసి వస్తుంది. అధికార కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేస్తున్న అభ్యర్థులు కూడా ప్రభుత్వం చేస్తున్న పనులను వివరిస్తూనే ప్రచారం కు సిద్ధం అవుతున్నారు.

**భారీగా ఖర్చు పెడుతున్న అభ్యర్థులు..**

ఈ ఎన్నికల్లో గెలుపు కీలకం కావడంతో అభ్యర్థులు భారీగానే ఖర్చు చేస్తున్నారు. మైనర్ గ్రామ పంచాయతీల్లో అభ్యర్థులు రూ.10 లక్షల వరకు ఖర్చు పెట్టేందుకు సిద్ధపడగా, మేజర్ గ్రామ పంచాయతీల్లో రూ.20 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు ఖర్చు పెట్టేందుకు ఏర్పాట్లను చేసుకున్నారు. అభ్యర్థులు నామినేషన్ వేసినప్పటి నుంచే ఖర్చు పెడుతున్నారు. ఎన్నికల్లో అభ్యర్థి వెంట ప్రచారానికి వచ్చే వారితో పాటు మద్దతు ఇచ్చే వారికి కూడా ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఉంది. తమకు మద్దతుగా వార్డు మెంబర్లను కూడా నిలబెట్టుకుంటూ గెలిపించేందుకు కొంత మొత్తంలో ఖర్చు చేస్తున్నారు.

**కీలకంగా మారిన మద్యం..**

ఈ ఎన్నికల్లో అభ్యర్థులకు మద్యమే కీలకంగా మారింది. పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఖర్చులు 30 నుంచి 40 శాతం మద్యానికే ఖర్చు పెట్టే పరిస్థితి ఏర్పడింది. గ్రామ పంచాయతీల పరిధిలో నామినేషన్లు వేస్తున్న అభ్యర్థులు ముందుగానే మద్యం నిల్వలను పెట్టుకుంటున్నారు. సుమారు 13 రోజుల పాటు ప్రచారం చేయవల్సి ఉండడం తో తమతో తిరిగే మద్దతు దారులకు మద్యం అందజేసేందుకు నిల్వలు చేసుకుంటున్నారు. ఒకేసారి అభ్యర్థులు మద్యం ఆర్డర్ ఇవ్వడం తో క్వాటర్ బాటిళ్లకు డిమాండ్ భారీగా పెరిగింది. మద్యం వ్యాపారులు ఈ నెల 30 వరకే అవకాశం ఉండటంతో ఎక్కువ నిల్వలు తెప్పించి పోటీ చేసే వారికి అందిస్తున్నారు.కొత్తగా లైసెన్సులు వచ్చిన వారికి డిసెంబర్ 1 నుంచి అమ్ముకునే అవకాశం ఉండటంతో వారు అదే రీతిలో ముందస్తుగానే నిల్వలు తెచ్చి ఉంచుకునే ఏర్పాట్లు చేసుకుంటున్నారు. గ్రామ పంచాయతీల్లో ప్రతి ఓటు కీలకమైనట్లే మద్యం కూడా ఎన్నికల ప్రచారంలో భాగంగా మారింది. ఎంత చిన్న అభ్యర్థి అయినా మద్యం పంపిణీ తప్పని పరిస్థితులు గా మారడంతో కొనుగోళ్లను చేస్తున్నారు. మొత్తంగా ఈ ఎన్నికలు గతంతో పోలిస్తే బాగా కాస్లీ గా మారాయి.

# అందుబాటులోకి కొత్త సేవలు

## హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు గుడ్ న్యూస్..

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** మెట్రో ప్రయాణికులకు హైదరాబాద్ మెట్రో రైల్ సంస్థ యాజమాన్యం గుడ్ న్యూస్ చెప్పింది. మెట్రో రైలులో ప్రయాణించే ప్రయాణికుల లగేజీ కష్టాలను తీర్చనుంది. ఇందుకోసం టక్కీట్ అనే సంస్థతో కలిసి పనిచేయనుంది. తొలివిడతలో కేవలం ఏడు స్టేషన్లలోనే ఈ సదుపాయం అందుబాటులోకి రానున్నట్లు తెలుస్తోంది. మెట్రోలో ప్రయాణించే వారి వద్ద హెల్మెట్లు, బ్యాగులు, ఇతర షాపింగ్ సంచులు వంటివి ఉంటుంటాయి. రద్దీగా ఉండే సమయాల్లో అయితే వీటిని మోస్తూ జర్నీ చేయడం చాలా కష్టం. ఇకపై మెట్రో ప్రయాణికులకు ఆ బాధలుండవు. లగేజీని స్టేషన్లలోనే లాకర్లో సేఫ్ గా పెట్టుకుని, హ్యాండ్స్ ఫ్రీగా సిటీలో చక్కర్లు కొట్టేయొచ్చు.మెట్రో స్టేషన్లలో స్మార్ట్ లాకర్ల వాడటం చాలా ఈజీగా ఉంటుందని టక్కీట్ సంస్థ నిర్వాహకులు తెలిపారు. ఇప్పటికే ఉప్పల్ మెట్రో స్టేషన్లో ఈ సేవలు అందుబాటులోకి వచ్చినట్లు ఎల్అండ్ ట మెట్రో ఎండి, సీఈఓ, కేవీబీ రెడ్డి తెలిపారు. ఎంత టైం లాకర్ యూజ్ చేసుకుంటారో సెలెక్ట్ చేసుకుని డిజిటల్ పేమెంట్ చేయాల్సి ఉంటుందన్నారు. మియాపూర్, అమీర్ పేట, పంజాగుట్ట, ఎల్బీనగర్, ఉప్పల్, పరేడ్ గ్రౌండ్స్, హైటెక్ సిటీ మెట్రో స్టేషన్లలో ఈ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

# జాతీయ హోదా సాధ్యం కాదు

**వరంగల్,ఫ్లాష్ ఇండియా :** మేడారం జాతరకు జాతీయ హోదా ఇవ్వలేమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. దేశంలో ఏ ఉత్సవాలకు ఇప్పటి వరకు జాతీయ హోదా ఇవ్వలేదని,అది సాధ్యమే కాదని అన్నారు. ఇవాళ ఉదయం వందేభారత్ రైలులో హైదరాబాద్ నుంచి వరంగల్ చేరుకున్న ఆయన వరంగల్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను, కోచ్ ఫ్యాక్టరీని, జాతీయ రహదారులు. స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం నగరంలోని భద్రకాళి అమ్మవారిని, వేయి స్థంబాలగుడిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. మేడారం జాతర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని చెప్పారు. వరంగల్ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని, స్మార్ట్ సిటీగా డెవలప్ చేస్తున్నామని అన్నారు. హెరిటేజ్ సిటీగా కూడా నిధులు కేటాయించామని వివరించా రు. రాష్ట్రంలో భద్రాచలం సీతారామచంద్ర స్వామి ఆలయాన్ని రూ.50 కోట్లతో, రామప్ప దేవాలయాన్ని రూ. 150 కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్టు వివరించారు. ప్రసాద్ స్కీం కింద అలంపూర్ జోగులాంబ ఆలయాన్ని, రామప్ప, భద్రాచలం ఆలయాన్ని ఎంపిక చేసిన అభివృ ద్ధి చేస్తున్నట్టు ఆయన వివరించారు. కేంద్రం చొరవతో రామప్ప, వేయి స్థంబాల గుడికి పూర్వవైభవం వచ్చిందని అన్నారు. భక్తుల అవస ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వ సహకారం కోసం రాలకు తగట్టు వసతులు సమకూరుస్తామని, లేఖ రాస్తే స్పందన లేదన్నారు.

**జాతీయ హోదా కోసం ప్రభుత్వం డిమాండ్:**

ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసి, గిరిజన జాతర అయిన మేడారం మహాజాతరను కేంద్ర ప్రభుత్వం జాతీయ పండుగగా గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేస్తోంది. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు వేదికలపై ప్రస్తావించారు. కుంభమేళాకు కేటాయిస్తున్నట్లుగానే రూ.వేల కోట్ల నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. మరోవైపు ప్రతీ రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే మేడారం మహాజాతర వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు జరగబోతోంది. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ తో అభివృద్ధి పనులు చేపట్టింది. భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకుని శాశ్వత ప్రాతిపదికన పనులు జరుగుతున్నాయి. మాస్టర్ ప్లాన్ తో మేడారం జాతర రూపురేఖలే మారబోతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది.

# ఉద్యమ ద్రోహి రేవంత్ రెడ్డి

**సిద్దిపేట,ఫ్లాష్ ఇండియా :** జిరాక్స్ కాపీలు ఇచ్చిన ఉద్యమ ద్రోహి రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే త న్నీరు హ రీశ్ రావు పేర్కొన్నారు. సిద్దిపేట బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో దీక్ష దివాస్ ను పురస్కరించుకొని సభ నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత అందే శ్రీ కి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. అనంత రం హ రీశ్ రావు మాట్లాడుతూ నాటి కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజల మీద ప్రేమతో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయలేదన్నారు. కేసీఆర్ దీక్ష ఫలితంగా అనివార్య పరిస్థితుల్లో తెలంగాణ ఏర్పాటు చేసినట్లు స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రాజీనామా చేస్తే జిరాక్స్ పేపర్లు ఇచ్చిన తెలంగాణ ద్రోహి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ చరిత్ర రాస్తే.. రైఫిల్ రెడ్డి ద్రోహం గురించి రాయాల్సి వస్తుందన్నారు. ప్రొఫెసర్ కోదండ రాం కు ఉద్యమ ద్రోహి రేవంత్ రెడ్డి పై ప్రేమ పెరిగిందన్నారు.తెలంగాణ ఉద్యమాన్ని కించ పరిచేలా కృష్ణా ట్రిబ్యునల్ ఎదుట ఆంధ్ర ప్రదేశ్ లాయర్లు వాదనలు వినిపిస్తుంటే.. ఉత్తుత్తి రెడ్డి, రేవంత్ రెడ్డి లు నోరు ఎత్తడం లేదని మండిపడ్డారు. ఆంధ్ర ప్రదేశ్ సీఎం చంద్ర బాబు నాయుడు కృష్ణా జలాలను తరలించేందుకు కుట్రలు పన్నుతుంటే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఫార్మాసిటీ భూములను తన అన్న య్య ల కు ఎలా కట్టబెట్టాలనే ఆలోచన చేస్తున్నారని ఫైర్ అయ్యారు.సీఎం రేవంత్ రెడ్డి తీరును ఉద్యమకారులు గుర్తించాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఉన్నంత కాలం మాజీ సీఎం కేసీఆర్ పోరాటం, చరిత్ర ఉంటుందన్నారు. పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ కు మాజీ సీఎం కేసీఆర్ దీక్ష గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు నాంది పలికిన రోజు దీక్ష దివాస్ అన్నారు. కేసీఆర్ ఉద్యమ చరిత్ర సూర్యకాంతి అన్నారు. చెరపడం సీఎం రేవంత్ రెడ్డి తరం కాదన్నారు. తెలంగాణ ద్రోహిగా రేవంత్ రెడ్డి కి ఉన్న మరక చెరిగిపోదని స్పష్టం చేశారు. బీసీలను, వృద్ధులను యావత్ తెలంగాణ ప్రజలను మోసం చేసిన గద్దెనెక్కిన సీఎం రేవంత్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటున్నాడని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి, మాజీ ఎఫ్ డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీపై చేయి వేస్తే నీ తాట తీస్తాం..

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** కేసీఆర్ దీక్ష వల్లే తెలంగాణ వచ్చిందని బీఆర్ఎస్ చెప్పుకుంటుందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మండిపడ్డారు. ఇవాళ సీఎల్పీ మీడియా సెంటర్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. 'కేసీఆర్ దీక్ష ఎలా చేశాడో, ఎలాంటి ఫ్లూయిడ్స్ తీసుకున్నాడో అందరికీ తెలుసు. 1200 మంది అమరవీరుల త్యాగాల కంటే కేసీఆర్ దీక్ష పెద్దదా?' అని ప్రశ్నించారు. శ్రీకాంతాచారి, యాదయ్య, ఇషాన్ రెడ్డి, కిష్టయ్య వంటి ఉద్యమ వీరుల త్యాగాలను బీఆర్ఎస్ ఎందుకు గుర్తు చేసుకోదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ కోసం చేసిన సేవలను గుర్తుచేస్తూ, 'మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడితే కేటీఆర్ ఎగిరి పడుతున్నాడు' అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ హయాంలో చిన్నారెడ్డి నాయకత్వంలో సాగిన సంతకాల సేకరణలో మహేష్ గౌడ్ కీలక పాత్ర ఉందని గుర్తు చేశారు. సాగరహారం రోజు కేసీఆర్, కేటీఆర్ ఎక్కడ ఉన్నారు? అంటూ దయాకర్ నిలదీశారు. తెలంగాణ సాధనకు వ్యతిరేకంగా కేసీఆర్ అవకాశవాద రాజకీయాలు చేశాడని, మిలియన్ మార్చ్ ను కూడా అడ్డుకున్నాడని ఆరోపించారు. ఉదంతంలో కోదండరాం, గద్దర్, అందెశ్రీ, గూడ అంజయ్యలను కేసీఆర్ పట్టించుకోలేదన్నారు. సోనియా గాంధీ వల్లే తెలంగాణ వచ్చింది అని కేసీఆర్ అన్నాడు. అదే సోనియాను తర్వాత బజారుకీడుస్తున్నారని అనడం నిచి రాజకీయమేగాని మరేమీ కాదు.. అని దయాకర్ విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ను చంపడానికి కేసీఆర్ ప్రయత్నించాడని ఆరోపించారు.తెలంగాణ నిజమైన బిడ్డ రేవంత్ రెడ్డినేనని పేర్కొంటూ, కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకువచ్చి సోనియాకు రేవంత్ బహుమతి ఇచ్చాడు అని అన్నారు. అందె శ్రీ అంత్యక్రియలలో సీఎం రేవంత్ వ్యవహరించిన తీరు దేశం చూసి అబ్బురపడిందని కొనియాడారు. బీఆర్ ఎస్ లో ఇప్పుడు 'ఫోర్-20' మాత్రమే మిగిలారని, సర్పంచ్ ఎన్నికల్లో సెంటిమెంట్ కోసం హడావిడి చేస్తున్నారని వ్యాఖ్యానించారు. కేసీఆర్ రాజ్యాంగాన్ని మారుస్తానని చెప్పి అంబేద్కర్ ను అవమానించాడని కూడా ఆరోపించారు. 'రాజీవ్ గాంధీపై చేయి వేస్తే నీ తాట తీస్తాం.. జాగ్రత్త!' అని కేటీఆర్ ను హెచ్చరించారు. తెలంగాణలో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడం 'కల్ల' అని ప్రకటించారు. ఉద్యమకారులను జైలులో పెట్టిన చరిత్ర కేసీఆర్ ది అని, రాక్షసంగా వ్యవహరించాడని అని దయాకర్ విమర్శించారు. తెలంగాణ ప్రజల రుణం తీర్చుకునే పనిలో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన చీరలు, కేసీఆర్ ఇచ్చిన చీరలు.. జనం తేడా చూస్తున్నారని, పిచ్చి మాటలు మాట్లాడి కేటీఆర్ తన ఇజ్జత్ తీసుకోవద్దని దయాకర్ ఎద్దేవా చేశారు. కేసీఆర్ కుటుంబాన్ని ఊసరవెల్లితో పోలుస్తూ, అది కూడా వాళ్లను చూసి సిగ్గుపడుతుందని అన్నారు. రేవంత్ రెడ్డి పేరు ఎత్తడానికి కూడా కేసీఆర్ కు భయం.. అసెంబ్లీకి రావడానికి కారణమే రేవంత్ రెడ్డి భయం అని దయాకర్ వ్యాఖ్యానించారు.

# కేసీఆర్ ది దొంగ దీక్ష అంటారా?



**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** టీపీసీసీ చీఫ్ మ హేష్ కుమార్ గౌడ్ పై మాజీ ఎంపీ వినోద్ కుమార్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలో దీక్షా దివాస్ కార్య క్ర మంలో వినోద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహేష్ కుమార్ గౌడ్ కేసీఆర్ ది దొంగ దీక్ష అని అన్నాడని మండిపడ్డారు. చరిత్ర లోని రెండు మూడు ఘట్టాలు తెలుసుకుంటే అర్థం అవుతుంద ని అన్నారు. నిందించే వారు ఆనాడు గాంధీజీ కాలంలో ఉన్నారు.. ఇప్పుడు కేసీఆర్ కాలంలోనూ ఉన్నారని అన్నారు.ఉప్పు సత్యాగ్రహం సమయంలో సబర్మతి ఆశ్రమం నుండి గాంధీజీ పారిపోయాడని విమ ర్శించార న్నారు. సబర్మతి ఆశ్రమం కట్టడానికి చందాలు తీసుకుని వాటిని తిరిగి ఇవ్వ కుండా గాంధీ పారిపోయాడ ని ప్రచారం చేశారని చెప్పారు. అప్పుడు కూడా ఇలాంటి శక్తులే నిందలు వేశాయన్నారు. తెలంగాణ వచ్చుడో కేసీఆర్ స చ్చుడో అని కేసీఆర్ అన్నారని, దేశానికి స్వాతంత్ర్యం వచ్చుడో నేను సబర్మతి ఆశ్రమానికి వచ్చుడో అని గాంధీజీ అన్నారని చెప్పారు. తెలంగాణ ఉద్యమం సమయంలో కూడా కేసీఆర్ చేసింది దొంగ దీక్ష అని విమర్శించారని చెప్పారు.

# అవగాహన లేకుండా మాట్లాడకండి..




**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** రామగుండం, పాల్వంచ, మక్తల్ లలో మూడు కొత్త థర్మల్ పవర్ ప్లాంట్లను నిర్మించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించడంపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను మంత్రి శ్రీధర్ బాబు ఖండించారు. గ్రిడ్ స్టెబిలిటీ కోసం థర్మల్ ప్రాజెక్టు నిర్మాణం చేస్తున్నామని ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకుని పారదర్శకంగా నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఇవాళ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి హైదరాబాద్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన శ్రీధర్ బాబు.. సూపర్ క్రిటికల్ థర్మల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని గతంలో కాంగ్రెస్ పార్టీ పోరాటం చేసిందని గుర్తు చేశారు. సబ్ క్రిటికల్ థర్మల్ ప్లాంట్ స్థానంలో సూపర్ క్రిటికల్ ప్లాంట్ ఏర్పాటుకు కోరామన్నారు. హిట్ హెడ్ వద్దనే థర్మల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలనేది మా ప్రభుత్వ లక్ష్యం అని జెన్ కో స్థలంలో తక్కువ ధరకు ఇచ్చే సంస్థకే నిర్మాణ బాధ్యతలు అప్పగిస్తామన్నారు. దీనిపై అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. పచ్చ కామెర్లు ఉన్న వారికి లోకమంత పచ్చగానే కనిపించినట్లుగా ప్రతిపక్షాల విమర్శలు చేస్తున్నాయన్నారు.

# ఆ నేత ప్లాన్ రివర్స్..!

## సర్పంచ్ ఎన్నికల కోసమే పెళ్లి..

- సర్పంచ్ కావాలన్నదే తన కల..
- పెళ్లి కూడా వాయిదా వేస్తూ లోకల్ లీడర్ శంకర్..
- ఎస్సీ మహిళా రిజర్వేషన్ రావడంతో వెంటనే పెళ్లి..
- ఓటర్ జాబితాలో తన భార్య పేరు నమోదు కాక పోవడంతో షాక్..
- కరీంనగర్ జిల్లా గంగాధర మండలం నాగిరెడ్డిపూర్‌లో ఘటన




**గంగాధర,ఫ్లాష్ ఇండియా :** అనుకున్న దొక్కటి... అయింది ఒక్కటీ... అన్నట్టుగా మారిందట ఆ వ్యక్తి పరిస్థితి... గ్రామానికి సర్పంచ్ కావాలన్నది అతడి కల.. ఇన్నాళ్లుగా అతనికి వివిధ కారణాలతో ఆ పదవి దక్కలేదు.. ఈసారి ఆ గ్రామ సర్పంచ్ స్థానం ఎస్సీ మహిళకు కేటాయించడంతో.. ఇంతకాలం పెళ్లి చేసుకొని ఆ సీనియర్ బ్యాచిలర్ ఉన్నపళంగా నిశ్చితార్థం చేసుకుని పెళ్లి చేసుకున్నాడు. మహిళా రిజర్వేషన్ కావడంతో పెళ్లి చేసుకుంటే తన భార్యకు అయినా పదవి దక్కుతుందని ఆయన వేసిన ప్లాన్ బెడిసి కొట్టింది.. అతని కల నెరవేరక పోయినా... ఓ ఇంటి వాడైతే అయ్యాడు... లోకల్ ఫైట్ లోని పదనిసల్లో.. ఆ నాయకుడికి రివర్స్ ఎందుకు అయింది? అసలేం జరిగింది..? ఎక్కడ జరిగింది ఈ సిత్రం...? పూర్తి వివరాల్లోకి వెళ్తే..కరీంనగర్ జిల్లా గంగాధర మండలం నాగిరెడ్డిపూర్ పంచాయితీ ఎన్నికల్లో గెలిచి ఎలాగైనా సర్పంచ్ పీఠం దక్కించుకోవాలన్నది ముచ్చె శంకర్ అనే నాయకుడి చిరకాల కోరిక.... నాయకుడిగా నిలదొక్కుకున్నకే పెళ్లి అని వివాహాన్ని వాయిదా వేసేసాడు శంకర్.. ఈ తరుణంలోనే వచ్చిన సర్పంచ్ ఎన్నికల్లో నాగిరెడ్డిపూర్ పంచాయితీ స్థానం ఎస్సీ మహిళకు రిజర్వేషన్ అయింది... కానీ, అప్పటికి తాను అవివాహితుడు. దాంతో తనకు పీఠం దక్కే అవకాశం లేకపోవడంతో... బాగా ఆలోచన చేసిన శంకర్.. స్థానిక సమరం నేపథ్యంలో వెంటనే పెళ్లి ఏర్పాట్లు చేసుకుని ఓ అమ్మాయిని చూసి వివాహమాడాడు. ఆమెను నాగిరెడ్డిపూర్ ఓటర్ గా చేర్చి... సర్పంచ్ పీఠంపై తను కాకుంటే.. తన భార్యను కూర్చోబెట్టి చక్రం తిప్పాలనుకున్నాడు. కానీ, తాననుకున్న సమయం కంటే ముందే రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. దాంతో బుధవారం హడావిడిగా ఓ గుళ్లో పెళ్లి చేసుకున్నాడు. కానీ, అప్పటికే ఓటర్ జాబితాలో దరఖాస్తు చేసుకోవడానికి ఆలస్యమై పోయింది. దాంతో ఓటర్ జాబితాలో తన భార్య పేరు నమోదు కాలేదు. సర్పంచ్ ఎన్నిక కోసం తొందరపడి పెళ్లి చేసుకుంటే... అసలు అసలు లక్ష్యం నెరవేరకపోవడంతో నారాజ్ అవుతున్నాడు శంకర్. కానీ, ఏదైతేనేం... సర్పంచ్ కాకపోయినా పర్లేదు.. ఓ ఇంటివాడివయ్యావుగా అంటూ చుట్టుపక్కలవారు దీవించారు.... పెళ్లి అయినందుకు బంధువులు సంబరపడుతుండగా... అందివచ్చిన ఛాన్స్ దక్కకపోవడంతో కక్కలేక మింగలేక పోతున్నాడట శంకర్..

# కుల సంఘాలదే పెత్తనం.. తాయిలాలతో ఒప్పందాలు

**తాడ్వాయి,ఫ్లాష్ ఇండియా :** గ్రామ పంచాయతీల ఎన్నికల నగారా మోగింది. దీంతో పల్లెల్లో స్థానిక సందడి జోరందుకుంది. షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో అధికారులు ఎన్నికల నిర్వహణకు సన్నద్ధమవుతున్నారు. పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ వెలువడడంతో పోటీ చేయాలనుకొనే ఆశావహులు మద్దతు కూడగట్టుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించారు. తమ వర్గాలు, గ్రూపులను పోగేసుకోవడంతో పాటు తమ ప్రాతినిధ్యాన్ని బలపర్చాలని ముఖ్య కార్యకర్తలు, అనుచరులను కోరుతున్నారు. రిజర్వేషన్లు ఖరారు కావడంతో కొందరు అభ్యర్థులు తమ భార్యలను రంగంలోకి దింపే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటి నుంచి ఆయా పార్టీల పెద్దలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులను ప్రసన్నం చేసుకొని ఎలాగైనా పోటీలో నిలిచేందుకు యత్నిస్తున్నారు. ఓటర్లను కూడా ప్రసన్నం చేసుకొనే పనిలో పడ్డారు. అటు రాజకీయ హోదాను అనుభవించేందుకు, అదే సమయంలో ఇటు ప్రజా సేవ చేయొచ్చన్న ఆలోచనతో చాలా మంది యువ నేతలు పంచాయతీ ఎన్నికలకు సన్నద్ధమవుతున్నారు. ఊరిలో అధికారం చెలాయించవచ్చనే భావనతో ఎంతో మంది సర్పంచ్ పీఠంపై కన్నేశారు.స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కావడంతో కామారెడ్డి రెవెన్యూ డివిజన్ లోని అన్ని గ్రామ పంచాయతీ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ముఖ్యంగా సర్పంచ్ పీఠాన్ని దక్కించుకునేందుకు ఆశావహులు ఎవరికివారు పావులు కదుపుతున్నారు. సంవత్సరాలుగా ఈ పదవి కోసం ఎదురుచూస్తున్న నేతలు, ఆశావహులు ఈసారి ఎలాగైనా సర్పంచ్ గిరిని కైవసం చేసుకునేందుకు తమ శక్తియుక్తులను ప్రదర్శిస్తున్నారు.

**కుల సమీకరణాల చుట్టూ రాజకీయం**

ప్రస్తుతం ఆశావహులు దృష్టి అంతా కుల సంఘాలపైనే కేంద్రీకృతమైంది. గ్రామాల్లోని వివిధ కుల సంఘాలను ఏకం చేసే పనిలో వారు చురుగ్గా ఉన్నారు. ముఖ్యంగా కుల సంఘాల సభ్యుల్లో ప్రముఖులను మచ్చిక చేసుకునేందుకు తారుమారు ప్రయత్నాలు మొదలయ్యాయి.

**తాయిలాలతో ఒప్పందాలు**

ఆశావహులు వ్యక్తిగత లాభాల కోసం, సంఘాల మద్దతు కోసం ఏ మాత్రం వెనుకాడకుండా తాయిలాలు సమర్పించుకుంటూ ఒప్పందాలు కుదుర్చుకునే పనిలో నిమగ్నమయ్యారు. దీంతో,గ్రామ పంచాయతీల్లో సాయంత్రం అయిందంటే చాలు.. ఈ ఆశావహుల ప్రయత్నాలు మరింత ఊపందుకుంటున్నాయి.నేతలు తమ అనుచరులతో కలిసి మందు, విందు,మంతనాలు, సంప్రదింపులు జరుపుతూ బిజీబిజీగా గడుపుతున్నారు.

**సర్పంచ్ సాబ్ పతార కోసం ఎంతైనా ఖర్చు**

ఎన్నికల్లో గెలిచి సర్పంచ్ సాబ్ అనే పతారా పొందడం కోసం భూములు తనక పెట్టి మరి పైసలు ఎన్ని అయినా ఖర్చు పెట్టేందుకు కూడా ఆశావహులు వెనుకాడటం లేదు.ఈ విధంగా, గ్రామ స్థాయిలో రాజకీయాలు రసవత్తరంగా మారాయి.నామినేషన్ల ఉపసంహరణ గడువు దగ్గర పడే కొద్దీ ఈ రాజకీయ సమీకరణాలు మరింతగా మారుతాయని,మరింత ఆసక్తి చెందే విషయాలు జరుగుతాయో అని ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# కొండారెడ్డిపల్లి సర్పంచ్‌గా సీఎం చెడ్డీ దోస్త్ ఏకగ్రీవం



**కొండారెడ్డిపల్లి,ఫ్లాష్ ఇండియా :** సీఎం రేవంత్ రెడ్డి సొంత ఊరు కొండారెడ్డిపల్లి సర్పంచ్ ఏకగ్రీవం అయింది. రేవంత్ రెడ్డి చిన్ననాటి మిత్రుడు, క్లాస్ మేట్ వెంకటయ్య సర్పంచ్ గా ఎన్నికయ్యారు. కొండారెడ్డి పల్లిలో సర్పంచ్ స్థానం ఎస్సీకి రిజర్వ్ కాగా మొత్తం 15మంది పోటీ పడ్డారు. ఈ క్రమంలో గ్రామపెద్దలు అంతా కలిసి సర్పంచ్ ఎన్నికను ఏకగ్రీవం చేశారు. పదవిని ఆశిస్తున్న 15మందిలో ఒకరి పేరును సీల్డ్ కవర్ లో పెట్టి ప్రకటించారు.దీంతో సీఎం స్వగ్రామానికి కాబోయే సర్పంచ్ ఎవరవుతారు అనే సస్పెన్స్ వీడింది. ఇదిలా ఉంటే రేవంత్ రెడ్డి సీఎంగా ఎన్నికైన తరవాత కొండారెడ్డిపల్లి తరచూ వార్తల్లో నిలుస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే గ్రామాభివృద్ధి కోసం సీఎం బాటలు వేస్తున్నారు. జిల్లా పర్యటనకు వెళ్లిన ప్రతిసారి సీఎం తమ స్వగ్రామంలోనూ పర్య టిస్తుంటారు. ఇక ఇప్పుడు తన మిత్రుడే సర్పంచ్గా ఎన్నిక వ్వ డంతో గ్రామాభివృద్ధి డబుల్ స్పీడులో జరిగే అవకాశం ఉంది.

# మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం..

## గతేడాది బాధితుడే.. నేడు నిందితుడు..!

- నాగర్ కర్నూల్ జిల్లా మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం..
- గతేడాది ర్యాగింగ్ బాధితుడే నేడు ర్యాగింగ్ నిందితుడు..
- జూనియర్ విద్యార్థులను ర్యాగింగ్ చేసిన నలుగురు సీనియర్ విద్యార్థులు..
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన.




**నాగర్ కర్నూల్,ఫ్లాష్ ఇండియా :** నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో ర్యాగింగ్ ఘటన సంచలనంగా మారింది.. జూనియర్లను వేధించిన ఘటన 15 రోజుల క్రితమే జరిగినప్పటికీ, ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నలుగురు సీనియర్ విద్యార్థులు.. జూనియర్లను సిట్అప్స్ చేయించడం, ఇతర అవమానకర చర్యలకు పాల్పడడం వంటి వేధింపులకు గురి చేసినట్లు ఆరోపణలు వచ్చాయి.. బాధిత విద్యార్థులు ఈ విషయాన్ని యాంటీ ర్యాగింగ్ కమిటీకి ఫిర్యాదు చేయడంతో ఈ ఘటన బయటకు పొక్కింది.. అయితే వైద్య కళాశాల యాంటీ ర్యాగింగ్ సెల్, కాలేజీ డిసిప్లినరీ కమిటీ విచారణ పూర్తిచేసి నిందితులపై చర్యలు తీసుకుంటామని చెబుతున్నారు..ఈ ఘటనలో షాకింగ్ ట్విస్ట్ ఏంటంటే.. గత ఏడాది బాధితుడు ఇప్పుడు నిందితుడు.. నిందితుల్లో ఒకరు దీపక్ శర్మ గతేడాది ఇదే కళాశాలలో ర్యాగింగ్ బారిన పడ్డ వ్యక్తి కావడం షాకింగ్ అంశంగా మారింది. సమాజంలో "ర్యాగింగ్ బాధితుడే తరువాత ర్యాగర్ అవుతాడు" అనే ప్రమాదకర ధోరణికి ఇది మరో ఉదాహరణగా నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అయితే, ఒక వేళ విద్యార్థులపై చర్యలు తీసుకుంటే.. కాలేజీ క్లాసుల నుంచి 2 నెలల పాటు సస్పెండ్ చేస్తారు.. కాలేజీ అధికారిక కార్యక్రమాల నుంచి కూడా రెండు నెలలు నిషేధం ఉంటుంది.. ఇక, హాస్టల్ లో ఉండటంపై ఏడాది పాటు నిషేధం ఉండనుంది.. ర్యాగింగ్ కు జీరో టాలరెన్స్ పాలసీ.. మళ్లీ ఇలాంటి ఘటనలపై కఠిన చర్యలు తీసుకుంటామని కాలేజీ ప్రిన్సిపాల్, యాంటీ ర్యాగింగ్ కమిటీ సభ్యులు పేర్కొన్నారు..

# రెండో విడత ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ

**భూపాలప,ఫ్లాష్ ఇండియా :** గ్రామపంచాయతీ 2వ విడత ఎన్నికల నిర్వహణకు 30వ తేది ఆదివారం ఉదయం 10.30 గంటలలోపు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఆదివారం 2వ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహణకు నోటిఫికేషన్, అనంతరం 30వ తేది నుంచి డిసెంబర్ 2వ తేదీ వరకు ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరణ ఉంటుందని ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు.2వ విడతలో చిట్యాల మండలంలో 26 గ్రామపంచాయతీలకు, 218 వార్డులకు, టేకుమట్ల మండలంలో 25 పంచాయతీలకు, 198 వార్డులకు, భూపాలపల్లి మండలంలో 26 గ్రామ పంచాయతీలకు, 216 వార్డులకు, అదేవిధంగా పలిమెల మండలంలో 8 గ్రామ పంచాయతీలకు 62 వార్డులకు మొత్తం నాలుగు మండలాలలోని 85 గ్రామ పంచాయతీలకు, 694 వార్డులలో ఎన్నికలు నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంగం మార్గదర్శకాల మేరకు నోటిఫికేషన్, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం అవుతుందని తెలిపారు. నోటిఫికేషన్ గ్రామ పంచాయతీ కార్యాలయం, గ్రామంలోని ప్రధాన కూడళ్ళలో ఏర్పాటు చేయాలని, అలాగే ఓటరు జాబితా నోటీస్ బోర్డులో పెట్టాలని సూచించారు. నామినేషన్ల దాఖలు ప్రక్రియ ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు చేసేందుకు నియమించిన ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ, ఎంసీసీ టీములు పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని తెలిపారు.జిల్లాలో రాజకీయ పార్టీలకు సంబంధించిన పోస్టర్లు, ఫ్లెక్సీలు తొలగించి 24, 48, 72 గంటల నివేదికకు ఎంపీడీవోలు ధ్రువీకరణతో నివేదిక అందచేయాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై ప్రజలు ఫిర్యాదు చేసేందుకు వీలుగా కలెక్టరేట్ నందు 24 గంటలు పనిచేసేలా 9030632608 సహాయక కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నామినేషన్ కేంద్రాల వద్ద నామినేషన్ ఫారాలు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని సూచించారు.

# జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలన్న టీయూడబ్ల్యూజే (ఐజెయూ) పిలుపు



**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి:** రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నా లో భాగంగా చిన్న పత్రికల సమస్య లు కూడా పరిష్కరించాలనే డిమాండ్ తో వచ్చేనెల మూడో తేదీన చేపట్టనున్న మహాధర్నా కార్యక్రమ కరపత్రాన్ని శనివారం సాయంత్రం రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయం వద్ద టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేష్, చిన్న పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్ బాబు లు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ,రాష్ట్ర నాయకులు ఐజెయూ సభ్యులు మాతంగి దాస్ చిన్న పత్రికల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్, కోశాధికారి అజాంఖాన్, రాష్ట్ర నాయకులు ఇక్బాల్, ఉస్మాన్ రషీద్, బాలకృష్ణ, అహ్మద్ అలీ,మురళి,వెంకటయ్య, అఫ్రోజ్, అమాన్, మోసిన్ అలీ,గౌస్, రియాసత్, ఇలియాజ్, అంజాద్, అన్వార్, శ్రీనివాస్, జాన్ షహీద్, ఖాసీం,ప్రకాష్, అసద్, ల తో పాటు ఉర్దూ పత్రిక, ఇంగ్లీష్ పత్రిక , తెలుగు పత్రిక సంపాదకులు,తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల సమస్యలపై ఎంపీ రఘువీర్ రెడ్డి కి వినతి..



**మిర్యాలగూడ,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి:** తెలంగాణలో రాష్ట్రవ్యాప్తంగా రేషన్ డీలర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి వెంటనే పరిష్కరించాలని నలగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డికి జిల్లా రేషన్ డీలర్ సంఘం ఆధ్వర్యంలో శనివారం వినతిపత్రం అందజేశారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా17,200 మందికి పైగా రేషన్ డీలర్లు పనిచేస్తున్నారని ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను రేషన్ కార్డు దారులకు పంపిణీ చేస్తూ ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్నామని,గోదాముల నుండి రేషన్ షాపులకు వచ్చే సరుకులు సరైన తూ కాలు లేకుండా ఇవ్వడం వల్ల రేషన్ డీలర్లు ఆర్థికంగా నష్టపోతున్నారని,ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ ప్రకారం వచ్చే సరుకులకు హమాలీ ప్రభుత్వమే భరించాలని ఇప్పటికీ రేషన్ డీలరే భరిస్తున్నాడని,కాంగ్రెస్ మేనిఫెస్టో లో ప్రభుత్వంలో రేషన్ డీలర్లకు 5000 గౌరవ వేతనం ప్రతి కింటకు 3 వందల చొప్పున కమిషన్ ఇస్తామని ఇప్పటివరకు నెరవేర్చలేదని వాటిని వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర కోశాధికారి,జిల్లా అధ్యక్షుడు పారేపల్లి నాగరాజు,కార్యదర్శి వైద్యుల సత్యనారాయణ,రాజా రమేష్, బొల్లా వేణుగోపాలరావు,సముద్రాల యాదయ్య పాల్గొన్నారు.

# బీసీ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు తక్షణమే పదవులకు రాజీనామా చేయాలి



**నల్లగొండ,ఫ్లాష్ ఇండియా :** బీసీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు తక్షణమే మీ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కేంద్రంలో ఉన్న గడియారం సెంటర్లో గాడిదలకు బ్యానర్లు కట్టి నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి జేఏసీ అధ్యక్షుడు అయితగోని జనార్దన్ గౌడ్ మాట్లాడుతూ బీసీలకు చట్టబద్దంగా ఇస్తామన్నా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకపోగా, బీసీలను నమ్మించడానికి తమ పార్టీ పరంగా బీసీలకు 42 శాతం నుండి 60 శాతం వరకు జనరల్ స్థానాల్లో కూడా అవకాశం కల్పిస్తామని కాంగ్రెస్, బీజేపీ ప్రకటించాయని, కానీ ఆచరణలో అమలు చేయడానికి కనీస కసరత్తు కూడా చేయడం లేదని ఆయన ఆరోపించారు. బీసీలకు నిజంగానే రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలకు బీసీల పైన చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం గతంలో తెచ్చిన జీవో నెంబర్ 9 ద్వారా బీసీలకు రాష్ట్ర వ్యాప్తంగా 5300 సర్పంచ్ స్థానాలను అన్ని జిల్లాలలో, వివిధ గ్రామాలను బీసీలకు రిజర్వేషన్ చేసిందని, కనీసం ఈ ప్రతిపదికన అయిన బీసీలకు అవకాశం కల్పిస్తామని ఏ పార్టీ ప్రకటించడం లేదని, దీనిని బట్టి చూస్తే రాజకీయ పార్టీలు బీసీలను మోసం చేయడానికి ప్రకటనలు గుప్పిస్తారు. తప్ప ఆచరణలో మాత్రం శూన్యమని అన్నారు. అగ్రకుల రాజకీయ పార్టీల మోసాన్ని బీసీలు గ్రహించి బీసీలకు చట్టబద్ధంగా రావలసిన ఆరువేల గ్రామపంచాయతీలు బీసీల వేనని, జనరల్ కోట అంటే అగ్ర కులాలకు రిజర్వేషన్ కాదని, బీసీ రిజర్వేషన్లను గండి కొట్టి బీసీ రిజర్వేషన్లకు రావాల్సిన గ్రామ సర్పంచ్ స్థానాలను జనరల్ గా మార్చారని, అందుకే జనరల్ స్థానాలు కూడా బీసీలు కైవసం చేసుకోవడానికి రాష్ట్ర వ్యాప్తంగా జనరల్ స్థానాలలో సర్పంచులుగా బీసీలు ఎన్నికల బరిలో నిలబడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు చిలకరాజు సతీష్ కుమార్, మార్గం సతీష్ కుమార్, కర్నాటి యాదగిరి, పుట్ట వెంకన్న గౌడ్, గజ్జి అజయ్ కుమార్ యాదవ్, అనంత నాగరాజు గౌడ్, గడగోజు విజయ్, చెన్నోజు రాజు, దొడ్డు కృష్ణమూర్తి , కొంపల్లి రామన్న గౌడ్ పాల్గొన్నారు.

# ఇండియన్ క్రిస్టియన్ మినిస్ట్రీస్ సౌజన్యంతో 22 వీల్ చైర్ల పంపిణీ..




**మిర్యాలగూడ,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి:** ఇండియన్ క్రిస్టియన్ మినిస్ట్రీస్ సౌజన్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ శక్తి న్యూ వాయిసెస్ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలోని కవనెంట్ చర్చిలో 22 వీల్ చైర్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు వీల్ చైర్స్ ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి తనను ఆహ్వానించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా 320E గవర్నర్ రేపాల మదన్మోహన్ మాట్లాడుతూ ఇండియన్ క్రిస్టియన్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో గత సంవత్సరం 30 వీల్ చైర్ లను పంపిణీ చేయగా ఈ ఏడాది 22 వీల్ చైర్ లను పంపిణీ చేయడం జరిగిందని,మరో రెండు మూడు నెలల్లో మరో 40 వీల్ చైర్ లను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న ఇండియన్ క్రిస్టియన్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు సాల్మన్, కార్యక్రమ నిర్వహణకు కృషిచేసిన లయన్స్ క్లబ్ శక్తి న్యూ వాయిసెస్ జోన్ చైర్పర్సన్ పసలపూడి ఝాన్సీరాణి లకు అభినందనలు తెలిపారు. నిరుపేదలకు సహాయ సహకారాలు అందించాలనే భావనతో అమెరికాలో ఉన్న సాల్మన్ తో మాట్లాడి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టడానికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కె వి ప్రసాద్,సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ సతీష్ కుమార్ కోడె,పుట్ట వెంకన్న,బిషప్ సమర్పన్ కుమార్,సెక్రెటరీ మాధవి,ట్రెజరర్ కరుణ,విజయ, తబిత,ప్రీతి తదితరులు పాల్గొన్నారు.




# గ్రామపంచాయతీ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం..

**మిర్యాలగూడ,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి:** స్థానిక సంస్థలను బలోపేతం చేసే గ్రామపంచాయతీ డిసెంబర్ 14 వ తారీకు నుండి నిర్వహించబోయే ఎన్నికల అధికారులకు శిక్షణ కార్యక్రమం మిర్యాలగూడ లోని రైతు వేదిక నందు నిర్వహించడం జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారి మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి శేషగిరి శర్మ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పాల్గొనే అధికారులు ఎన్నికల విధులపై అవగాహన కలిగి ఉండి ఎన్నికలను ప్రశాంతంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించడానికి ఈ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు గుడిపాటి కోటయ్య ద్వారా నిర్వహించామని దీనిని అధికారులు సద్వినియోగం చేసుకొని ఎన్నికల నియమావళి పై పూర్తి అవగాహన ఏర్పాటు చేసుకోవాలన్నారు.బ్యాలెట్ బాక్స్ లను ఎలా సీల్ చేయాలి,వాటిని ఎన్నికల్లో ఎలా ఉపయోగించాలో ప్రత్యక్షంగా బాక్సులను ఉపయోగించి శిక్షణ ఇచ్చామని, ఎన్నికలకు సంబంధించిన Form-25 (Ballot paper Account) PO Dairy, PO Declaration లను పూరించడం,వాటి ద్వారా ఓటరు ఓటు హక్కును వినియోగించుకునేటట్లు చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలు, జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు గుడిపాటి కోటయ్య, ఎంపీ ఓ రమేష్,మండల పరిషత్ సూపరిండెంట్ కరుణాకర్, సిబ్బంది ఫెరోజ్ పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లుకై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి లేఖ




**మిర్యాలగూడ,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి:** పార్లమెంట్ లో బీసీ రిజర్వేషన్ల బిల్లు పెట్టి బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి బీసీ రాష్ట్ర జేఏసీ కన్వీనర్ జాజుల లింగం గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూడిసెంబర్ ఒకటి నుంచి జరిగే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించేందుకు వెంటనే పార్లమెంటులో బీసీ రిజర్వేషన్ల బిల్లు పెట్టి ఆమోదించాలని కోరుతూ లేఖ రాసినట్లు తెలిపారు.బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చట్టం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిందని దానిని యధావిధిగా పార్లమెంట్లో చట్టం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు.

# అమ్మకానికి మరో ఐపీఎల్ జట్టు..



క్రికెట్ లో అన్ని ఫార్మెట్లు ఒక లెక్క ఐపీఎల్ మాత్రం మరొక లెక్క. క్రికెట్ అభిమానులలో ఐపీఎల్ కు ఉండే క్రేజ్ మామూలుగా ఉండదు. కొత్త సీజన్ స్టార్ట్ కాకముందు నుంచే ఐపీఎల్ 2026 నిత్యం వార్తల్లో నిలుస్తుంది. తాజాగా ఐపీఎల్ కొత్త సీజన్ సరికొత్త వార్తల ద్వారా సంచలనంగా మారింది. ఇంతకీ ఆ వైరల్ న్యూస్ ఏమిటంటే.. ఈ కొత్త సీజన్ లో మరోక జట్టు అమ్మకానికి సిద్ధంగా ఉన్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది. ఇంతకీ ఆ జట్టు ఏంటి, దాని కథ ఏంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం.ఐపీఎల్ లో ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకున్న రాజస్థాన్ రాయల్స్ జట్టు చేతులు మారనున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది. ఇప్పటికే ఈ ఏడాది ఐపీఎల్ విజేత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును అమ్మకానికి పెట్టిన సంగతి తెలిసిందే. తాజాగా రాజస్థాన్ రాయల్స్ జట్టు అమ్మకానికి రాబోతున్న ప్రముఖ పారిశ్రామి కవేత్త హర్ష్ గొయెంకా చేసిన పోస్ట్ వైరల్ గా మారింది. హర్ష్ గొయెంకా తన 'ఎక్స్' ఖాతాలో ఒక పోస్ట్ చేశారు. ఈ పోస్ట్ లో "ఒకటి కాదు.. రెండు ఐపీఎల్ జట్లు అమ్మకానికి ఉన్నట్లు తెలిసింది. అవే ఆర్సీబీ, రాజస్థాన్ రాయల్స్. వీటిని దక్కించుకు నేందుకు రేసులో నలుగురు, ఐదుగురు ఉన్నారు. వీరిలో ఈ ఫ్రాంఛైజీలు ఎవరికి దక్కనున్నాయో..! కొత్త యజమానులు ఎక్కడినుంచి వస్తారో..?" అని రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ప్రస్తుతం ఆర్.ఆర్. జట్టు .. రాయల్స్ స్పోర్ట్స్ గ్రూప్ చేతుల్లో ఉంది. ఈ ఫ్రాంఛైజీలో కంపెనీకి 65శాతం వాటా ఉంది.ఇటీవల ఆర్సీబీ ఫ్రాంఛైజీ యజమాని అయిన డియాజియో కంపెనీ ఈ ఐపీఎల్ జట్టును అమ్మడానికి పనులు ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు డియాజియో కంపెనీ బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ కు సమాచారం కూడా ఇచ్చినట్లు తెలుస్తుంది. ఈ కంపెనీ ఆర్సీబీ ఫ్రాంచైజీలో పెట్టుబడి పెట్టే వారి కోసం చూస్తున్నట్లు, ఈ ప్రక్రియ వచ్చే ఏడాది మార్చి 31 నాటికి పూర్తికానున్నట్లు తెలిపింది. ఈ ఏడాది అక్టోబరులో ఈ జట్టు అమ్మకం గురించి ఫస్ట్ ప్రముఖ పారిశ్రామి కవేత్త అదర్ పూనావాలా హింట్ ఇచ్చారు.



TATA WPL 2026 SEASON SCHEDULE wplt20.com

| MATCH NO | DAY | DAY | DATE | TIME | HOME TEAM | AWAY TEAM | VENUE |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 1 | Fri | 9-Jan-26 | Evening | Mumbai Indians | Royal Challengers Bengaluru | Navi Mumbai |
| 2 | 2 | Sat | 10-Jan-26 | Afternoon | UP Warriorz | Gujarat Giants | Navi Mumbai |
| 3 | 2 | Sat | 10-Jan-26 | Evening | Mumbai Indians | Delhi Capitals | Navi Mumbai |
| 4 | 3 | Sun | 11-Jan-26 | Evening | Delhi Capitals | Gujarat Giants | Navi Mumbai |
| 5 | 4 | Mon | 12-Jan-26 | Evening | Royal Challengers Bengaluru | UP Warriorz | Navi Mumbai |
| 6 | 5 | Tue | 13-Jan-26 | Evening | Mumbai Indians | Gujarat Giants | Navi Mumbai |
| 7 | 6 | Wed | 14-Jan-26 | Evening | UP Warriorz | Delhi Capitals | Navi Mumbai |
| 8 | 7 | Thu | 15-Jan-26 | Evening | Mumbai Indians | UP Warriorz | Navi Mumbai |
| 9 | 8 | Fri | 16-Jan-26 | Evening | Royal Challengers Bengaluru | Gujarat Giants | Navi Mumbai |
| 10 | 9 | Sat | 17-Jan-26 | Afternoon | UP Warriorz | Mumbai Indians | Navi Mumbai |
| 11 | 9 | Sat | 17-Jan-26 | Evening | Delhi Capitals | Royal Challengers Bengaluru | Navi Mumbai |
|  | 10 | Sun | 18-Jan-26 | - | - | - | - |
| 12 | 11 | Mon | 19-Jan-26 | Evening | Gujarat Giants | Royal Challengers Bengaluru | Vadodara |
| 13 | 12 | Tue | 20-Jan-26 | Evening | Delhi Capitals | Mumbai Indians | Vadodara |
|  | 13 | Wed | 21-Jan-26 | - | - | - | - |
| 14 | 14 | Thu | 22-Jan-26 | Evening | Gujarat Giants | UP Warriorz | Vadodara |
|  | 15 | Fri | 23-Jan-26 | - | - | - | - |
| 15 | 16 | Sat | 24-Jan-26 | Evening | Royal Challengers Bengaluru | Delhi Capitals | Vadodara |
|  | 17 | Sun | 25-Jan-26 | - | - | - | - |
| 16 | 18 | Mon | 26-Jan-26 | Evening | Royal Challengers Bengaluru | Mumbai Indians | Vadodara |
| 17 | 19 | Tue | 27-Jan-26 | Evening | Gujarat Giants | Delhi Capitals | Vadodara |
|  | 20 | Wed | 28-Jan-26 | - | - | - | - |
| 18 | 21 | Thu | 29-Jan-26 | Evening | UP Warriorz | Royal Challengers Bengaluru | Vadodara |
| 19 | 22 | Fri | 30-Jan-26 | Evening | Gujarat Giants | Mumbai Indians | Vadodara |
|  | 23 | Sat | 31-Jan-26 | - | - | - | - |
| 20 | 24 | Sun | 1-Feb-26 | Evening | Delhi Capitals | UP Warriorz | Vadodara |
|  | 25 | Mon | 2-Feb-26 | - | - | - | - |
| 21 | 26 | Tue | 3-Feb-26 | Evening | Eliminator |  | Vadodara |
|  | 27 | Wed | 4-Feb-26 | - |  |  | - |
| 22 | 28 | Thu | 5-Feb-26 | Evening | Final |  | Vadodara |

Please note that this schedule may be subject to change for any reason as may be required in the sole discretion of BCCI

# బుమ్రా వన్డేలపై దృష్టి పెడితే బెటర్..



జస్ప్రీత్ బుమ్రా టెస్టుల కంటే వన్డేలపై దృష్టి పెడితే మంచిదని భారత మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన సొంత యూట్యూబ్ ఛానల్ లో ఆయన మాట్లాడుతూ.. బుమ్రా ఇకపై టెస్టు క్రికెట్ లో క్రమంగా ఆడకూడదని, ప్రధానంగా వన్డేలు, టీ20లు మాత్రమే ఆడాలని సూటిగా సలహా ఇచ్చాడు. దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ పర్యటనల అనంతరం బుమ్రా వరుసగా భారీ వర్క్ లోడ్ మోస్తున్నాడని చెప్పుకొచ్చాడు. 31 ఏళ్లు నిండిన అతడు ఇటీవల కాస్త ఫామ్ లేమితో ఇబ్బంది పడుతున్నాడని కామెంట్ చేశాడు. దక్షిణాఫ్రికాతో 2 టెస్టుల్లో 8 వికెట్లు, వెస్టిండీస్ తో 2 టెస్టుల్లో 7 వికెట్లు తీశాడని, ఆస్ట్రేలియాతో జరిగిన 5 టీ20ల సిరీస్ లో కేవలం 3 వికెట్లు మాత్రమే తీశాడని గుర్తు చేశాడు. విశ్రాంతి కోసం వన్డేలు ఆడలేదని, డిసెంబర్ 9 నుంచి దక్షిణాఫ్రికాతో మరో 5 టీ20ల సిరీస్ ఉన్న నేపథ్యంలో అతడి ఫామ్ పై ఆందోళన వ్యక్తం చేశాడు. భారత జట్టు తదుపరి టెస్టు ఆడేది 2026 జులై వరకు లేదని అశ్విన్ తెలిపాడు. కానీ, బుమ్రాకు టెస్టు క్రికెట్ ఎంతో ఇష్టమని, ఎంతవరకైనా ఆడాలని ఉంటుందన్నారు. అది భవిష్యత్తులో పెద్ద సవాలుగా మారుతుందని అన్నారు.భారత క్రికెట్ కోసం, బుమ్రా కెరీర్ కోసం తాను అతడిని టీ20ల్లోనే చూడాలనుకుంటున్నానని అన్నాడు. అర్థం లేని వన్డేలు ఆడొద్దని.. కీలకమైన టెస్టులు మాత్రమే ఆడాలని అడ్వైస్ ఇచ్చాడు. జస్ప్రీత్ బుమ్రా భారత్ కు అపురూపమైన ఆస్తి అని.. అతడి యాక్షన్ ఏదైనా బ్యాటర్ కు చుక్కలు చూపిస్తుంది కానీ, అదే యాక్షన్ అతని శరీరానికి భారీ ఒత్తిడి తెస్తుందని అన్నారు. మరోవైపు బుమ్రా యాక్షన్ అసాధారణమని, హైపర్ ఎక్స్ టెన్షన్, తక్కువ రిలీజ్ పాయింట్ ఉండటం వల్ల బంతిని ఎదుర్కొనే బ్యాటర్లకు కష్టమైనా.. అతడి వీపు, హిప్, లోయర్ బాడీకి భారీ ఒత్తిడి పెడుతుందని క్రికెట్ ఎక్స్ పర్ట్స్ చెబుతున్నారు.

# సెమీస్‌కు దూసుకెళ్లిన శ్రీకాంత్..



లక్నోలో జరుగుతున్న సయ్యద్ మోడీ ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత స్టార్ షట్లర్, తెలుగు కుర్రాడు కిదాంబి శ్రీకాంత్ సెమీస్ కు దూసుకెళ్లాడు. శుక్రవారం జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ లో శ్రీకాంత్ ప్రత్యర్థి మరో భారత ప్లేయర్ ప్రియాన్ష్ రజావత్ రిటైర్డ్ అవడంతో అతను తర్వాతి రౌండ్ కు చేరుకున్నాడు. రజావత్ వైదొలగకముందు తొలి గేమును శ్రీకాంత్ 21-14తో గెలిచాడు. రెండో గేములోనూ 11-4తో ఆధిక్యంలో నిలిచాడు. రెండో గేము మధ్యలో రజావత్ గాయపడి తప్పుకోవడంతో శ్రీకాంత్ నేరుగా సెమీస్ కు చేరుకున్నాడు. మరో భారత యువ షట్లర్ మంజునాథ్ కూడా ముందడుగు వేశాడు. క్వార్టర్స్ లో సహచరుడు మాన్ రాజ్ సింగ్ పై 21-18, 21-13 తేడాతో విజయం సాధించాడు. సెమీస్ లో శ్రీకాంత్, మంజునాథ్ తలపడనున్నారు.ఇక, ఉమెన్స్ సింగిల్స్ లో 16 ఏళ్ల యువ సంచలనం తన్వి శర్మ కూడా సెమీస్ లో అడుగు పెట్టింది. క్వార్టర్ ఫైనల్ లో ఆమె 21-13 21-19 తేడాతో హాంకాంగ్ కు చెందిన సిన్ యాన్ హ్యాపీ లో ను మట్టి కరిపించింది. 38 నిమిషాలపాటు సాగిన మ్యాచ్ లో స్పష్టమైన ఆధిపత్యం ప్రదర్శించిన తన్వి వరుసగా రెండు గేముల్లోనూ విజయం సాధించింది. మరో యువ క్రీడాకారిణి ఉన్నతి హుడా 21-15, 13-21, 21-16 తేడాతో సహచర క్రీడాకారిణి రక్షితశ్రీపై గెలిచి సెమీస్ కు చేరుకుంది. మరోవైపు, మహిళల డబుల్స్ విభాగంలో గాయత్రి గోపిచంద్-ట్రీసా జాలీ జోడీ టైటిల్ దిశగా సాగుతోంది. క్వార్టర్స్ లో 21-15, 21-16 తేడాతో తుర్కియే బెంగిసు ఎర్సెటిన్-నజ్లికన్ ఇన్సి జంటపై విజయం సాధించింది. 42 నిమిషాలపాటు సాగిన మ్యాచ్ లో ప్రత్యర్థుల నుంచి గాయత్రి జంటకు పోటీ ఎదురైంది. కానీ, ఏ మాత్రం పట్టుదల కోల్పోయిన భారత షట్లర్లు రెండు గేముల్లోనూ పైచేయి సాధించారు.

# 2027 ప్రపంచ కప్ డెస్టినీ పరీక్ష



భారత క్రికెట్ జట్టులో దిగ్గజాలు అయిన రోహిత్ శర్మ , విరాట్ కోహ్లీలకు తమ క్రికెట్ భవిష్యత్తుపై వారి అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో 2027 వన్డే ప్రపంచ కప్ అవకాశాలను నిర్ణయించే అత్యంత కీలకమైన 'ఆడిషన్' రేపటి నుంచి ప్రారంభం కానుంది. వన్డే జట్టులో అత్యంత బలంగా ఉన్న దక్షిణాఫ్రికాతో జరిగే మూడు వన్డేల సిరీస్ లో భారత్ తలపడనుండగా, ఈ సిరీస్ ద్వారా జాతీయ జట్టులో ఉన్న కొన్ని ఎంపికల గందరగోళాన్ని పరిష్కరించాలని టీమిండియా చూస్తోంది.ఆధునిక క్రికెట్ లో లెజెండ్ లుగా వెలుగొందుతున్న రోహిత్, విరట్ కోహ్లీ ఇద్దరూ ప్రస్తుతం కేవలం వన్డే ఒక్క ఫార్మాట్ లో మాత్రమే అంతర్జాతీయ క్రికెట్ ఆడుతున్నారు. రాబోయే రెండు నెలల్లో భారత్ కేవలం ఆరు వన్డేలు (దక్షిణాఫ్రికా మూడు, జనవరిలో న్యూజిలాండ్ పై మూడు) మాత్రమే ఆడనుంది. ఈ నేపథ్యంలో, ఈ ఆరు వన్డేల్లో వారి ప్రదర్శన 2027 ప్రపంచ కప్ రోహిత్, కోహ్లీల భవితవ్యాన్ని నేరుగా ప్రభావితం చేయనుంది. ఈ ప్రదర్శనలు వారి కెరీర్ లను పొడి గించగలవు. అలాగే వారి కేరీర్ ను అనివార్యమైన ముగింపు (సన్సెట్) వైపు నెట్టగలవు. ఈ సిరీస్ ఈ ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లకు అత్యంత కీలకమైన పరీక్షగా మారనుంది.ఇదిలా ఉంటే ఈ మూడు వన్డేల సిరీస్ తో పాటు 2027 వన్డే ప్రపంచ కప్ లక్ష్యంగా రోహిత్ శర్, విరాట్ కోహ్లీలు నెట్ ప్రాక్టీస్ చేస్తున్నారు. ముఖ్యంగా రోహిత్ శర్మ పూర్తి ఫిట్ నెస్ సాధించి పదేళ్ల క్రితం ఎలా ఉన్నాడో అలా స్లిమ్ గా అయ్యాడు. మరోపక్క విరాట్ కోహ్లీ కూడా పూర్తి ఫిట్ గా ఉన్నాడు. కానీ ఇటీవల జరిగిన వన్డే మ్యాచులో వారి ప్రదర్శన ఆశించినంతగా లేకపో వడంతో ఫ్యాన్స్ నిరాశ చెందారు. ఈ నేపథ్యంలో రేపటి నుంచి జరగనున్న వన్డే సిరీస్ పై రోహిత్, కోహ్లీల అభిమానులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు.

# బిజినెస్

# ఆర్బీఐ అంచనాలకు మించి..




ఇంతగా ఎవరూ ఊహించలేదు.. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అంచనాలు సైతం తారుమారయ్యాయి. వాస్తవానికి ఆర్బీఐ రెండవ త్రైమాసికంలో 7% GDP వృద్ధిని అంచనా వేసింది. కానీ తాజాగా ఆశ్చర్యక రమైన గణాంకాలు వెలువడ్డాయి. 2025-26 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో (జూలై-సెప్టెంబర్) భారత ఆర్థిక వ్యవస్థ అసా ధారణంగా పని తీరును కనబరిచింది. ఈ కాలంలో GDP వృద్ధి గత ఆరు త్రైమాసి కాలలో అత్యధికంగా నమోదైంది. ప్రభుత్వ డేటా ప్రకారం.. రెండవ త్రైమాసికంలో వాస్తవ స్థూల దేశీయోత్పత్తి (GDP) 8.2% రేటుతో దూసుకుపోయింది. అనేక ప్రపంచ, దేశీయ రేటింగ్ ఏజెన్సీలు రెండవ త్రైమాసికంలో GDP వృద్ధిని 7.0 నుంచి 7.3% వరకు అంచనా వేశాయి. కానీ.. అంచనాలన్నింటిని తలదన్నేలా జీడీపీ నమోదైంది. ఇంతలా పెరు గుదలకు మూడు ప్రధాన కారణాల గురించి తెలుసుకుందాం..

**1. తయారీ రంగంలో బలమైన వృద్ధి**

రెండవ త్రైమాసికంలో భారతదేశ జీడీపీకి తయారీ రంగం బలమైన మద్దతును అందించింది. ఈ రంగం 9% కంటే ఎక్కువ రేటుతో వృద్ధి చెందింది. స్థిరమైన ముడి పదార్థాల ఖర్చులు, ఉత్పత్తిని పెంచడానికి కంపెనీల సామర్థ్య విస్తరణ, ఎలక్ట్రానిక్స్, మొబైల్ ఫోన్లు, ఆటో, ఎలక్ట్రిక్ వాహనాలు, ఫార్మాస్యూటికల్స్ వంటి రంగాలలో రికార్డు ఉత్పత్తి పెరిగింది. దీంతో జీడీపీ దూసుకు పోయింది. ఇంకా, ప్రభుత్వ ప్రజా ప్రయోజన లైసెన్సింగ్ (PLI) పథకం గణనీయమైన పాత్ర పోషించింది. తయారీ రంగం GDPకి మాత్రమే కాకుండా ఉపాధిని పెంచడానికి సైతం దోహదపడింది.

**2. సేవల రంగం**

సేవల రంగం గణనీయమైన పాత్ర పోషించింది. సేవల రంగం 10% వరకు బలమైన వృద్ధిని కనబరిచింది. ఇందులో ఆర్థికం, బీమా, రియల్ ఎస్టేట్ ముఖ్యంగా ముఖ్యమైన పాత్ర పోషించాయి. దేశీయ డిమాండ్ పెరుగుదల కూడా ఒక ముఖ్యమైన అంశం. ఈ రంగం భారతదేశ ఆర్థిక వ్యవస్థలో అతిపెద్ద విభాగాన్ని సూచిస్తుంది.


**3. బలమైన మౌలిక సదుపాయాల పెట్టుబడులు**

ప్రభుత్వం దూకుడుగా మూలధన వ్యయం (భవనాలు, యంత్రాలు, భూమి వంటి స్థిర ఆస్తులను కొనుగోలు చేయడానికి లేదా మెరు గుపరచడానికి ఒక సంస్థ లేదా ప్రభుత్వం చేసే ఖర్చు)పై ఖర్చు చేయడం GDP పెరుగుదలకు ఒక కారణం. రోడ్లు, రైలు, లాజిస్టిక్స్, మౌలిక సదుపాయాలపై ఖర్చు చేయడం నిర్మాణ కార్య కలాపాలను పెంచింది. ఇంకా, జీఎస్టీ కూడా పరోక్షంగా జీడీపీ వృద్ధికి తోడ్పడింది. సెప్టెంబర్ 22న అమలు చేసిన జీఎస్టీ సంస్కరణ దేశీయ డిమాండ్ లో భారీ పెరుగు దలకు దారితీసింది. అంతే కాదు.. రికార్డు స్థాయిలో జీఎస్టీ వసూళ్లు జీడీపీ వృద్ధికి తోడ్పడ్డాయి.

# జియో చౌకైన ప్లాన్..




రిలయన్స్ జియో తన ప్రీపెయిడ్ ప్లాన్ పోర్ట్ ఫోలియోను కాలానుగుణంగా అప్ డేట్ చేస్తుంది. రూ. 209 ప్లాన్ ఇప్పుడు రోజుకు 1GB డేటాను మాత్రమే అందిస్తుంది. అయితే, ఈ ప్లాన్ Jio.comలో జాబితాలో లేదు. MyJio యాప్ లో మాత్రమే అందుబాటులో ఉంది. యూజర్లు దీనిని వాల్యూ ప్లాన్స్ కేటగిరీ కింద అఫర్డబుల్ ప్యాక్స్ విభాగంలో కనుగొనవచ్చు.జియో రూ. 209 ప్రీపెయిడ్ ప్లాన్ రోజుకు 1GB హై-స్పీడ్ డేటాను అందిస్తుంది. 22 రోజుల వ్యాలిడిటీతో మొత్తం 22GB వస్తుంది. ఈ ప్యాక్ లో అపరిమిత వాయిస్ కాలింగ్, రోజుకు 100 SMSలు, JioTV, JioAiCloud స్టోరేజ్ కు యాక్సెస్ వంటి బండిల్ చేయబడిన OTT ప్రయోజనాలు కూడా ఉన్నాయి. రోజువారీ హై-స్పీడ్ కోటా అయిపోయిన తర్వాత, మిగిలిన రోజు డేటా స్పీడ్ 64 Kbpsకి తగ్గుతుంది.జియో ఇతర సరసమైన ప్లాన్ లలో రూ. 799 ప్యాక్ (అపరిమిత వాయిస్, రోజుకు 100 SMS, రోజుకు 1.5GB, మొత్తం 126GB డేటా, 84 రోజుల వ్యాలిడిటీ) రూ. 189 ప్యాక్ (అపరిమిత వాయిస్, 300 SMS, 2GB డేటా, 28 రోజుల వ్యాలిడిటీ) ఉన్నాయి. రెండు ప్లాన్ లు హై-స్పీడ్ డేటా పరిమితి అయిపోయిన తర్వాత 64 Kbps వద్ద అపరిమిత డేటాతో పాటు JioTV, JioAi-Cloud సబ్ స్క్రిప్షన్ ప్రయోజనాలను అందిస్తాయి.



# భారీగా పెరిగిన బంగారం ధర..

వామ్మో.. బంగారం ధరలు మళ్లీ పెరిగిపో తున్నాయి. ఆ మధ్య రెండు రోజులు ధరలు తగ్గాయి. దీంతో ధరలు దిగి రావొచ్చని పసిడి ప్రియులు భావించారు. కానీ ప్రస్తుతం అందుకు భిన్నంగా గోల్డ్ లవర్స్ కు షాకిస్తున్నాయి. శనివారం మరోసారి భారీ పెరి గిపోయాయి. తులం గోల్డ్ పై రూ.1,360 పెరగగా.. కిలో వెండిపై మాత్రం రూ.9,000 పెరిగింది.బులియన్ మార్కెట్ లో ఈరోజు 24 క్యారెట్ల 10 గ్రాముల ధరపై రూ.1,360 పెరిగి రూ.1,29,820 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల ధరపై రూ. 1,250 పెరిగి రూ.1,19,000 దగ్గర అమ్ముడ వుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.1,030 పెరిగి రూ.97,370 దగ్గర ట్రేడ్ అవుతోంది.ఇక వెండి ధర భారీ షాకిచ్చింది. 2లక్షలకు చేరువ దిశగా దూసుకుపోతుంది. కిలో వెండిపై ఏకంగా రూ.9,000 పెరిగింది. దీంతో బులియన్ మార్కెట్ లో కిలో వెండి ధర రూ.1,85, 000 దగ్గర అమ్ముడవుతోంది. చెన్నై, హైదరాబాద్ లో మాత్రం రూ.1,92,000 దగ్గర ట్రేడ్ అవుతుండగా.. ఢిల్లీ, ముంబై, కోల్ కతాలో మాత్రం కిలో వెండి ధర రూ.1,85, 000 దగ్గర అమ్ముడ వుతోంది.

# ధర తెలిస్తే దిమ్మ తిరగాల్సిందే



జపాన్ లోని సైన్స్ కంపెనీ "మిరాయ్ హ్యూమన్ వాషింగ్ మెషిన్" అంటే మనిషికి స్నానం చేయించే మిషన్ ను తయారు చేసింది. ఈ మెషిన్ 15 నిమిషాల్లో బాడీని క్లీనింగ్ , స్కిన్ స్క్రబ్బింగ్ , డ్రైయింగ్ చేస్తుంది. టోక్యోలో జరిగిన ఒసాకా–కాన్సాయ్ ఎక్స్ పోలో దీన్ని ప్రదర్శించారు. అయితే 40,000 మంది ఈ మిషన్ ను ట్రై చేయడానికి దరఖాస్తు చేయడంతో భారీ క్రేజ్ ఏర్పడింది. దీంతో ఈ హ్యూమన్ వాషింగ్ మెషిన్ ను కమర్షియల్ గా మార్కెట్లోకి తేవాలని కంపెనీ నిర్ణయించింది. అయితే ఈ మెషిన్ ధర వింటే దిమ్మ తిరగాల్సిందే.60 మిలియన్ యెన్ లు అనగా ఇండియన్ కరెన్సీలో సుమారు ₹3 కోట్లు. కానీ దీనిని కేవలం హోటళ్లు, స్పాలు వంటి ప్రొఫెషనల్ అవసరాలకే విక్రయించ నున్నట్లు కంపెనీ నిర్వాహకులు స్పష్టం చేశారు. 1 మీటర్ వెడల్పు, 2.5 మీటర్ లోతు, 2.6 మీటర్ ఎత్తు కలిగిన ఈ పాడ్ లోపలికి వెళితే, మనిషి ప్రమేయం లేకుండానే శరీరాన్ని పూర్తిగా శుభ్రం చేస్తుంది. స్నానం చేస్తున్నంత సేపు మ్యూజిక్ కూడా ప్లే అవుతుందట. అయితే 40–50 యూనిట్లు మాత్రమే తయారు చేసి బ్రాండ్ వాల్యూ కాపాడాలని కంపెనీ ఆలోచి స్తుందట.

# 55 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా




ప్రపంచ విమానయాన చరిత్రలోనే అతిపెద్ద రీకాల్ చేపట్టింది ఎయిర్ బస్ సంస్థ. దీనికి కారణం అక్టోబర్ 30 నుంచి జరుగుతున్న వరుస పరిణామాలేనని తేలింది. పైలట్ కమాండ్ లేకుండానే క్యాన్కన్ నుంచి నెవాడా వెళుతున్న విమానం ఒక్కసారిగా ఎత్తు నుంచి కిందికి రావటంతో దానిని టాంపాకు తరలించారు. ఆ తర్వాత ఈ ఎయిర్ బస్ A320 విమానాల్లో సాంకేతిక సమస్యపై ఆందోళనలు స్టార్ట్ అయ్యాయి. మంచి పెర్ఫామెన్స్ కలిగిన ఈ విమానం ప్రస్తుతం సమస్యలకు కేంద్రంగా మారింది. కొన్ని A320-ఫ్యామిలీకి చెందిన విమానాల్లో ఇటీవలి సాఫ్ట్ వేర్ అప్ డేట్ ఒక సమస్యను సృష్టించిందని తేలింది. ఎక్కువ సోలార్ రేడియేషన్ ఉన్న సమయంలో ఎలివేటర్ అండ్ ఎలిరాన్ కంప్యూటర్లలోకి వెళుతున్న డేటాలో తప్పుడు ఉన్నట్లు గుర్తించబడింది. దీని వల్ల తప్పుడు కమాండ్స్ విమానానికి వెళుతున్నట్లు తేలింది దర్యాప్తులో. సింపుల్ గా చెప్పుకోవాలంటే విమాన సాఫ్ట్ వేర్ మార్పు కొన్ని అనుకోని పరిస్థితుల్లో తప్పిదాలను చూపిస్తోందని తేలింది. అయితే ఈ సమస్య కారణంగా దాదాపు 6వేల ఏ320 విమానాలు ప్రభావితం అయినట్లు వెల్లడైంది. దీంతో ఎయిర్ బస్ సంస్థ తన 55 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో ఎప్పుడూ చూడని స్థాయిలో రీకాలింగ్ చేసింది ఈ మోడల్ విమానాలను. దీనిని పరిష్కరించటానికి సాఫ్ట్ వేర్ అప్డేట్ తీసు కొచ్చినట్లు విమానయాన సంస్థలు వెంటనే దీనిని తమ A318, A319, A320, A321 మోడల్ విమానాల్లో ఇన్స్టలేషన్ పూర్తి చేయాలని సూచించారు. విమానం రవాణాలో ఉంటే తర్వాత షెడ్యూల్ స్టార్ట్ కావటానికి ముందు దీనిని పూర్తి చేయాలని దీనిని కనీసం రెండు గంటల వరకు సమయం పడుతుందని కంపెనీ చెబుతోంది. ప్రస్తుతం ప్రభావిత విమానాల్లో పాత సాఫ్ట్ వేర్ కి మారటం లేదా కొత్తగా ఇచ్చిన అప్డేట్ రన్ చేయటం వంటి ఆప్షన్స్ ఉన్నాయి. దీంతో భారతదేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా అనేక విమానయాన సంస్థలు ఒకే సమయంలో వేల సంఖ్యలో విమానాల ఆలస్యాలను చూస్తున్నాయి. అమెరికన్ ఎయిర్ లైన్స్ కూడా 340 విమానాలు ఇదే సమస్యతో ఉన్నట్లు పేర్కొంది. నిప్పాన్ ఎయిర్వేస్, ఎయిర్ న్యూజిలాండ్, లుఫ్తాన్సా, డెల్టా, హవాయిన్ ఎయిర్ వేర్, ఇండిగో, ఎయిర్ ఇండియా సహా అనేక సంస్థలు తమ విమానాల్లోనూ ఈ సమస్యలు ఉన్నట్లు గుర్తించాయి. కొన్ని కంపెనీలు తాత్కాలికంగా టిక్కెట్ల విక్రయాన్ని రద్దు చేసి ముందుగా సమస్య పరిష్కారంపై ఫోకస్ పెడుతున్నాయి.

## ఇకపై అలాంటి సినిమాలే చేస్తా..



తెలుసు కదా అనే ప్రేమ కథ సినిమాలో రాశి ఖన్నా మెరిశారు. ఈ సినిమా పెద్దగా సక్సెస్ కాకపోయినా ఆమెకు మాత్రం మంచి మార్కులు పడ్డాయి. అయితే రాశి ఖన్నా ఇకపై కొత్త తరహా సినిమాలు చేసేందుకే నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఆమె తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఇకపైన కంటెంట్ ఆధారిత పాత్రలు మాత్రమే చేయాలని డిసైడ్ అయినట్లు స్పష్టం చేశారు రాశి ఖన్నా. తాను సౌత్ ఇండియాలో చాలా కమర్షియల్ సినిమాలు చేసినట్లు గుర్తు చేశారు.ఇక ఇప్పుడు బాలీవుడ్ లో తన పాత్రకు బలం ఉంటేనే సినిమాలు ఒప్పుకుంటునట్లు స్పష్టం చేశారు. క మ ర్షియ ల్ సినిమాలు చేయడం చాలా కష్టమే, కానీ దానికి కూడా ఒక పరిమితి ఉంటుందని చెప్పుకొచ్చారు. మనం సెలెక్ట్ చేసుకున్న పాత్రలో కంఫర్ట్ ఉండటం చాలా కీలకమని వ్యాఖ్యానించారు. ఒకవేళ ఆ పాత్ర వల్ల మనకు ఇబ్బంది ఉంటే, తప్పుకో వాల్సిన పరిస్థితులు కూడా ఉంటాయని పేర్కొన్నారు రాశి ఖన్నా. కానీ దిగజారి రొమాంటిక్ సినిమాలు చేయబోనని తెలిపారు. అలాంటి పాత్రలు తన వద్దకు వస్తే వెంటనే నో చెప్పేస్తానంటూ క్లారిటీ ఇచ్చారు. ఇది ఇలా ఉండ గా, పవన్ కళ్యాణ్ హీరోగా చేస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో ఇప్పుడు రాశి ఖన్నా చేస్తున్నారు.




## స్ట్రీమింగ్‌కు రెడీ అయిన 'త్రీ రోజెస్ 2'

ఈషా రెబ్బా, సత్య, హర్ష చెముడు, ప్రిన్స్ సిసిల్, హేమ, సత్యం రాజేశ్, కుషిత కల్లపు ప్రధాన పాత్రల్లో నటించిన వెబ్ సిరీస్ "త్రీ రోజెస్". ఆహా ఓటీటీలో సూపర్ హిట్టయిన ఈ సిరీస్ సీజన్ 2 డిసెంబర్ 12వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కు రెడీ అవుతోంది. రాశీ సింగ్ మరో కీ రోల్ చేసింది. ఈ సిరీస్ ను మాస్ మూవీ మేకర్స్ బ్యానర్ పై ఎస్ కేఎన్ నిర్మిస్తున్నారు. డైరెక్టర్ మారుతి షో రన్నర్ గా వ్యవహరిస్తున్నారు. రవి నంబూరి, సందీప్ బొల్ల రచన చేయగా..కిరణ్ కె కరవల్ల దర్శకత్వం వహించారు. ఈ రోజు ఈ వెబ్ సిరీస్ నుంచి లైఫ్ ఈజ్ ఎ గేమ్ లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు.లైఫ్ ఈజ్ ఎ గేమ్ పాటకు భాస్కరభట్ల రవికుమార్ ఇన్స్ పైరింగ్ లిరిక్స్ రాయగా, లిప్సిక అందంగా పాడారు. అజయ్ అరసాడ ఛాట్ బస్టర్ ట్యూన్ చేశారు. "త్రీ రోజెస్" సీజన్ 2 సిరీస్ లో ఫీమేల్ లీడ్ రోల్స్ చేసిన ఈషా రెబ్బా, రాశీ సింగ్, కుషిత కల్లపు వెకేషన్ లో ఎంజాయ్ చేస్తున్న సందర్భంగా ఈ సాంగ్ ను రూపొందించారు. ఈ పాట ఎలా ఉందో చూస్తే - ' లైఫ్ అంటేనే ఆగని ఆట, కథ ముగిసేది ఆగిన చోట, గెలుపే లేని పందెం ఉందా, నేడో రేపో పరిచయమవ నంటుందా, ఎన్నాళ్లు ఎన్నాళ్లు ఎన్నాళ్లిలా, కల జారిపోతుంటే కన్నీళ్లలా, కల్లాలు సంకెళ్లు తెంచాలిగా, నీ లైఫ్ , నీ బాసు నువ్వేగా..' అంటూ సాగుతుందీ పాట. మల్టిపుల్ లొకేషన్స్ లో గ్రాండ్ గా ఈ పాటను పిక్చరైజ్ చేశారు.

## ఆండ్రియా జెరెమియా క్లారిటీ!



కోలీవుడ్ లో సంచలనం రేపిన 'పిశాచి 2' న్యూడ్ పోస్టర్ పై హీరోయిన్ ఆండ్రియా జెరెమియా స్పష్టమైన వివరణ ఇచ్చింది. ఇటీవల ఓ ప్రముఖ ఛానెల్ కు ఇంటర్వ్యూ ఇచ్చిన ఆమె, సినిమా షూటింగ్ నుంచి వివాదాస్పద పోస్టర్ వరకు ఎన్నో కీలక విషయాలను వెల్లడించారు. ఆండ్రియా 'పిశాచి 2' షూటింగ్ చాలా కాలం క్రితం పూర్తయినా, పలు కారణాల వల్ల ఇప్పటి వరకు విడుదల కాలేదు. మిస్కిన్ దర్శకత్వం వహించిన ఈ హారర్ థ్రిల్లర్ లో, ప్రారంభ చర్చల సమయంలోనే టీమ్ ఓ బోల్డ్ సీన్ గురించి ఆమె చెప్పింది. కథాచర్చల సమయంలో ఆ సన్నివేశం గురించి ఓ నిర్ణయానికి వచ్చినా, అసలు షూటింగ్ ప్రారంభమైన తర్వాత ఆ సీన్ ను పూర్తిగా తొలగించారని వెల్లడించారు.అయితే సినిమా కోసం విడుదలైన పోస్టర్ లో ఆమె నగ్నంగా పోజిచ్చిందన్న విమర్శలపై ఆమె క్లారిటీ ఇచ్చింది. "పిశాచి 2 కోసం నేను ఎలాంటి న్యూడ్ సన్నివేశాల్లోనూ నటించలేదు. ఆ సినిమాలో ఎవ్వరూ అలాంటి సీన్లు చేయలేదు," అని ఆండ్రియా స్పష్టం చేసింది. సోషల్ మీడియాలో వైరల్ అయిన ఆ పోస్టర్ కు సినిమాతో నేరుగా సంబంధం లేదని సూచించింది. అంతేకాదు, సినిమా కథ ప్రకారం కొన్ని బోల్డ్ సీన్స్ ఉన్నప్పటికీ అవి న్యూడిటీ తో సంబంధం లేని విధంగా, కథకు అవసరమైనంత మాత్రమే ఉన్నాయని తెలిపింది. ప్రస్తుతం ఆమె చేసిన ఈ వ్యాఖ్యలు కోలీవుడ్ లో చర్చనీయాంశంగా మారాయి.

## ఓటీటీలో అదరగొడుతున్న సినిమాలు




**మాస్ జాతర :** రవితేజ, శ్రీలీల కాంబినేషన్ లో భాను భోగవరపు తెరకెక్కించిన మాస్ జాతర భారీ అంచనాల మధ్య నవంబర్ 1న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కాని, ఊహించని రేంజ్ లో డిజాస్టర్ రిజల్ట్ ఎదురైంది. ఈనెల 28 నుంచి నెట్ ఫ్లెక్స్ లో స్ట్రీమింగ్ కి వచ్చిందిశశి వదనే పలాస ఫేమ్ రక్షిత్, కోమలి జంటగా, గోదావరి అందాలు బ్యాక్ డ్రాప్ లో, ఫీల్ గుడ్ లవ్ స్టోరీగా తెరకెక్కిన సినిమా శశివదనే, అక్టోబర్ 10న రిలీజ్ అయిన ఈ సినిమాకు థియేటర్ లో ఆదరణ దక్కలేదు. ఈనెల 28 నుంచి సన్ నెక్ట్స్ ఓటిటి ప్లాట్ ఫామ్ లో స్ట్రీమింగ్ కి కు రాగా మంచి రెస్పాన్స్ రాబడుతోంది.

**ఆర్యన్ :** తమిళ హీరో విష్ణు విశాల్ క్రైమ్ థ్రిల్లర్ 'ఆర్యన్' సినిమా తమిళంలో అక్టోబర్ 31న విడుదల కాగా, తెలుగులో నవంబర్ 7న రిలీజ్ అయ్యింది. థియేటర్లలో పెద్ద గా సక్సెస్ సాధించలేకపోయింది. దాంతో తొందరగా థియేటర్స్ లోంచి ఎత్తేశారు. ఈ నెల 28 నుండి నెట్ ఫ్లిక్స్ లో తమిళ, తెలుగు, కన్నడ, మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ కు రాగా మంచి వ్యూస్ రాబడుతున్నాయి.

**సన్నీ సంస్కారి కి తులసి కుమారి :** జాన్వీ కపూర్, వరుణ్ ధావన్, సన్యా మల్హోత్రా, రోహిత్ శరీఫ్ ప్రధాన పాత్రల్లో నటించిన రొమాంటిక్ కామెడి బాలీవుడ్ సినిమా సన్నీ సంస్కారి కి తులసి కుమారి, థియేటర్లో యావరేజ్ టాక్ తెచ్చుకున్న ఈ సినిమా ఈ నెల 27న ఓటీటీలో రిలీజ్ అయి మంచి రెస్పాన్స్ తెచ్చుకుంది.

## ధనుష్ తో ఆగిన అమరన్ దర్శకుడి సినిమా..



గ్రాండ్ గా మొదలైన ఈ సినిమా షూటింగ్ కు ఇటీవల బ్రేక్ పడింది. తానూ ఈ చిత్రాన్ని నిర్మించలేనని నిర్మాత మధురై అన్బు ప్రాజెక్ట్ నుండి తప్పుకున్నాడు.ఈ సినిమా బడ్జెట్ దాదాపు రూ. 160 కోట్ల వరకు అవుతుందట. ముఖ్య పాత్ర పోషిస్తున్న ముమ్మట్టి రెమ్యునరేషన్ కింద రూ. 24 కోట్లు తీసుకున్నారట. మిగిలిన అందరి రెమ్యునరేషన్స్ అన్ని కలిపి బడ్జెట్ చాలా అవుతుందని రిస్క్ చేయలేక నిర్మాత మధురై అన్బు ప్రాజెక్ట్ నుండి తప్పుకున్నాడట. సినిమా ఫైనాన్షియర్ గా పనిచేసే మధురై అన్బు ధనుష్ తో సినిమా చేయాలని భావించి ఓవర్ బడ్జెట్ కారణంగా మధ్యలోనే వదిలేసాడు. అన్బు తప్పుకోవడంతో ఈ సినిమా ఇక ఆగిపోతుందని అందరు భావిస్తున్న టైమ్ లో హీరో ధనుష్ తానే స్వయంగా నిర్మించేందుకు రంగంలోకి దిగాడు. తన స్వీయ నిర్మాణ సంస్థ వండర్ బార్ ఫిలిమ్స్ పై ఈ సినిమాను నిర్మించనున్నారు. ఇదిలా ఉండగా ఇప్పుడు ధనుష్ కు తోడుగా వెంటనే, కమల్ హాసన్ నిర్మాణ సంస్థ RKFI ఈ చిత్రాన్ని నిర్మించడానికి అంగీకరించింది. అమరన్ ను కూడా RKFI నిర్మించింది. దర్శకుడు రాజ్ కుమార్ పెరియసామి పై నమ్మకంతో ధనుష్, కమల్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు.



## హింట్ ఇచ్చిన నటుడు

టాలీవుడ్ స్టార్ హీరో యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ , సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో రాబోతున్న భారీ యాక్షన్ చిత్రం పై అంచనాలు తారా స్థాయిలో ఉన్నాయి. వీరిద్దరి కాంబినేషన్ లో తెరకె క్కనున్న సినిమాను ప్రజెంట్ 'ఎన్టీఆర్-నీల్' అనే వర్కింగ్ టైటిల్ తో పిలుచుకుంటున్నారు. ఈ సినిమాలో యంగ్ టైగర్ జూ.ఎన్టీఆర్ సరసన రుక్మిణి వసంత్ హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే.అయితే, ఇప్పటి వరకు ఈ మూవీ టైటిల్ అధికారికంగా ప్రక టించకపోయినా ఈ సినిమాకు సంబంధించిన ఏ చిన్న న్యూస్ వచ్చిన క్షణాల్లో వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో మలయాళ స్టార్ హీరో టోవినో థామస్ నటిస్తున్నారంటూ కొంతకాలంగా ఊహాగానాలు వినిపి స్తున్నాయి. తాజాగా గోవాలో జరిగిన IFFI (ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా) వేడుకలో ఈ ప్రాజెక్ట్ లో తన పాత్రను గురించి అడిగిన ప్రశ్నకు ''ఇప్పుడు చెప్పే స్థితిలో లేను'' అని టోవినో థామస్ పరోక్షంగా హింట్ ఇచ్చారు.



## ఒక నిమిషం లేట్..

'ఒక కమర్షియల్ యాడ్ ఆడిషన్ కు వెళ్లాను. ఆ రోజు మా న్నాన రావడం ఆలస్యమవడం తో. ఎదురుగా కనిపించి న స్టూడియోలో అడిషన్స్ జరుగుతుంటే చూడటానికి లోపలికి వెళ్లానుజ. అక్కడ నన్ను చూసిన టీమ్ సినిమాలో నటించేందుకు ఆసక్తి ఉందా అని అడిగారు. ఏం మాట్లాడాలో అర్థం కాలేదు. వారికి మా అమ్మ ఫోన్ నెంబర్ మాత్రమే ఇచ్చి వెళ్ళిపోయాను. కొద్ది రోజులకే దర్శకుడు బుచ్చిబాబు సాన ఫోన్ చేసి మాట్లాడారు. అలా ఆమె టాలీవుడ్ లో 'ఉప్పెన'తో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చాను. ఆ రోజు నాన్న టైమ్ కు వచ్చి ఉండి ఉంటే నేను హీరోయిన్ గా మారి ఉండేదాన్ని కాదు" అని కృతీ నవ్వుతూ చెప్పింది. కార్తీ, ప్రదీప్ వంటి నటులతో పనిచేయడం సంతోషంగా ఉంది, భవిష్యత్తులో కూడా మంచి కథలు చేసే దిశగా అడుగులు వేస్తానని కృతి శెట్టి వెల్లడించింది.




## హై-ఇంటెన్సిటీ ఫైట్ సీన్ షూటింగ్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్.. బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ నటిస్తోన్న పెద్ది సినిమా నుంచి మరో అప్డేట్ వచ్చింది. ఈ మూవీలో అతి కీలకమైన ఫైట్ సీక్వెన్స్ ను హైదరాబాద్ లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో భారీ సెట్ వేసి షూట్ చేస్తున్నారు. ఈ యాక్షన్ బ్లాక్ ను బాలీవుడ్ ప్రముఖ స్టంట్ డైరెక్టర్ షామ్ కౌశల్ (విక్కీ కౌశల్ తండ్రి, దంగల్ ఫేమ్) సూపర్ విజన్ లో తీస్తున్నారు. స్టంట్ మాస్టర్ గా నవకాంత్ పని చేస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న షూటింగ్ లో రామ్ చరణ్ తో పాటు కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ కూడా పాల్గొంటున్నారు. ఈ ఫైట్ సీక్వెన్స్ సినిమాలో హై-ఇంటెన్సిటీ ఫైట్ సీన్ గా ఉండబోతోందని తెలుస్తోంది.

## ఆయన సహాయానికి ఎప్పటికీ రుణపడి ఉంటా..



'లాల్ సలాం' షూటింగ్ రోజులు నాకు ఇంకా స్పష్టంగా గుర్తున్నాయి. ఆ రోజుల్లో అనుభవించిన ప్రతి క్షణం ప్రత్యేకమైనదే. దర్శ కురాలిగా ఈ కథను తెర పైకి తీసుకురావడం ఒక పెద్ద బాధ్యత. ఈ ప్రయాణంలో ఎన్నో సమస్యలు ఎదురైనా, నాన్న ఇచ్చిన ధైర్యం నాకు అండగా నిలిచింది. కేవలం కుమార్తెగా కాదు, ఒక దర్శకురాలిగా కూడా ఆయనకె ప్పటికీ రుణపడి ఉంటా. రజనీకాంత్ వంటి లెజెండరీ నటుడిని నేను స్వయంగా దర్శకత్వం వహించడం నా జీవితం లో ఒక కల లాంటిది. ఆ అవకాశం రావడం నాకు దేవుడిచ్చిన వరం లాంటిది. ఈ చిత్రం ద్వారా నా కెరీర్ లో ఒక కొత్త అధ్యాయం మొదలైంది. ఈ ప్రయాణంలో నన్ను నమ్మి, నన్ను ముందుకు నడిపిన ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు" అని తెలిపారు.'లాల్ సలామ్' చిత్రంలో విష్ణు విశాల్ , విక్రాంత్ ప్రధాన పాత్రల్లో నటించగా, భారత క్రికెట్ దిగ్గజం కపిల్ దేవ్ ప్రత్యేక పాత్రలో కనిపించారు. జీవితా రాజశేఖర్ కూడా కీలక అతిథి పాత్రలో నటించారు. క్రికెట్ నేపథ్యంలో సాగే యాక్షన్-డ్రామా కథాంశం ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణ. భారీ అంచనాలు ఉన్నప్పటికీ, విడుదల సమయంలో మాత్రం ఆశించిన స్థాయి ఫలితాన్ని అందు కోలేకపోయింది. అయినప్పటికీ, ఈ చిత్రాన్ని దర్శకురాలిగా తన అత్యంత వ్యక్తిగత, హృదయ పూర్వక ప్రయాణంగా భావిస్తున్నానని ఐశ్వర్య చెప్పారు.

## ప్లీజ్ నాకు ఒక్క హిట్ ఇవ్వండి



ఇస్మార్ట్ శంకర్ తర్వాత వరసగా ఈశ్వరన్, భూమి రెండు తమిళ సినిమాలు చేసినా ఆశించిన ఫలితం అందని ద్రాక్షే అయ్యింది.ఎన్నో హోప్స్ పెట్టుకుని పవన్ కళ్యాణ్ సరసన పాన్ ఇండియా ప్రాజెక్ట్ హరి హర వీరమల్లులో నటించింది నిధి ఎంతో హడావిడి చేసినా షూట్ డిలేస్ రిలీజ్ పోస్ట్ పోన్స్, కంటెంట్ కన్విన్సింగ్ గా చెప్పకపోవడం వల్ల ఆ సినిమా బాక్సాఫీస్ ముందు నిలబడలేకపోయింది. దాంతో నిధి అగర్వాల్ కు బ్రేక్ రాలేదు. ప్రస్తుతం దిరాజాసాబ్ లో నటిస్తోంది. ప్రభాస్ సినిమా అంటే భారీ అంచనాలుంటాయి. ఇప్పుడు నిధి ఆశలన్నీ రాజాసాబ్ మీదే పెట్టుకుంది. ది రాజాసాబ్ లోనూ నిధి అగర్వాల్ ముగ్గురు హీరోయిన్స్ తో పాటు స్క్రీన్ షేర్ చేసుకుంటోంది ఈ సినిమా హిట్ అయ్యి, నిధి కి స్కోప్ ఉన్న పాత్ర ఉంటే, టాలీవుడ్ లో మరిన్ని అవకాశాలు వచ్చే ఛాన్స్ ఉంది అదే రాజాసాబ్ అంచనాలు మిస్ అయితే ఈ అమ్మడి కెరీర్ కి ఇంతటితో ఫుల్ స్టాప్ పడినట్టే.

Edited, Printed, Published & Owned by **KOMARAJU SRINIVASULU** and Printed at **Ramu Graphics**, Shop No:5,Near Clock Tower Church Compound, Nalgonda District (T.S.), Published From: KOMARAJU SRINIVASULU, Village: Anthaiah Gudem, Post: Duppalapally, Mandal: Thipparthy-508247, Dist. Nalgonda, (T.S) **Editor: KOMARAJU SRINIVASULU. Cell: 7730032999, E-mail: flashindiadaily@gmail.com, www.flashindianews.com, RNI No. APTEL/2010/33229**